సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 8 - ఆదివారం 14 ఆగస్టు , 2016 సంపుటి : 1 సంచిక 46 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00



రాత్రి పగలు పనులు జరుగుతున్న కృష్ణవేణీ ఘాట్ పనులు , బిజీగా ఆప్రాన్ పనులు



శరవేగంగా కనక దుర్గా ఘాట్ పనులు



భవానీ ఘాట్ ...

## మిగిలింది 4 రోజులే...

- నిర్మాణాలు పూర్తయ్యేనా...?!
- తీవ్ర ఒత్తిడిలో అధికారులు

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** కృష్ణాపుష్కరాల కోసం తలపెట్టిన ఘాట్ల నిర్మాణాలు ఇంకా కొనసాగుతున్నాయి. విజయవాడలో కృష్ణవేణి, తాళ్లాయిపాలెం ఘాట్లు మాత్రమే పూర్తయ్యాయి. కనకదుర్గమ్మ ఘాటు, భవానీపురం పున్నమి ఘాట్లు ఇంకా పూర్తికాలేదు. భవానీ పురం నుంచి మొదలైన ఓవర్ ఫ్లై పనులు కొత్త ఏడాది పూర్తివుతాయని కాంట్రాక్టర్లు తెలిపారు. ప్రకాశం ఆప్రాన్ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. కనకదుర్గ ఘాట్, భవానిపురం, హరిశ్చంద్రపురం, వెంకటపాలెం ఘాట్లు ఇంకా పూర్తి కావలసిఉంది. సీతానగరం వంతెన మలుపులో రహదారి విస్తరణ పనులు పూర్తికాకపోవడంతో ఆర్టీసీ బస్సులు విజయవాడ నుంచి తాత్కాలిక రాజధాని అమరావతికి షటిల్ సర్వీసు చేసే ఉద్యోగులంతా మంగళగిరి మీదుగా ఉండవల్లి చేరుకొని అక్కడ నుంచి గమ్యస్థానాలకు చేరుకోవడం దూరాభారంగా మారింది. సీతానగరం ఘాట్ పనులు కూడా జరుగుతున్నాయి. ఘాట్లలో ప్రమాదాలు జరగకుండా తీరాన్ని ఇసుకబస్తాలు పేర్చుతున్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం పనులు జరుగుతున్నాయి. దానిపక్కనే ఉన్న రైవస కాలువ ఒడ్డున సుందరీకరణ పనులు చేపట్టారు. కనకదుర్గవారధి, ప్రకాశం బ్యారేజీలను విద్యుత్ బల్బులతో అలంకరించారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ, పెదపరిమి,తుళ్లూరుల్లో

➢ మిగతా 2లో..



రాయపూడిలో పూర్తయిన పుష్కర ఘాట్




## పటిష్ట భద్రతకోసం ' కమాండింగ్ కంట్రోల్ రూం'

కృష్ణాపుష్కరాల్లో పటిష్ట భద్రతకోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది.అందులో భాగంగా విజయవాడ మహాత్మాగాంధీరోడ్డులోని పోలీసు గ్రౌండులో కమాండింగ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పాల్‌రాజ్ తెలిపారు. ఐజీ ర్యాంకు పోలీస్ ఆఫీసర్ సారధ్యంలో అన్ని ప్రముఖ పుష్కరఘాట్లను పరిశీలిస్తారు. దీనికోసం రాత్రివేళ బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్, పుష్కర ఘాట్లలో ఇన్‌ఫ్రారెడ్ కేమేరాలు నెలకొల్పామన్నారు. 700 మంది బాంబుల నిర్వీర్వ దళాలు, పేలుడు పదార్థాలను కనిపెట్టడానికి స్నిప్పర్ డాగ్స్ 19 వేల మంది పోలీసులను మోహరిస్తామన్నారు. 74 పుష్కరఘాట్లలో బారిగేడ్స్ ఏర్పాటు చేసి, గజ ఈతగాళ్లను,బోట్లను సిద్ధం చేస్తున్నామన్నారు. పుష్కరఘాట్లను 19 జోన్లుగాను, 74 సెక్టార్లుగా విభజించామని, జోన్లకు ఏఎస్పీలు సెక్టార్లకు డీఎస్పీలు ఆధ్వర్యం వహిస్తారని పాల్ పేర్కొన్నారు.

- రాజధాని డెస్క్

## స్వరాజ్ మైదానంలో టీటీడీ ఆలయం

- రోజుకు లక్ష మంది భక్తుల సందర్శనకు ఏర్పాట్లు
- ఉచిత అన్నప్రసాదాలు



**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిరూపంతో విజయ వాడ స్వరాజ్ మైదానంలో వెంకటేశ్వర స్వామి తాత్కాలిక ఆలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణా పుష్కరాల్లో రోజుకు లక్షమంది భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆగస్టు 7న ఈ గుడిని ప్రారంభించి ఆర్థిత సేవలను వినియోగం లోకి తెస్తామన్నారు. తెల్లవారు జామున 4 గంటల నుంచి రాత్రి 10 గంటలవరకు ఆలయంలో దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఉజ్వల సేవలు ఉంటాయని తిరుమల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి డి.సాంబశివరావు తెలిపారు. గుడిలో ప్రసాదంతోపాటు స్వామివారి ఫొటో కూడా ఇస్తామన్నారు. ఆలయం ప్రాంగణంలో ప్రతిరోజూ హిందూ ధర్మ ప్రచార పరిషత్ (హెచ్‌డీపీపీ) ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలన ఉంటాయన్నారు. స్వరాజ్‌మైదాన్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్వహణకు 650 మంది ఉద్యోగులను నియమిస్తున్నామని, మరో 1000 మంది వలెంటీర్లు భక్తులకు సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ప్రాంగణంలో పళ్లు, పూలు, ఫొటో ఎక్స్‌పోతో పాటు ఆయుర్వేద ఔషదాలను కూడా ఉంచుతామన్నారు. టీటీడీ ముద్రించిన 43 పుస్తకాలు, అన్నమయ్య పాటకు పట్టాభిషేకంతో సహా 11 సీడీలు, శ్రీవెంకటేశ్వర భక్తి ఛానల్ అందుబాటులోకి తెచ్చిన భక్తి పాటలు ఉంటాయని తెలిపారు. ఆలయం వద్ద నాలుగు వరుసల్లో దర్శనానికి అనుమతిస్తారని జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.ఎస్ శ్రీనివాసరాజు తెలిపారు. బయటకు వెళ్లేందుకు వేరే మార్గాలను ఏర్పాటు చేశామన్నారు. స్వరాజ్ మైదానంలో టీటీడీ ఆలయం, అమరావతిలో బుద్ధుడి ఆలయంతో పాటు శ్రీకాకుళాంధ్ర మహావిష్ణు ఆలయాలు, ఆలంపూర్‌లో జోగులాంబ ఆలయం నిర్మిస్తున్నామని ప్రత్యేకాధికారి ఎన్ ముక్తేశ్వరరావు తెలిపారు. టీటీడీ ఆధ్వర్యంలో అమరావతిలో ఒక శాశ్వత వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మిస్తామన్నారు. కులమాతాలకు అతీతంగా పుష్కరాల్లో టీటీడీ దేవస్థానం లక్షమందికి అన్నప్రసాదాలను అందిస్తుందన్నారు. టీటీడీ చీఫ్ విజిలెన్స్ , సెక్యూరిటీ ఆఫీసర్ శివకుమార్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు అన్నప్రసాదాల ప్రత్యేకాధికారి చెంచులక్ష్మిలు ఆలయ నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్నారు.




కృష్ణ వేణి ఘాట్ వద్ద పుష్కరాలకు ముస్తాబయిన ప్రకాశం బ్యారేజ్






# రాజధాని వార్తలు

కలం

## ప్రజాభిమానాన్ని ఖాతరు చెయ్యని

# 'మెగా' బ్రదర్స్

ప్రేమించు, కాని ప్రేమించినట్లు నటించకు, ప్రశ్నించు కాని ప్రశ్నిస్తున్నట్లు నటించకు అని సోషల్ మీడియాలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌పై సెటైర్లు హల్ చల్‌చేస్తున్నాయి. జూన్ 28న కేవీపీ రాజ్యసభలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం ప్రైవేటు బిల్లు ప్రవేశ పెట్టినప్పటినుంచి రాష్ట్రంలో చోటామోటా నాయకుడి నుంచి ప్రతిపక్షాలవరకు హోదాపై మాట్లాడుతుండగా, నిరుద్యోగ యువత ప్రత్యేక హోదావస్తే ఉపాధి వస్తుందన్న ఆశతో ఎదురు చూస్తున్నారు . రాష్ట్రంలో హోదాకావాలి, వద్దు అంటూ రాష్ట్ర ప్రభుత్వం గందరగోళ పరిస్థితులను సృష్టిస్తున్నా... రాష్ట్ర ప్రజలంతా ఒకే మాట, ఒకే బాటగా బంద్‌లు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే ప్రజల తరపున ప్రశ్నించడానికి పవన్ వస్తాడని ప్రజలంతా కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవిని అనుభవించి, విభజనను కళ్లారా చూసిన చిరంజీవి జూన్ 28న రాజ్యసభకు వెళ్లినా ఫొటోలకే పరిమితమై, తన వాణిని విన్పించ లేదని, తన 150వ సినిమాకోసం చూపుతున్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని మాధ్యమాలు కోడై కూస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగిస్తే సినిమాలు కూడా అట్టర్ ఫ్లాప్ అవుతాయని, అన్నాదమ్ములపై ప్రజలు పెట్టుకున్న ఆశలను అడియాశలు చేస్తున్నారని సామాజిక వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఏదేమైనా వీరిద్దరు ప్రజాభిమానాన్ని వినియోగించు కోలేకపోయారన్న విషయం తేటతెల్లమవుతుంది. అవసరమైన సమయంలో మౌనం గా ఉండటం ఆంధ్రప్రదేశ్ ప్రజలను మరీ ముఖ్యంగా యువతను వేధనకు గురిచేస్తోంది.

అయితే పవన్ తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడని అందుకే రూ.2 కోట్ల విలువ చేసే తన కారును అమ్మేశాడని సినీ జనం చెబుతున్నారు. నిజానికి బీజేపీ- తెలుగుదేశం పార్టీల తరుపున ఎన్నికల ప్రచారానికి పెద్దమొత్తంలో ఆర్థిక లావాదేవీలకు ఒప్పందం కుదిరిందని, అయితే ప్రచారాంతరం వాటిని నెరవేర్చకపోవడంతో పవన్ బాగా నష్టపోయారని ఫిలింనగర్ వార్తలు. నిజా నిజాలు భగవంతుడికి ఎరుక, కానీ ప్రజల విశ్వాసాన్ని, నమ్మకాన్ని మెగా బ్రదర్స్ పోగొట్టుకోవడం చాలా బాధాకరం. ఆగస్టు 5న ప్రధానితో చంద్ర బాబు భేటీ జరిగింది. ఈ సమావేశంలో హోదా తప్ప మరేదీ ప్రజలు అంగీ కరించరని బాబు తేల్చి చెప్పారని కొన్ని పత్రికలు, లేదు పుష్కరాలకు ప్రధా నిని ఆహ్వానించడానికే వెళ్లారని మరికొన్ని పత్రికలు రాశాయి. దీంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. కేవీపీ హోదా కోసం ప్రవేశపెట్టిన ప్రైవేటు బిల్లును అరుణ్‌జైట్లీ ఆర్థిక బిల్లుగా పరిగణించి, దాన్ని లోక్‌సభలో ప్రస్తా వించాల నడం, దీంతో కాంగ్రెస్,వైసీపీ, వామపక్షాలు తప్పు పడు తుండగా మన రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి సుజనా చౌదరి బల్లపై చరుస్తూ ఆనందం వ్యక్తం చేయడం రాష్ట్ర ప్రజలకు మింగుడు పడటం లేదు. విభజన సమ యంలో సభసాక్షిగా ఇచ్చిన ఆరు హామీలు, ప్రత్యేక హోదాకోసం ఆర్డినెన్స్‌ను రూపొందించాలని నాటి ప్రధాని మన్మోహన్ తెలిపినా, లోక్ సభలో బిల్లును ప్రవేశపెట్టాల్సిందిగా జైట్లీ కోరడం విచారకరం. లోక్ సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు తీరినప్పుడు ఆ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు..సంగతి..ఏది ఏమైనా ఆంధ్రులకు తీరని అన్యాయం మళ్లీ మళ్లీ జరుగుతోంది. ఎన్నికల ముందు ఒక్కపూట షూటింగ్ గ్యాప్ వచ్చినా విమానాల్లో నరేంద్రమోడీని కలిసిన తెలుగు సినీనటులు ఒక్కరు కూడా ప్రధానిని కలసి రాష్ట్రానికి ప్రత్యేక హోదాని ప్రకటించమని అడిగిన పాపాన పోలేదు.ఇలాంటి పరిస్థితుల్లో మెగా సభ్యులు ప్రజల గొంతును వినిపించాల్సిన అవసరం ఎంతో ఉంది. లేదంటే ఇకపై ఎన్నడూ ప్రజలు నటులపట్ల ఆరాధనను , అభిమానాన్ని చాటరు. నటులు కేవలం తమ వ్యక్తిగత మైలేజ్ కోసమే ప్రజల్ని వినియోగించుకుంటున్నారని భావిస్తారు.

## విపత్కర పరిస్థితుల్లో ప్రయాణికులను రక్షించడంపై మాక్‌డ్రిల్

**రాజధాని ప్రతినిధి ;( విజయవాడ) :** విజయవాడ రైల్వేస్టేషన్‌లోని ఒకటో నెంబర్ ప్లాట్‌ఫామ్‌పై పెద్ద ఎత్తున రద్దీ కొనసాగుతుంది. ఆ సమయంలో అకస్మాత్తుగా పేలుడు సంభవించడంతో ప్రయాణీకులు దాని నుంచి బయట పడటానికి పరుగులు తీస్తున్నారు. ఆ ఘటనలో తొక్కిలాసట జరిగి ప్రాణాలు కోల్పోవడం, మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన నిజంగా కృష్ణా పుష్కరాల సమయంలో జరిగితే ఎలా ఉంటుందో సృష్టించి ప్రయాణీకుల ప్రాణాలను కాపాడటానికి తీసుకోవలసిన చర్యలను కళ్లకు కట్టినట్లు రైల్వే సిబ్బంది ఎన్‌డిఆర్‌ఎఫ్, మంగళగిరిలోని పదో బెటాలియన్ సిబ్బంది రైల్వే మినీ స్టేడియంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. కృష్ణా పుష్కరాలకు పెద్ద ఎత్తున బక్తులు తరలిరానున్నడంతో వారి భద్రతకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండటంతో పాటు భద్రతా సిబ్బందిమ కూడా ప్రతికూల ఘటనలు ఏర్పడితే ఏ విధంగా చర్యలు చేపట్టాలన్నది. ముందు జాగ్రత్తగా ఈ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడీఆర్‌ఎం కె.వేణుగోపాలరావు పాల్గొని మాట్లాడుతూ రైల్వేస్టేషన్‌లో పేలుడు సంభవించినప్పుడు ప్రజలను కాపాడ టానికి పరిస్థితిని అదుపులోకి తీసుకు రావడానికి ఇది ఎంతో ఉపయోగపడుతం దన్నారు. అంతేకాకుండా సిబ్బందికి ఒక అవగాహన ఏర్పడి సమయానుకూలంగా చర్యలు చేపట్టాడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ డీఎస్‌ఓ యమ్. ప్రసాద్, సీనియర్ డీఎస్‌ఈ ఎస్.ఆర్. గాంధీ, రైల్వే ఎస్పీ షియోషీ బాజ్ పాయ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ డిస్ట్రిక్ కమాండెంట్ మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చేనేత జాతీయ దినోత్సవం

### హాజరుకానున్న మంత్రి కొల్లు రవీంద్ర

**రాజదాని ప్రతినిధి, (మంగళగిరి) :** చేనేత జాతీయ దినోత్సవాన్ని 10 గంటలకు మండలంలోని యర్రబాలెం ఆప్కోతోటలో నిర్వహించనున్నట్లు చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకుడు సుంకర రమేష్ విలేకరులకు తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా బి.సి. సంక్షేమం, సాధికారత, చేనేత ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర హాజరు కానున్నారన్నారు. ఏపీ. చేనేత జౌళిశాఖ కమిషనర్ శ్రీనివాస శ్రీరమేష్, నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లాలోని చేనేత కార్మికులందరూ హాజరు కావాలని కోరారు.






# సేవాకార్యక్రమాల్లో దిగ్గజం సుజాత



| శ్రీమతి పీతల సుజాత | |
|---|---|
| మెజారిటీ | : 15.155 |
| నియోజకవర్గం | : చింతలపూడి జిల్లా పశ్చిమ గోదావరి |
| పుట్టినతేదీ | : 1973 ఆగస్టు 13 |
| జన్మస్థలం | : వీర వాసరం |
| విద్యార్హత | : బి.యస్.సి,యం.ఎ, బీఈడీ |
| తల్లిదండ్రులు | : లక్ష్మీ,వరప్రసాద్ భర్త సురేష్ కుమార్ |

కార్యశూరులకు అవకాశాలు వెత్తుకుంటూ వస్తాయి. శ్రమకు తగిన ఫలితాన్నందిస్తాయి. చింతలపూడి నుంచి విజయం సాదించిన పీతాల సుజాత విషయంలో అదేజరిగినది మంత్రి వర్గంలో స్థానం ఇప్పించాయి. కొందరికి కొన్ని అవకాశాలు అనుకోకుండా కలిసివస్తాయి. సుజాత విషయంలో అది నిజమయింది. ఆమె రాజకీయాల్లోకి ప్రవేశిస్తుందని గాని, రాణిస్తుందగాని ఎవరూ ఊహించలేదు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న ఆమె ఊహించని విధంగా రాజకీయల్లోకి ప్రవేశించారు. ఆరంగేట్రంలోనే విజయం సాధించారు. అసెంబ్లీలో అడుగు పెట్టారు. మనిషి రాజకీయంగా ఎదగటానికి ఆర్థిక స్థోమత అవసరమంటారు. స్థానిక భలం అత్యవసరం అంటారుకుడా. ఈ రెంటిలో ఏదీ లేకుండా సుజాత మంత్రి కావటం విశేషం. ఆమె రాజకీయ జీవితంలో మనకు అనేక, ఆసక్తి కరమైన మలుపులు కనిపిస్తాయి. వీర వాసరంలో ఆమె జన్మించారు. ఆమె తండ్రి వరప్రసాద్. సాధారణ సగటు జీవితం వారిది. సామాన్య రైతు కుటుంబం. ఆకుటుంబానికి పెద్దగా రాజకీయ సంబంధాలు కనిపించావు. ఆయితే తెలుగు దేశం పార్టీ అభిమాని నందమూరి తారక రామరావు పార్టీ స్థాపించినపుడు ఆకర్షితులయ్యారు. అభిమానిగా కొసాగారు. కూతురు సుజాతను బాగా చదింవించి, ఉన్నతస్థాయిలో చుడాలని కలలు కన్నారు. ఆశించినట్లు ఉన్నత చదువులు చదివించారు. ఉద్యోగంలో స్థిరపడే స్థితి కల్పించారు. ఏ తల్లిదండ్రులైన కోరుకునేది అదే. ఉపాధ్యాయురాలిగా సుజాత స్థిరపడ్డారు. భర్త సురేష్ కుమార్ కుడా ఉపాధ్యాయుడు కవటం వారి జీవితం కలిసి కట్టుగా సాగిపోయే అవకాశాలు ఏర్పాడ్డాయి.

సుజాలకు సేవ కార్యక్రమాలంటే అమిత ఇష్టం విద్యార్థి దశాలోనే ఆసుగుణాలు ఆమెకు అబ్బాయి. చిన్నతనంలో తండ్రి ఊతమిస్తే ఆతర్వాత జీవిత భాగస్వామి సురేష్ కుమార్ కుడా ప్రోత్సాహించారు. విద్యార్థులకు చదువు చెపుతూనే విరివిగా సామాజిక సేవ కార్యక్రమాలు కొనసాగిస్తు మంచిపేరు తెచ్చుకున్నారు. ఉన్నత విద్యలు అభ్యసించి, సామాజిక సేవ పేరుతో అనునిత్యం శ్రమించడం కొందరు ఇష్టపడలేదు. ఆమె చదువుకు పేద్ద ఉద్యోగం వస్తుందనటం కాదనలేని నిజం. పైగా ఆమెకు యస్.సి .కోటా మరింత ఆవకాశాలు కొనితెస్తాయి. వాటికోసం సుజాత ఆర్రులు చాచలేదు. దొరికిన చిన్న ఉద్యోగంలో స్థిరపడి, ప్రజాసేవలో కొనసాగటమే శ్రేయస్కారమని ఆమె భవించారు.

బి.యస్.సి.బి.ఇడి, పూర్తిచేసిన ఆమె భీమవరం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేశారు. ఉద్యోగం కొనసాగుతూనే యం.ఎ.(లిటరేచర్) పూర్తి చేశారు. ఒకవైపు ఉద్యోగం, ఇంకో వైపు ఉన్నత చదువులు ఆపై సేవకార్యక్రమాలు, కుటుంబ బాధ్యతలు. క్షణం తీరిక లేని దశలో కుడా విసుగు చెందని సహనం ఆమెది ఉద్యోగికి ఒకచోట స్థిరత్వం ఉండదు.పైగా పలుబాధ్యతలు. ఎవరు ఏ బాధ్యత అప్పగించినా, తిరస్కరించడానికి వీలుండదు. ఓర్పుతో, నేర్పుతో కొనసాగించేది. అందరి మన్ననల అందుకొని వీటితో పాటు తండ్రి అభిమానించే తెలుగు దేశం పార్టీ ఆశాయాలు ఆమెకు నచ్చాయి. ఉద్యోగ బాధ్యతలకు ఆటంకం కలిగించనంత వరకు పార్టీ ఆశయాలను ఆచరణలో పేట్టటానికి ప్రయత్నించారు. ఆవే ఆమెకు రాజకీయ ప్రాధన్యత కలిగించారు.

2004 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ వ్యవస్థాపకులు చంద్రబాబు నాయుడు యువకులకు ప్రాధాన్యంయిచ్చే ప్రయత్నం చేశారు. సఫలీకృతులయ్యారు. 1983లోను అంతే ! అప్పుడు పార్టీ వ్యవస్థాపకులు రామరావు ప్రోత్సాహంతో (యువకెరటం ఎగిసి పడింది) ఎందరో నాయకులు ఆనాడు ఉద్భవించారు. 2004లో కూడా చంద్రబాబు నాయుడు అలాంటి ప్రయత్నమే చేశారు. ఆ ప్రయత్ననంలో సుజాత దృష్టికి వచ్చింది. పార్టీలో చేరమని పిలుపు వచ్చింది. వెంటనే ఉద్యోగనికి రాజీనామా చేసి, పార్టీ సభ్యత్వం తీసుకుంది. అపుదు ఆమె నరసాపురం మండలం కొప్పర్రులో ఉపాధ్యాయురాలిగా కొనసాగుతున్నారు. చంద్రబాబు నాయుడు నుంచి పిలుపురావటం, శాసన సభ్యురాలిగా టికెట్టు ఇవ్వటానికి అయివుంటుందని పరిశీలకులు ఉహించారు. ఆమె భార్త సురేష్ కుమార్‌కు, సుజాతకుగాని అలాంటి ఆశల్లేవు. వారు ఉహించినది జరిగిపోయింది. ఆచంట నియోజక వర్గంనుంచి పోటిచేయలని పార్టీ ఆదేశించింది. ఆందరూ ఆశ్చర్యపోయారు. పుట్టి పెరిగిన నియోజన వర్గం కాదు. ఉద్యోగంలో కొనసాగింది కాదు. పైగా ఆచంట తెలుగు దేశంకు పెద్ద బలమున్నదీ కాదు. 1983లో తెలుగు దేశం అభ్యర్థి కె. భాస్కరరావు విజయం సాధించినా ఆతర్వాత వరుస పరాజయాల నెదుర్కొంది. సి.పి.యం. అభ్యర్థులు వరుస విజయాలు అందుకొన్నారు. 1998లో మాత్రం టి.డి.పి అభ్యర్థిని మోచర్ల జోహర్‌పతి విజయం సాధించటం జరిగింది. అలాంటి క్లిష్టంమైన నియోజక వర్గంలో సుజాత పోటీచేయటం కష్టమని అభిమానులు అభిప్రాయపడ్డారు. అయినా సుజాత వెనుకడుగు వేయలేదు. అధినేత ఆజ్ఞాలను శిరసావహించారు. పోటీచేశారు. విజయంసాధించారు. అయిదేళ్ళు ప్రతిపక్షంలో కొనసాగాల్సి వచ్చింది. అయినా ధైర్యంగా ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించారు. ప్రతిపక్షాల వాదనలకు ఫలితం ఉందాని మాటవాస్తవం. ఆశించిన విధంగా ప్రజలకు నాయ్యం చేయలేకపోయింది.

2009లో ఆమెకు సీటు లభించలేదు. అయినా నిరాశ చేందలేదు. పార్టీ ఆశయాలను ప్రచారం చేయట్టానికి, ప్రజల సమస్యలను పరిష్కరించటానికి సవ్యసాచిలా వ్యవహరించారు. పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని భుజాన వేసుకొని ముందుకుమ సాగారు. అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన పాదయాత్రలో సైతం ఆమె పాల్గొని, వారితో కలిసి ఎక్కువ దూరం నడిచారు. 2014 ఎన్నికల్లో సుజాతకు సీటు ఖాయమని పరిశీలకులు అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు 2014 పార్టీ అభ్యర్థులను ప్రకటించినపుడు చాలామంది. ఆవాక్కయ్యారు. సుజాతకు అనవాయితీగా నియోజక వర్గం మారింది. ఈసారి చింతలపూడిలో సీటు ఇచ్చారు. అభిమానులు అనుమానం వ్యక్తం చేశారు. చింతలపూడిలో నెగ్గుకు రావటం కష్టమన్నారు. అది కాకలు తీరిన రాజకీయ యోధుడు కోటగిరి విద్యాధరరావు స్వంత నియోజకవర్గం. 2004 లో మినహాయించితే, 1983 నుంచి అక్కడ ఆయనదే గెలుపు. 1983లో తెలుగుదేశం ప్రభంజనం లో సైతం స్వతంత్రంగా పోటీ చేసిన విద్యాధరరావు టి.డి.పి. అభ్యర్థి పై ఏడు వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2009 నాటికి ఆయన ప్రజారాజ్యం పార్టీలో జేరి, మళ్ళీ విజయం సాధించారు. చింతలపూడి నియోజకవర్గం కోటగిరికి కంచుకోట. అలాంటి చోట సుజాత నెగ్గుకు వస్తుందనే ఆశలు ఏ ఒక్కరికి లేవు అయినా విజయం అందుకొంది. మంత్రివర్గంలో చోటు దక్కించుకొంది. సుజాత. చింతలపూడి నుంచి ఇంతకుముందు ఏ ఒక్కరూ సాధించలేనంత మెజారిటీ కూడా ఆమె సంపాయించుకొంది.

**- దాసరి ఆళ్వారస్వామి, 93938 18199**

**(నవ్యాంధ్ర మంత్రులు సభాపతులు, పుస్తకం నుంచి)**

### ఆచంట నియోజక వర్గం

**1962నుంచి** రిజర్వుడ్ నియోజక వర్గంగా ఉన్న ఆచంటి 2009లో జనరల్ నియోజక వర్గంగా రూపుదిద్దుకొంది. ఇక్కడ నుంచి గెలుపొందిన పితాని సత్యనారాయణ మాత్రం మంత్రివర్గంలో స్థానం దక్కించుకొన్నారు. 2009లో విజయం సాధించిన పితాని డా॥ వై.యస్. రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలోను, ఆ తర్వాత కె.రోశయ్య మంత్రివర్గంలో, ఆపైన కిరణ్‌కుమార్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా కొనసాగారు. 2014 నాటికి రాష్ట్ర విభజనకు కారణమైన కాంగ్రెస్‌లో విబేదించి, తెలుగుదేశంలో చేరారు. 2014లో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు.

### చింతలపూడి నియోజక వర్గం

**1952లో మొదలైన** ఈ నియోజకవర్గం 1957లో లేదు. 1962లో యస్.సి.లకు కేటాయించబడింది. విద్యాధరరావు మినహా ఏ ఒక్కరూ రెండుసార్లు ఇక్కడనుంచి గెలుపొందలేదు. హ్యాట్రిక్ పరాజయాలను మూట గట్టుకున్న మంచాలపు సత్యనారాయణ, వారి కోడలు జమునారాణి ఇద్దరూ కాంగ్రెస్ తరపున పోటీ చేసి, టి.డి.పి. అభ్యర్థి విద్యాధరరావు చేతిలో ఓటమి పాలయ్యరు. విద్యాధరరావు 1989లో తెలుగుదేశంపార్టీ శాసనసభా పక్ష ఉపనాయకునిగా కొనసాగారు. 1994నుండి 1995 వరకు నందమూరి తారకరామారావు గారి మూడవ మంత్రివర్గంలో విద్యాధరరావు వ్యవసాయం, హార్టీకల్చర్, సెరీకల్చర్ శాఖలను నిర్వహించారు. అటు తర్వాత 1995నుండి 1999 వరకు చంద్రబాబు నాయుడు మొదటి మంత్రి వర్గంలో వ్యవసాయ, ఉద్యానవనాలు, చక్కెర పరిశ్రమ మంత్రిగా కొనసాగారు. మరల 1999 నుంచి చంద్రబాబు నాయుడు రెండవ మంత్రి వర్గంలో భారీ పరిశ్రమలు వాణిజ్యం, ఎగుమతుల మంత్రిగా కొనసాగారు. ఎక్కువ రోజులు మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న ఘనత చింతలపూడికే దక్కింది. ఇపుడు సుజాత మళ్ళీ మంత్రిగా చేరింది.

# ఫీజు రీయింబర్స్‌కు రేషన్ కార్డు తప్పనిసరి

- కొత్త నిబంధన
- వివరాల నమోదుకు గడువు20 వ తేదీ వరకు
- 9 నుంచి కళాశాలలకు సెలవు
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు ఫీజు రీయింబర్స్ మెంట్ కావాలంటే ఇక నుంచి రేషన్‌కార్డు వివరాలను ఈ పోస్ విధానంలో నమోదు చేయాల్సి ఉంటుంది. రేషన్ కార్డు లేకపోతే రీయింబర్స్‌మెంట్ కు అనర్హులవుతారు. ఈపోస్ విధానంలో ఇంజనీరింగ్. చదువుతున్న విద్యార్థులు ఫీజు రీయింబర్స్ మెంట్‌కు అవసరమైన వివరాలను నమోదు చేయాల్సి ఉంది.అయితే గతంలో లేని కొత్త నిబంధన ఈ సారి పెట్టడంతో విద్యార్థు తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది.చాలామందికి ఆధార్ కార్డులున్నాయి గాని రేషన్‌కార్డులు లేవు. వీరి సంఖ్య వందల్లోనే ఉన్నట్లు అధికారులు అంచనా వేసున్నారు.అద్దెకున్న వారి ఇల్లు మారినప్పుడు వారి రేషన్ కార్డులను అధికారులు తోలగిసున్నారు.దీంతో వారి పరిస్థితి మొదటికి వస్తొంది. వారి మరల జన్మభూమి కార్యక్రమంలో కొత్తగా నమెదు చేసుకున్నప్పటికీ వారికి నేటి కీ రేషన్ కార్డులు అందలేదు. ఇదే విషయాన్ని అధికారులను అడిగితే త్వరలోనే ఇస్తామని గత కొన్ని నెలలుగా తిప్పుకుంటున్నారని, ఈ నెల 20లోపు తమ పిల్లల వివరాలను నమెదు చేయాల్సి ఉందని, పుష్కరాల సందర్భంగా తొమ్మిదో తేదీ నుంచి కళాశాలలకు సెలవులు ఇస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందు తున్నారు. పుష్యరాల సమయంలో రేషన్ కార్డుల జారీ ఎట్టి పరిస్థితిలో జరగదని, రేషన్ కార్డులు లేని, తమ లాంటి వారి విషయంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే తమ పిల్లలు ఫిజు రీయింబర్స్‌మెంట్ పొందలేరని, ఫీజులు కట్టి తమ పిల్లల ను చదివించే ఆర్థిక స్థోమత లేదని, అర్ధాంతరంగా తమ పిల్లల చదువు ఆగిపోతుందని వారు ఆందోళన చెందుతున్నారు.

# 20శాతం గదులు అతిథులకే..

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** పుష్కరాలకు వచ్చే భక్తులకు విజయవాడ నగరంలో ఉన్న హోటల్ రూములను అద్దెకు ఇచ్చి సహకరించాలని విజయవాడ సబ్ కలెక్టర్ సృజనా కోరారు. 20 శాతం హోటల్ గదులను అతిథులకు ఇవ్వాలని సూచించారు. జిల్లా యంత్రాంగంతో సహకరించి మిగిలిన గదులను ఇవ్వవలెనన్నారు. హోటల్ యాజమాన్య కంపెనీ ప్రతిధులు సభలో మాట్లాడుతూ 3.50 కోట్లు భక్తులు రానున్నారని వారికి తగిన ఆతిద్య మర్యాదలు ఇచ్చి అన్ని హోటల్లు మెప్పుపొందాలన్నారు. కృష్ణా పుష్కరాలను రాష్ట్ర పండుగగా జరుపుకోవాలన్నారు. అతిథులకు గదులు 12 గంటల టారిఫ్‌తో ఆధార్ కార్డు, స్టేటస్ ఐడెంటిటీ ఆధారంగా గదులు కేటాయించాలని అన్నారు. సభలో విజయవాడకు చెందిన హోటల్ యజమానులు పాల్గొన్నారు.

**కృష్ణానది పొడవునా 15 బి.ఎస్.ఎన్.ఎల్ టవర్లు**

కృష్ణానది పొడవునా 15 బి.ఎస్.ఎన్.ఎల్ టవర్లు కృష్ణానది తీరాన ఏర్పాటుచేస్తున్నామని కృష్ణాజిల్లా బి.ఎస్.ఎన్.ఎల్ జనరల్ మేనేజర్ ఎ. పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ టవర్లు ముత్యాల దేవస్థానం, వేదాద్రి దేవస్థానం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ జలశుద్ధి కేంద్రం దగ్గర, అరండల్ చౌల్ట్రి కనకదుర్గ దేవాలయం కృష్ణావేణి బొమ్మ రాజీవ్ గాంధి పార్కు పద్మావతిఘాట్, విశ్వేశ్వరఘాట్, యనమలకుదురుఘాట్, పాలకాయలతిప్ప, యనమలకుదురు లాక్, పెద్దపులిపాక, చాగంటిపాడువద్ద ఏర్పాటు చేయనున్నారు. 2016 సంవత్సరంలో 39, 440 కొత్త చరవాణి వాడకం దార్లు మొత్తం 57,360 సభ్యులు అవుతున్నారన్నారు.

## మిగిలింది 4 రోజులే...

➢ మొదటి పేజీ తరువాయి

రోడ్డు ఆక్రమణలను తొలగించి తారు రోడ్డు నిర్మాణం జరుపుతున్నారు. ఉద్దండరాయుని ప్రాంతంలో జరిగిన రాజధాని శంకుస్థాపన సందర్భంలో రాయపూడి తుళ్లూరు మధ్య నిర్మించిన బైపాస్ రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నారు. గుంటూరు నుంచి కృష్ణానదికి పుష్కరఘాట్లకు వెళ్లే రహదారులను సుందరీకరణ చేపడుతున్నారు. అయితే రోడ్డు తవ్వి ఉండటం, వర్షానికి గుంతలు పడటంతో ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. ఆఘమేఘాల మీద పుష్కర పనులు పూర్తి గావించినా పుష్కర యాత్రికులతో సుందరీకరణను చూసే అవకాశం ఉండదు. తర్వాత చూడటానికి ప్రయాణీకుల తాకిడితో ఏం మిగులుతుందని విజయవాడ ప్రజలు వాపోతున్నారు.

## ఆగస్టు 8 నుంచి పుష్కరాల విధుల్లో పోలీసులు

### పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్

**రాజధాని డెస్క్ :** కృష్ణా పుష్కరాల్లో నిఘా కేమేరాలను వినియోగిస్తున్నామని విజయవాడ పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ తెలిపారు. 1,300 కేమేరాలను, 18 మానవరహిత డ్రోన్లను ఉపయోగించి పోలీసులకు సమాచారాన్ని అందచేస్తామన్నారు. అత్యాధునిక నిఘా కేమేరాలతో ఎక్కడ భక్తుల తాకిడి, అనుమానిత, గొలుసు దొంగలు, దోపిడీ ముఠాల కదలికలను పసిగట్టవచ్చన్నారు. పుష్కరాల్లో సేవలందించడానికి 7000 మంది విద్యార్థులు , దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో మరో 1000 మంది వాలంటీర్లు ఉన్నారని ఇప్పటికి 3,500 మంది సేవకులు తమ పేర్లను నమోదు చేయించుకున్నారన్నారు. ఒకే చోట భక్తుల రద్దీని తగ్గించడానికి అధిక ప్రాధాన్యత నిస్తామన్నారు. పోలీసులంతా స్నేహితుల్లా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. 19 మంది ఐపీఎస్ అధికారులు మంత్రులు, వీఐపీలకు సేవలందిస్తారనీ, పక్కరాష్ట్రాల నుంచి పారామిలటరీ బలగాలను తెప్పించామని సవాంగ్ తెలిపారు. ఆగస్టు 8 నుంచి పోలీసులు పుష్కర విధులకు హాజరవుతారని, ఐజీలు, డీఐజీ, ఎస్పీ హోదా పోలీసులు పుష్కరాలను పర్యవేక్షిస్తారన్నారు.

# సౌదీలో భారతీయుల వెతలు

**రియాద్ :** ఆర్థిక వ్యవస్థ కునారిల్లినప్పుడు మాన వత్వం మరచిన ప్రభుత్వాలు అధికారం చెలాయిస్తున్నప్పుడు, లాభార్జనే పరమాపేక్షగా పనిచేసే కంపెనీ యాజ మాన్యాలు నిర్దాక్షిణ్యంగా ఉద్యోగులను తీసేసినప్పుడు... కార్మికులు రోడ్డు మీదకు వస్తారు. ఆకలి మంటలతో అలమటిస్తారు. సౌదీ అరేబియాలో భారతీయులకు ఇప్పుడు అదే జరుగుతోంది. గత మూడు రోజులుగా తిండీ తిప్పలులేకుండా అలమటాస్తున్న దాదాపు పదివేల మంది భారతీయ కార్మికులను ఆదుకునేందుకు రియా ద్‌లో భారత్ అంబసీ జోక్యం చేసుకొంది. భారత విదే శాంగ శాఖ ఆదేశాల మేరకు సౌదీ అరేబియాలో భారతీయ కార్మికులకు తాత్కాలికంగా షెల్టరును కల్పించేందుకు భారత ఎంబసీ ఐదు శిబిరాలను ఏర్పాటు చేసింది. వాటిల్లోని భారతీయులకు ఒక్క ఆదివారం నాడే 15,000 కిలోల బియ్యాన్ని వండి ఆహారాన్ని అందించామని ఎంబసీ అధికారులు తెలిపారు. మినహా భారత ప్రభుత్వం ప్రస్తుతం చేయగలిగిందీ ఏమీ లేదు. విదేశీ కార్మికులను దోచుకు తినేందుకు సౌదీలో అటవిక చట్టాలు ఎప్పటి నుంచో అమల్లో ఉన్నాయి. వాటిలో మార్పులు తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వాలు ఎన్నడూ చిత్తశుద్ధితో కృషి చేయలేదు. సౌదీలోని చమురు కంపెనీలు ఊహించని లాభాలు గడిస్తుండడం, అక్కడి ప్రవాస భారతీయులు భారత్‌లో పెట్టుబడులు పెడుతుడడంతోనే ప్రభుత్వాలు సంతృప్తి చెందుతూ వచ్చాయి. అక్కడి కంపెనీల్లో పని ఒత్తిడి భరించలేకపోతే ఆత్మహత్య చేసుకోవాలే తప్ప భారత్‌కు పారిపోయి వచ్చే అవకాశమే అక్కడి చట్టాలు ఇవ్వడం లేదు. యాజమాన్యం అంగీకరించి భారతీయ కార్మికుడికి ఎగ్జిట్ వీసాను మంజూరు చేస్తే తప్ప సౌదీ అధికారులు భారతీయ కార్మికులను దేశం విడిచి వెళ్లనీయరు. ఇప్పుడు పలువురు చమురు కంపెనీలు మూతపడడం, కార్మికులకు లేఆఫ్‌లు ప్రకటించడం వల్ల ఇప్పుడు భారతీయ కార్మికులకు సులభంగానే ఎగ్జిట్ వీసాలు ఇస్తారు. కానీ కొన్ని నెలలుగా రావాల్సిన బకాయిలను తీసుకోకుండా ఏ మొఖం పెట్టుకొని ఖాళీ చేబులతో భారత్‌కు వెళుతామని వారు ప్రశ్నిస్తున్నారు. సౌదీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి వారి బరకాయిలను భారత ప్రభుత్వం ఇప్పించగలిగితే అంతకుమించి సాయం వారు ఆశించరు. సౌదీ, కువైట్, బయిరెన్, ఓమన్‌లలో దాదాపు 70 లక్షల మంది భారతీయులు పనిచేస్తున్నారు. వారిలో 30 లక్షల మంది ఇప్పుడు రోడ్లపైకి వచ్చారు. సౌదీ శిబిరాల్లో తలదాచుకుంటున్న పదివేల మంది కార్మికలంత క్షుద్భాధను వారు. అనుభవించక పోతుండకపోవచ్చుగానీ 30 లక్షల మంది భారతీయులు దుర్భర పరిస్థితుల్లోనే బతుకుతున్నారు. సౌదీలో రెండు లక్షల మంది ఉద్యోగులను కలిగిన అతిపెద్ద కన్‌స్ట్రక్షన్ కంపెనీ 'బిన్ లాడెన్ గ్రూప్ ' ఇటీవల ఒకేసారి 50 వేల మందిని ఉద్యోగాలను తీసివేసింది. వారిలో భారతీయులు కూడా ఎక్కువ మందే ఉన్నారు. దీనికి వ్యతిరేకంగా వారు మక్కాకు శాంతి ప్రదర్శన జరిపారు. బిన్ లాడెన్ కార్యాలయాలు ముందు ధర్నాలు చేశారు. బస్సులను దగ్ధం చేశాం. అయినా సౌదీ ప్రభుత్వం వారి ప్రభుత్వం కూడా స్పందించలేదు. అంతర్జాతీయంగా చమురు ధరలు గణనీయంగా పడిపోతుండడం వల్ల చమురు కంపెనీలపాటు అనుబంధ కంపెనీలు కూడా గల్ఫ్‌లో గత కొన్నేళ్లుగా మూతపడుతూ వస్తున్నాయి. మరో కొన్నేళ్ల పాటు ఏటా 12 శాతం ద్రవ్య లోటు కొనసాగనుందని గల్ఫ్ దేశాలు అంచనా వేశాయి. ఒక్క సౌదీ అరేబియాలోనే గతేడాది చమురు కంపెనీలు 9,800 కోట్ల డాలర్ల నష్టపో యాయని కంపెనీలు వర్గాలు తెలియజేస్తున్నాయి. ఈ ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై కూడా పడుతోంది. ఏటా 330 కోట్ల డాలర్ల పెట్టుబడులు వెనక్కి పోతున్నాయి.

# 'జ్ఞానపీఠ్' ప్రతిష్టను పెంచిన మహాశ్వేతాదేవి






'ప్రజల రాజకీయ విధానాన్ని అనుసరించేపార్టీ మద్దతుతో జరిగే ప్రజా ఉద్యమాలను గాఢంగా విశ్వసించే 'గతి తార్కిక చారిత్రక భౌతిక వాద దృక్పథం' బలంగాఉన్న రచయిత్రి మహాశ్వేతాదేవి. "ఆలోచనా,ఆచరణా, పోరాటపరం చేసి, కష్టాలు ఎదుర్కోడానికి, భరించడానికి సిద్ధమై,తనతో తానే పోరాడుతూ సుఖదు:ఖాలన్నిటికీ స్పందించగలిగినప్పుడే ....మానవతలో అన్ని అనుభూతుల్ని ఆకళింపు చేసుకున్నపుడే" సజీవ సాహిత్యం రాగలిగే అవకాశం వుంది అనే చైనా రచయిత్రి టింగ్ లింగ్ మాటలకు సరిగ్గా సరిపోయిన వ్యక్తిత్వం గత రచయిత్రి మహాశ్వేతాదేవి. గిరిజనులూ, అస్పృశ్యులుగానెట్టి వేయబడిన వాళ్ల జీవన వాస్తవికతలో మమేకమై, వాళ్ల కన్నీళ్లలో స్వయంగా తానూ కన్నీరై అంతటితో ఆగిపోక ఆవేదనలకు కారకులైన భూస్వాముల, దళారీ పాలకవర్గాల, సామ్రాజ్యవాద దేశ్శాల కబంధ హస్తాల్ని బట్టబయలు చేయడానకి, ఒక లక్ష్యంతో నిరంతరంగా సాహితీ సృజనచేయడం ద్వారా సామాజకి పోరాటంలో ప్రముఖ భీగస్వామ్యాన్ని పంచుకున్న రచయిత్రి మహాశ్వేతాదేవి.

మహేశ్వేతాదేవి ఉన్నత మధ్యతరగతి కుటుంబంలో ధాకాలో పుట్టింది. సాంఘికంగా, సాంస్కృతికంగా చాలా పైమెట్టునగల కుటుంబం అది. స్వాతంత్ర్యపోరాటంలో చురుకుగా పాల్గొన్న వారి మధ్య జీవించింది. శ్వేతాదేవి తల్లీదండ్రీ మనీష్ ఘటక్, ధరిత్రీదేవి ఇద్దరూ సాహిత్యవేత్తలే. ఆమె ధాకా, మిదనాపూర్, శాంతినికేతన్‌లో చదువుకున్నారు. 1963లో ప్రైవేట్‌గా ఎంఏ ఇంగ్లీషులో ఉత్తీర్ణులయ్యారు. 1949-50లలో జరిగిన ప్రసిద్ధ పోస్టల్ సమ్మెకాలంలో ఆమె కమ్యూనిస్టుగా అనుమానింపబడి తపాలాశాఖ ఉద్యోగం నుండి తొలగింపబడ్డారు. 1970లలో నక్సలైట్‌గా అనుమానింపబడి పోలీసుల, ప్రభుత్వ నాఘాకు గురయ్యారు. 1956లో 'ఝాన్సీరాణి' గురించి చేసిన తొలిరచన అచ్చయింది. ఈ పుస్తకం రాయటానికి ఆమె స్వయంగా ఝాన్సీ తదితర ప్రాంతాలు పర్యటించి ప్రజలలో ప్రాచుర్యంలో ఉన్న గాథలపూ, జానపద సాహిత్యరూపంగా అక్షరబద్ధంకాని మౌఖిక గేయాలనూ సేకరించి దాన్ని రచించారు. మొదటి నవల 'నాతి' 1957లో వెలువడింది.

భూస్వామ్య వ్యవస్థయొక్క క్రౌర్యాన్ని దోపిడీ దౌర్జన్యాలనూ కళ్లకు కట్టేవిధంగా చిత్రించిన నవల 'రాకాసి కోర' భూమి సమస్య కేవలం ఆర్థిక సమస్యేకాదని అది సాంఘిక,రాజకీయ,సాంస్కృతిక సమస్య కూడానని ఆ నవల ద్వారా ఆవిడ స్పష్టం చేసారు. అనే నవలలో అభయ్‌మహతో అనే ఒక పాత్రద్వారా హరిజనుల అంటరాని సమస్య భూమి మీద హక్కుల సమస్యా ఒక్కటేనని, అవివేరు వేరు సమస్యలు కావనీ చెప్పిస్తారు. 'ఒక తల్లి' నవలలో సంపన్నుల కృత్రిమ జీవిత విలువల్నీ,జుగుప్సాకర భోగలాలాసత్వాన్నీ పరాన్న భుక్కుతత్వాన్నీ ఎండగడతాయి. ఆమె సాహిత్యకృషీ, సాంఘిక సేవా ప్రధానంగా గిరిజనులతో ముడిపడి వున్నాయి. అనేక గిరిజన సంఘాలతో , నిరంతర తీరుబాటులేని కర్యాచరణతో ఆమె నిమగ్నమై ఉన్నారు. గిరిజనుల జీవితంతో క్రొత్త వెలుగులు నింపటానికి వారిలో ఒకరుగా, సాదారణ కార్యకర్తగా కృషి సాగిస్తున్నారు.ఆమె 'మార్క్సిజం' బాగా చదువుకున్నప్పటికీ తన రచనలపై కృత్రమంగాసిద్ధాంతాల్ని పులమలేదు. "పరాజయంతో సంఘర్షణ అంతంకాదని" ఎవరిదీ అడవి నవలలో ఆవిడ చెప్పిన సత్యం. దోపిడీ వ్యవస్థను కాపాడేవారు ఎవ్వరైనా వారితో రాజీపడకుండా ప్రజలు జీవితాన్నీ, సంఘర్షణనూ వాస్తవికంగా చిత్రించటానికే అంకిత మవటం మాత్రమే వారిని మహారచయిత్రిగా, పీడిత ప్రజల అంతరాత్మగా నిలబెట్టింది. ఆమె సాహితీ విజయం వెనుక గల అంతస్సారం యిదే.



**90ఏళ్ల నిండు** జీవితాన్ని గడిపి, క్రియాశీల జీవితాన్ని గడిపి, ఆదివాసీ ప్రజలకు అండగా నిలిచిన 'మారందాయి'. కొంతకాలంగా అనారోగ్యంతో, కొడుకు నబరుణ్ మరణం వలన, మనోవైకల్యంతో విండోస్ మీదనే శ్వాసిస్తున్న ఆమె బడుగు జీవులకు పెద్ద బలం. ఈ దేశ దళిత,ఆదివాసీ ప్రజల శక్తివంతమైన పోరాట వ్యక్తీకరణగా అభిమాన పాఠకులంతా గుర్తుపెట్టుకుంటారు. బెంగాలీ నాటకరంగాన్ని సాహిత్యాన్ని , భావజాలాన్ని ప్రభావితం చేసిన బిజోన్ భట్టాచార్య ఆమె సహచరుడు. బెంగాలీ సినిమా రంగానికి మార్గదర్శకత్వం వహించిన రుత్విక్ ఘటక్ అన్న కూతురు మహాశ్వేతాదేవి. ఆమె సాహిత్యంలో ఎగిసేనాటికి నక్సల్బరీ, శ్రీకాకుళంలమీదుగా కేరళలోని వైనాడు అడవులు నుంచి మళ్లీ తూర్పు లఖీంపూర్ ఖేరీ, ముషాహరీ, బీహార్,బెంగాల్‌లోని ఆదివాసీ ప్రాంతాలంతటా విప్లవ అగ్నిజ్వాలలు ఎగిసేవి. కేంద్ర సాహిత్య అకాడమీ 1997లో 'జ్ఞానపీఠం' అవార్డునివ్వటం ద్వారా తమ సంస్థ ప్రతిష్టను పెంచుకున్నారు. 1986లో 'పద్మశ్రీ' అవార్డులతో ఆమెను అంచనా వేయడం వట్టి గుడ్డితనమే అవుతుంది. పిడికెడు మెతుకుల కోసం, మూరెడు గోచి పాతకోసం,గుక్కెడు గంజికోసం, చిటికెడు ఊపిరికోసం, చిట్టెడు పావలా కూలి డబ్బులు కోసం, నాలుగక్షరాల చదువుకోసం, గుప్పెడు మనశ్శాంతికోసం, ఆఖరికి తమ వాళ్ల శవాన్ని దహనం చేయడంకోసం కూడా ప్రాణాలకు తెగించి,భీకరపోరాటం చేయాల్సిన అనివార్య పరిస్థితుల్లోకి దారుణంగీ జన జీవితాన్ని బలవంతంగా నెట్టేస్తున్న ఈ వ్యవస్థ నైసర్గికస్వరూపాన్ని నగ్నంగా నడిరోడ్డు మీద నిలబెడతాయి ఈమె రచనలు. నందిగ్రామ్,సింగూర్ పోరాటాలతో ఆమె పోరాట ఆచరణ విస్తరించింది. నందిగ్రామ్‌లో ముస్లిం రైతాంగం నిర్వాసితులవుతున్నప్పుడు వాళ్ల పక్షాన నిలబడి ఆమె లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వంతో ఆమె పోరాటం చేసింది. అడవులు విధ్వంసమవుతూ జంతువులు ఆహారాన్వేషణకు దూరదూరాలు ఆగ్రహంతో పయనించాల్సిరావడం, ఉప్పు వేటలో ఏనుగులు విజృంభించడం వీటి వెనుక ప్రకృతి సంపదపై, నైసర్గిక జీవితంపై పెట్టుబడి దౌష్ట్యాన్ని సృజనాత్మకంగా చిత్రిండం ఆమె రచనల్లోకనిపిస్తుంది. ఆమె మూర్తీభవించిన ఆదివాసీ వ్యక్తీకరణ. కలకత్తాలో నక్సల్బరీ పోరాటం ముప్పైఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించినపుడు ఆమె ఆ కాలపు తన రచనలు మళ్లీ సార్థకం అవుతున్న వాతావరణాని్ చూసి గర్వపడింది.

## సిమ్‌కార్డుల తనిఖీపై సుప్రీం ఆరా

**న్యూఢిల్లీ:** దేశ భద్రతకు ముప్పు రాకుండా సెల్‌ఫోన్ సిమ్‌కార్డులపై ఆరా తీయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. టెలికమ్యూనికేషన్ శాఖ (డీఓటీ),టెలికుం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్)లకు చీఫ్ జస్టిస్ టీఎస్ ఠాకూర్ ఆధ్వర్యంలో ధర్మాసనం ఆదేశించింది. ఎన్‌జీఓ సంస్థ లోక్‌నిధి ఫౌండేషన్ ఆరువారాల క్రితం పిటీషన్ దాఖలు చేయడంతో ఈ ఆదేశాలను జారీ చేశారు. 2014 ఆగస్టు7, టెలికంశాఖకు లేఖ రాస్తూ సమగ్రమైన పరిశీలన జరపకుండా మొబైల్ సిమ్‌కార్డులను అనుమతించడం ద్వారా దేశ భద్రతకు ముప్పువాటిల్లుతుందని వారు పేర్కొన్నారు. గుర్తింపుకార్డు, చిరునామాలు జారీ చేయాలన్నారు. దేశంలో పరిశీలన జరపని సిమ్‌లు 5.25 కోట్లు ఉన్నాయని (దేశజనాభాలో 5 శాతం) సంస్థ తెలిపింది.

## జాతీయస్థాయి నృత్య పోటీల్లో ప్రతిభ

**రాజధాని, (చెరుకుపల్లి , రేపల్లె) :** జూలై 21 నుంచి 24వతేదీ వరకు సిమ్లాలో ధారోహర్ అంతర్జాతీయ నృత్యోత్సవంలో చెరుకుపల్లికి చెందిన పెదపూడి నాగశ్రీ ప్రవల్లిక ప్రతిభ కనపరిచింది. జాతీయస్థాయి నృత్యపోటీల్లో సెమీ క్లాసికల్ విభాగంలో ప్రథమ బహుమతిని, మోహనతో కలిసి చేసిన కూచిపూడి జంట నృత్యంలో ద్వితీయ బహుమతిని గెలిచింది. జానపద నృత్య విభాగంలో ప్రవల్లికక తృతీయ బహుమతి వచ్చింది. ప్రవల్లిక బృందానికి ప్రత్యేక బహుమతి లభించింది. పోటీల్లో మొత్తం నాలుగు బహుమతులు పొందడంతో పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు పార్వతి, నాట్య గురువు కాజ వెంకట సుబ్రహ్మణ్యం, బాపట్ల డీఈవో ఎన్.రఘుకుమార్, ఎంఈవో పి.లాజర్, ఎంపీడీవో షేక్ సుభాని, వనజాచంద్ర విద్యాలయం డైరెక్టర్ కొవాలి మోహన, ప్రిన్సిపాల్ ఎవి కృష్ణారావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## ఐక్యరాజ్య సమితిలో రెహ్మాన్ సంగీత కచేరి



**ఐక్యరాజ్యసమితి :** ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ ఏఆర్ రెహ్మాన్ స్వాతంత్ర్యదినోత్సవం రోజైన ఆగస్టు 15న ఐక్యరాజ్యసమితిలో ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రీయ సంగీత కళాకారిణి ఎంఎస్ సుబ్బులక్ష్మికి శ్రద్ధాంజలి ఘటిస్తూ సర్వ ప్రతినిధి సభలో విభావరి నిర్వహిస్తారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి భారత రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్ ట్వీట్ చేశారు. ఐక్యరాజ్యసమితిలో సుబ్బులక్ష్మి కచేరీ నిర్వహించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రోహ్మాన్ విభావరి నిర్వహిస్తున్నారు.

## అనాథలకు ఉచిత భోజనం



**రాజధానిప్రతినిధి-తుళ్ళూరు:** మండలం కేంద్రమైన తుళ్ళూరు బాలఏసు కాలనీలో ఆనాథలకు, వృద్ధులకు భోజన వసతి అందించేందుకు దాతలు శ్రీ విజయ లక్ష్మీ వెల్ఫేర్ సంస్థ ముందుకు వచ్చింది.ఏ ఆదరణ లేని అనాథలకు కడుపు నింపడంతో పాటు అక్కును చేర్చుకునేందుకు శ్రీ విజయలక్ష్మీ వెల్‌ఫేర్ సంస్థ కృషి చేస్తోందని తుళ్ళూరు ఆర్‌సి.యమ్.చర్చ్ విచారణ గురువు ఫ్రాన్సిస్ తెలిపారు. అనాథలకు భోజన వసతి కల్పించిన అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవిత చరమాంకంలో ఉన్న వృద్ధులు, అనాథలను ఆదుకుంటున్న శ్రీ విజయలక్ష్మీ వెల్‌ఫేర్ సంస్థ నిర్వాహకులు అభినందనీయులని ఆయన అన్నారు. ఆనాథ, వృద్ధులకు ఉచితముగా రోజుకి 30 మందికి భోజనం సరఫరా చేస్తారని ఆయన పేర్కొన్నారు.

## మరో సిలికాన్ వ్యాలీగా రాష్ట్రం

**కృష్ణాపుష్కరాలకు రాష్ట్రపతిని ఆహ్వానించేందుకు రేపు ఢిల్లీకి**

**రాజధాని ప్రతినిధి-అమరావతి:** కృష్ణ పుష్కరాల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 12 అంశాలపై చర్చలు చేపడతామని, ఆ చర్చల ఫలితాల ఆధారంగా భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్‌ను మరో సిలికాన్ వ్యాలీగా మారుస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. ఈ నెల 12 నుంచి రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలు,వర్సిటీలతో చర్చజరుగుతందన్నారు. ఈ చర్చల్లోని అభిప్రాయాలను క్రోడీకరించి ఒక నివేదికను రూపొందింస్తారన్నారు. రాత్రి విజయవాడ తన క్యాంపు కార్యాలయంలో పుష్కర పనులపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పుష్కరాలు ప్రారంభమయ్యే 12వ తేదీ నుంచి 23 వరకూ విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో 12 అంశాలపై చర్చలు నిర్వహిస్తారన్నారు. చర్చలో అంశాల అమలు పర్యవేక్షణకు సొసైటీ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, స్టార్టప్‌లను ప్రోత్సహించి రాష్ట్రాన్ని మరో సిలికాన్ వ్యాలీగా మారుస్తామన్నారు. 12వ తేదీ ఉదయం శ్రీ జయేంద్ర సరస్వతి, శ్రీ విజయేంద్ర సరస్వతి కృష్ణా పుష్కరాలను ప్రారంభిస్తారని చెప్పారు.

# కేంద్రానికి భయపడను

- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- ప్రధాని నాపై ఎందుకు విచారణ జరిపిస్తారు?
- కేంద్రమంత్రి జైట్లీ ఫోన్ చేసి సమస్యలు పరిష్కరిస్తామన్నారు
- ఆ మాటే పార్లమెంట్‌లో చెప్పమని కోరా
- రాష్ట్రం రెండేళ్ల పసిబిడ్డ.. గొడవ పెట్టుకుంటే నష్టమే..



**రాజధాని ప్రతినిధి-అమరావతి:** "నాపై విచారణ జరిపిస్తారనే భయం తోనే ప్రత్యేక్ష హోదాపై కేద్రం ప్రభుత్వాన్ని గట్టిగా నితదీయడం లేదని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటున్నారు. ప్రధాని నాపై ఎందుకు విచారణ జరిపిస్తారు? నేను కేంద్ర ప్రభుత్వానికి భయపడడం లేదు. జీవితంలో నేను ఏ తప్పూ చేయలేదు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక హోదా కోసం వైఎస్ జగన్ కేంద్రాన్ని నిలదీయడం లేదని, తనను విమర్శిస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. ఆయనకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రత్యేక హోదా వస్తే అన్ని సమస్యలు పరిష్కారమైపోతాయని చెబుతూ మిగిలిన వాటి గురించి మాట్లాడడం లేదన్నారు. కానీ, తన ఆసక్తి అన్ని అంశాలపైనా ఉంటుందన్నారు. కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ కలిసి ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ప్రత్యేక హోదా, విభజన హామీలపై పార్లమెంట్‌లో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టిన కాంగ్రెస్ పార్టీ అర్ధంతరంగా చర్చను ముగించేలా ప్రవర్తించిందని చంద్రబాబు దుయ్యాబట్టారు. రెండు రోజులుగా దీనిపై పార్లమెంట్‌లో టీడీపీ పోరాడుతున్నా కాంగ్రెస్ సహకరించలేదన్నారు. మిత్రపక్షమైనా తాము కేంద్రాన్ని గట్టిగా అడుగుతున్నామని, నిర్దిష్టమైన హామీ వచ్చేవరకూ పోరాడతామని పేర్కొన్నారు. ఏపీ సమస్యల గురించి చర్చిస్తున్నామని, ఎంపీల ఆందోళనను అర్థం చేస్తుకున్నామని, ఏపీ సీఎంతో మాట్లాడానని పార్లమెంట్‌తో ఫ్లోర్ లీడర్ల సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ చెప్పారని తెలిపారు. ఇది జరిగే టప్పుడు మిగతా వాళ్లు అక్కడ ఎందుకు లేరని ప్రశ్నించారు. హోదా, విభజన హామీలపై టీడీపీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటామని స్పష్టం చేశారు.

**నేను సంతృప్తి చెందడం చూశారా?**

రాష్ట్రం రెండేళ్ల పసిబిడ్డ వంటిదని, ఎవరితో గొడవ పెట్టుకున్నా నష్టపోయేది మనమేనని, అందుకే సామరస్యంగా ముందుకు వెళు తున్నామని తెలిపారు. రెండేళ్లు జాగ్రత్తగా ఉండబట్టే కేంద్ర సాయం సరిగ్గా లేకపోయినా పెద్దసంక్షోభాన్ని నివారించానని, కేంద్రం ఉదారంగా డబ్బులిస్తే ఇంకా వెసులుబాటు ఉండేదని చెప్పారు. అరుణ్ జైట్లీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సి ఉందన్నారు. త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన ఫోన్ చేసి చెప్పారని, తనకు చెప్పిన ఈ మాటలను పార్లమెంట్‌లోనూ చెప్పాలని కోరానన్నారు. జైట్లీ మాట్లాడిన తర్వాత మీరు సంతృషి చెందారా? అని ప్రశ్నించగా... తాను ఏ విషయంలోనైనా సంతృప్తి చెందడం ఎప్పుడునా చూశారా? అని ఎదురు ప్రశ్నించారు. ఈ అంశంపైనే మీడియా మళ్లీ ప్రశ్నించడంతో వందసార్లు చెబుతున్నా విలేకరులు అదే దారిలో ఉంటున్నారని చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. విలేకరులు సెల్ఫ్ కంట్రోల్ చేసుకోవాలని సూచించారు. తనను రెచ్చగొట్టాలని ప్రయత్నించి తప్పు చేయొద్దంటూ హెచ్చరిక ధోరణిలో మాట్లాడారు.

# రైల్వే ఉద్యోగులకు డిజైనర్ దుస్తులు

**న్యూఢిల్లీ :** భారతీయ రైల్వేల సిబ్బంది ఇక దేశ సంస్కృతి ఉట్టిపడే యూనిఫాంతో కనిపించనున్నారు. ప్రముఖ ఫాష్యన్ డిజైనర్ రీతూబేరి ఇందుకోసం భారతీయ సంస్కృతీసంప్రదాయాలతో కూడిన నాలుగు విభిన్న రకాల దుస్తులను రైల్వేశాఖకు ఐదు రోజుల క్రితం సమర్పించింది. డ్రైవర్లు, గార్డులు, టీటీఈలు, కేటరింగ్, ఇతర కార్యాలయ సిబ్బంది ఐదు లక్షల మందికి ఈ కొత్త యూనిఫాంలో కనిపించనున్నారు. ఒక్కొక్కటి ఒక విభిన్నత కలిగి ఉండే ఈ యూనిఫాం ఎంపిక కోసం ఈప్రజా రవాణా సంస్థ త్వరలో ఫేస్‌బుక్, ట్విట్టర్‌లను ప్రారంభించనున్నది. వీటిని ఎంపిక చేయాలని రైల్వే తన వెబ్‌సైట్‌లో ప్రజలను కోరింది. రైల్వేశాఖకు చెందిన 13 లక్షల మంది ఉద్యోగుల్లో ఐదు లక్షల మందికి తొలి దశలో ఈ కొత్త యూనిఫాంను అందజేయనున్నారు.

రీతూబేరి మాట్లాడుతూ భారతీయ ఔనత్యాన్ని ప్రతిబింబించేలా ఈ యూనిఫాం ఉండబోతుందన్నారు. సంస్కృతి సంప్రదాయాలు, ఆధునిక భారతీయత ఈదుస్తుల్లో కనిపిస్తుందని, యూనిఫాం ఎంతో సౌకర్యవంతగా ఉంటుందని చెప్పారు. ప్రతి రోజూ సుమారు 2 కోట్ల మంది ప్రయాణీకులకు విశేష సేవలందిస్తున్న రైల్వే సిబ్బందికి ఈ యూనిఫాం తమకు గర్వకారణంగా నిలుస్తుందని ప్రాజెక్టులో పాల్గొంటున్న ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.తొలిదశలో, కార్యాలయ సిబ్బంది, గార్డులు, డ్రైవర్లు , క్యాటరింగ్ సిబ్బంది, స్టేషన్ మాస్టర్లు , లోకో ఫైలెట్ టికెట్లు , టికెట్ ఎగ్జామినర్‌లు, గ్యాంగ్ మేనర్‌లకు సుమారు 50 కోట్ల విలువైన యూనిఫాం అందజేస్తున్నారు. అలాగే వర్క్ షాపులు, ఉత్పత్తి యూనిట్లలలోని సిబ్బందికి కూడా అందజేస్తామన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ నూతన దుస్తులు సిద్ధమౌతాయని చెప్పారు.రీతూబేరి సమర్పించిన దుస్తులు రకాల్లో ఒకటి గిరిజన చిత్రాలతో కూడినది కాగా, మరొకటి భారత పురాతన నగదు, నాణేలతో ఉన్నది.మూడోది రాజుల కాలం నాటిది.నాల్గవది పోప్ ఆర్ట్‌కు సంబంధించినదిగా ఉన్నది.

# అంతర్జాతీయ ప్రమాణాలలో పరిశోధనలు సాగాలి

- డిజిటల్ క్యాంపస్ దిశగా తీర్చిదిద్దండి
- వర్సిటీలకు ర్యాంకింగ్‌లు అవసరం
- ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సుమిత దావ్రా



సుమిత దావ్రా

**రాజధాని,(విశాఖపట్నం) :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పరిశోధనలు జరగాలని ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ సుమిత దావ్రా అన్నారు. ఏయూ ఈసి మందిరంలో ఉన్నతాధికారులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా 15 అంశాలపై చర్చించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని డిజిటల్, స్మార్ట్ క్యాంపస్ లుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంద న్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాలకు ర్యాంకింగ్‌లు ఇవ్వడం ఎంతో అవసరమన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులు విలువైన పరిశోధన ప్రాజెక్టులను వర్సిటీకి అందించే దిశగా పనిచేయాలని సూచించారు. నాయకత్వం, పనిలో నాణ్యత, కలసి పనిచేసే తత్వాలను అభివృద్ధి చేయాలన్నారు. అందరికీ బాధ్యతలు పంచుతూ సమష్టిగా పని చేయాలన్నారు. ఏయూ అనుసరిస్తున్న విధానాలను రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యా లయాలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏయూ ర్యాంకులు సాధించిన అంశాలలను నాలెడ్జ్ మిషన్ వెబ్‌సైట్‌లో ఉంచాలన్నారు. వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో పారిశ్రామిక వేత్తలను సభ్యులుగా చేస్తున్నా మన్నారు. వీరి ఆలోచనలను స్వీకరించి పరిశ్రమల అవసరాలు తీర్చే దిశగా సిలబస్‌లు తయారు చేస్తున్నా మన్నారు. పేటెంట్‌లు సాధించడ, పరిశోధన ప్రాజెక్టులు పొందే దిశగా అధ్యాపకులు చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. ఆచార్య వి. వల్లీ కుమారి స్టూడెంట్ డేటాబేస్ నిర్వహణ,త ఇన్నోవేషన్, ఈ లెర్నింగ్ అంశాలు వివరించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎన్ అవధాని స్మార్ట్ క్యాంపస్, వాటర్ హార్వెస్టింలను వివరించారు. అకడమిక్ డీన్ మూక్స్ నిర్వహణపై ఆచార్య కె.శ్రీనివాసరావు ఇర్సిటీ పరిశోధనలు తీరును తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఇ.ఏ నారాయణ, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు, ప్రిన్సి పాల్స్ సి.వి.రామన్, డి.సూర్యప్రకా శరావు, గౌరీశంకర్, కె.గాయత్రీదేవి, సిహెచ్ రత్నం, పాలక మండలి సభ్యుడు ఎం.ప్రసాదరావు, రంగనాథం, ఎన్.ఎం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో అవినీతి నిరోధక సూచీ

**దేశంలో ఇక్కడే మొదటి సారి**

**(తిరువనంతపురం) :** అవినీతి సున్నా శాతానికి తీసుకురావాలన్న ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ విధానంలో భాగంగా కేరళలో త్వరలో యాంటీ కరెప్షన్ ఇండెక్స్‌ని ప్రారంభించనున్నారు. ఈ విధమైన ఇండెక్స్ ఏర్పాటు చైయటం దేశంలో ఇదే మొదటిసారి. రాష్ట్రంలో అవినీతి స్థాయిని కొద్ది నెలల్లోనే జీలో శాతానికి తీసుకువెళేకలందుకు చర్యలు తీసుకునేందుకు కేరళ విచిలెన్స్ అండ్ యాంటీ కరెప్షన్ బ్యూరో (వీఏసీబీ) ఈ కార్యక్రయాన్ని అమలు చేయనున్నది. కేరళ యాంటీ కరెప్షన్ ఇండెక్స్( కేఏఐ) పేరుతో ప్రారంభిస్తున్న ఈ ఇండెక్స్ ప్రధానంలక్ష్యం సమాజం అన్ని రంగాలలో వేళ్లూనుకుని పొయిన అవినీతిని రూపుమాపటమే. రోజువారి జీవనంలో సాధారణంగా మారిన అవినీతిని ఎదుర్కోనే సామర్థ్యాన్ని కల్పించేందుకు ప్రజలలో సాధికారిత కల్పించటమే ప్రధాన లక్ష్యంగా ఈ ఏజెన్సీ ఇప్పటికే అనేక మొబైల్ అప్లికేషన్లను రూపొందించింది. వీఏసీబీ డైరెక్టర్, డీజీపీ జాకబ్ థామస్ ఈ ఇండెక్స్ గురించి వివరిస్తు, అవినీతిని రూపుమాపేందుకు పటిష్టమంతమైన నిలకడైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయటమే ప్రధాన లక్ష్యమని చెప్పారు. సామాన్య ప్రజలలో చైతన్యం తీసుకురావటం, సాధికారత వల్లే ఇది సాధ్యమవుతుందని అన్నారు.కేరళ యాంటీ కరెప్షన్ ఇండెక్స్‌ను అమలుచేసేక్రమంలో మేము ఉన్నారు. 20-25 సాధారణ, మిశ్రమ సూచికలు లేదా పరిమితులు ఈగ్రూప్‌లు కలిగి ఉంటాయి. సాధారణ జీవనంలో ప్రజలు అవినీతిగా భావించింది లేదా చూసింది లేదా విన్నది తెలపటం ద్వారా ఈ అవినీతి నిర్మూలనకు దోహదపడతారు అని పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతు, థామస్ చెప్పారు. దీని నెలవారీ అమలుతీరును పరిశీలించేందుకు ప్రాథమిక పరీక్ష దశ తరువాత ఆధునిక సామాజిక మీడియా సాంకేతిక పరిజ్ఞాన్ని వినియెగిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అవినీతి సున్నా శాతానిక తీసుకురావటం తమ ప్రధాన లక్ష్యంగా కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. కొత్త శాసనసభ మొదటి సమావేశాల వివరిస్తూ అవినీతి పూర్తిస్థాయిలో అమలుచేసే తుదముట్టించేందుకు క్రియాశీలక విధానాన్ని తీసుకువస్తాం. అది చెప్పారని థామస్ గుర్తుచేశారు. ఈ ఇండెక్స్ ద్వారా సెప్టెంబరు-అక్టోబరులో ప్రభుత్వ స్థాయిలో అవినీతి ఏమేరకు ఉన్నది అనే విషయాన్ని మేము అంచనా వేయగలమన్న ఆశాభావంతో ఉన్నాం అని చెప్పారు.


## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎన్. రామోహనరావు : 8801933160, మందడం.

**దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్ & జిరాక్స్ తీయబడును**
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

**ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్**
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

**వివాహ బంధం**
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేఖ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

**REALESTATE**

అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

**రేమండ్ టైలర్స్**
మెయిన్ బజారు, తుళ్ళూరు

**చంద్రిక ట్రేడర్స్**
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

**కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్**
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 90324 50197

## 12 రాశుల ఫలితాలు ఆగస్టు 7 - 13

**మేషరాశి :** 07 నుండి 13 సం॥రాల వయస్సు వారికి ఆర్థిక ప్రతి విషయం కుటుంబంలో అందరు అభివృద్ధికి కష్టపడుదురు గృహ అలంకరణ, వస్తువులకు సంతానం అభివృద్ధి కొరకు ధనము ఖర్చు చేస్తారు. చేసిన వృత్తి ఉద్యోగంఅందు గుర్తింపు లేకుండుట అంతర్గిత: సంతృప్తితో జీవించుట స్త్రీలు సహకారం వల్ల కుటుంబ అభివృద్ధి ఉండును. ఆర్థికపరంగా బంధుమిత్రుల వల్ల ఆటంకాలు చికాకులు ఉంటాయి.

**వృషభరాశి :** 14 నుండి20 సం॥ల వయస్సు వారికి గృహ అలంకరణ ఖర్చులు వివాహాది శుభకార్యాలు నెరవేరును కుటుంబ వృద్ధికి స్త్రీ/ భార్య సహకారం లభించును. మొండితనం పట్టుదలతో సర్వకార్యాలు జయింస్తారు. అదృష్టం లాటరీ యోగంలా జీవితం గమ్యం సాగిపోతుంది. సంతానం అభివృద్ధి బాగుంటుంది వృత్తి ఉద్యోగములందు శుభకరంగా ఉంటుంది.

**మిధునరాశి :** 21 నుంచి 26సం॥ల వయస్సు వారికి ప్రేమ వివాహాది శుభకార్యాలు సంతానం సౌభాగ్యం దైర్యసాహసంగా జీవితగమ్యం సాగిపోతుంది.ఆర్థిక పరిస్థితులు కావలసినంత వరకు లభిస్తుంది. తండ్రి అరోగ్యం విషయం జాగ్రత్తలు ఖర్చులు ఉంటాయి. చేయు పూజా ఫలితాలు ఫలిస్తాయి.

**కర్కాటక రాశి:** 27 నుండి 32 సం॥ల వయస్సు వారికి పబ్లిక్ రిలేషన్ సర్వ సుఖ సౌఖ్యాలు గృహ అలంకరణ లక్సరీ మెయిన్‌టెన్స్ స్త్రీలు/ భార్య/ పిల్లలు అందరి వల్ల లాభాలు దినదినాభివృద్ధి ఉంటుంది.వివాహాది శుభకార్యాలు నెరవేరుతాయి. ఆర్థిక పరంగా కొంత బలహీనంఅప్పులు, ఋణాలు తీర్చుకోనుట స్త్రీలు,భార్య సహకారం అంతర్గత:గా ఉపయోగపడుతారు. కుటుంబ శ్రేయస్సుకు అందరి సహకారం ఉంటుంది.

**సింహరాశి:** 33 నుండి 39 సం॥లవయస్సు వారికి సర్వ సుఖసౌఖ్యాలు అన్ని సౌకర్యాలు అనుభవించటానికి అన్ని ఉన్న శారీరక బలహీనం వల్ల అనుభవించలేకపోతారు.నిస్తారణత మొండిగా జీవించుట అందరి సహకారం లభించుట తల్లి, తండ్రుల ఆరోగ్యం జాగ్రత్తలు పాటించుట సన్యాసంలో రాజయోగం అన్నట్లు జీవితం గడిచిపోవుట అంతర్గత: కిడ్నీస్, జీర్ణ కోశ సంబంధ వ్యాధులతో భాదపడుతారు.

**కన్యరాశి:** 40 నుండి 45సం॥ల వయస్సు వారికి జీవనపోరాటం అధికం సర్వ విషయాలలో శారీరక మానసికంగా బలహీనంగా అగును. ప్రతి విషయంలో ఆర్థికంగా జీవిత అనుభవాలు ఉంటాయి. పోయింది దక్కుతుంది. వివాహాది శుభకార్యాలు నెరవేరుతాయి. పబ్లిక్ రిలేషన్ వల్ల దినదినాభివృద్ధి ఉంటుంది. కొద్దిపాటి లోపంతో సంసారసౌఖ్యం బాగుంటుంది. స్త్రీలకు ఆర్థికపరంగా అంతర్గిత: అసంతృప్తి.

**తులారాశి :** 46 నుండి 52 సం॥ల వయస్సు వారికి వివాహాది శుభకార్యములు అనుకోకుండా నెరవేరుతాయి.స్త్రీలు, భార్య వల్ల లాభాలు. దక్కించుకోనుట సర్వత్రా వృత్తి ఉద్యోగ అభివృద్ధి పబ్లిక్ రిలేషన్ బాగుంటుంది. సంతాన విషయాలలో చికాకులు ప్రేమ సంబంధాలు వివాహాదిశుభకార్యాలు అప్త అవమాన భంగములు ఉంటాయి. ఆందోళనలు ఉంటాయి.

**వృశ్చికరాశి :** 53 నుండి 59 సం॥ల వయస్సు వారికి కుటుంబ పరంగా ప్రతి విషయంలో తండ్రి ఆస్తిపాస్తులు, అన్న దమ్ములు పబ్లిక్ రిలేషన్ వృత్తి ఉద్యోగములందు చికాకులు ఆందోళనలు ఉంటాయి. స్త్రీలు భార్య యోగా అదృష్టం వల్ల అంతా శుభము కలుగును. అందరి సహకారం లభించును. వివాహాది శుభకార్యాలు నెరవేరును అంతర్గత: సంతృప్తి వ్యక్తం చేసుకొనుదురు.

**ధనస్సురాశి :** 60 నుండి 65 సం॥ ల వయస్సు వారికి వివాహాది శుభకార్యాలు అంతర్గత: ప్రేమ సంబంధాలు చికాకులతో నెరవేరును. ప్రతి విషయం అడిగి తెలిసికొని వ్యవహారాలు జయం చేసుకొంటారు. కొన్ని సందర్భములలో శత్రువుల వల్ల కూడా లాభాలు పొందుతారు. ఏది ఏమి అయినను జయించుట జరుగుతుంది.

**మకరరాశి :** 60 నుండి 72 సం॥ల వయస్సు వారికి ఆందోళన, ఆతురత, తొందరపాటుతో మాటలు వాక్‌చాతుర్యం ఉంటుంది. అనారోగ్యం అంతర్గత: బహిర్గత: బలహీనం శత్రువులు అప్పులు,ఋణాలు బాకీలు బందుమిత్రులు అందరు పీడించినట్లు ఉంటుంది. అన్నీ అందరి వల్ల వ్యతిరేకతలు ఉంటాయి. సర్వం కోల్పొవుట పూర్తి స్థాయిలో జీవితం నిస్తారణత చివరకు రహస్యం గుట్టుగా కన్పించకుండా ప్రయత్నించుట జీవితం విచిత్ర విన్యాసాలు అనేక అనుభవాలు తాతతండ్రులు గుర్తుకొచ్చుట, గడిచిన కాలం 100 సం॥ క్రితం సంగతులు తలపులు వచ్చుట భవిష్యత్ మీద భయం కలుగును. అనేక ఆలోచనలతో సతమతం అగును.భార్య, స్త్రీల సహకారం వల్ల కొంత ఓదార్పులు లభించును దైర్యంగా ముందుకు సాగును.

**కుంభరాశి:** 73 నుండి 78 సం॥ ల వయస్సువారికి అన్నీ టెంక్షన్స్ అప్త అవమానభంగములు సంసార సౌఖ్యలోపం వాక్‌ధనలోపం ఎంత కష్టపడ్డ చేయు వృత్తి ఉద్యోగాలందు కర్త, కర్మ, క్రియలందు గుర్తింపు లేకుండుట సన్యాస యోగంలో రాజు/రాణి యోగం దైవభక్తి శాంతి క్రియలు నవగ్రహ ఆరాధనలు ప్రతి రాశివారు చేయుట వల్ల జీవితంలో కొంత ప్రశాంత లభిస్తుంది. ఓం శాంతి: శాంతి: శాంతి:

**మీనరాశి :** 0 నుండి 6 సం॥ ల వయస్సు వారికి వివాహాది శుభకార్యాలు నెరవేరుతాయా లేదా అనుమానం అప్త అవమానభంగాలు అనేక మానసిక టెంక్షన్స్ నరకప్రాయమైన జీవితం అని తలంపు అన్ని ఉన్నాయి. ఏమి లేవు తల్లి, తండ్రుల చికాకుల ప్రతి కష్టం గుర్తింపు లేకుండుట బంధుమిత్రులు ఆటంకాలు కలిగించుట జీవితంలో అనేక అనుభవాలు చోటు చేసుకుంటాయి. మొత్తం మీద అన్నిరకాల శుభదర్శ దైవక్రియలు కార్యక్రమాలు నెరవేరుతాయి. అంతా శుభము అవుతుంది. స్త్రీలకు అంతర్గత: అసంతృప్తి వ్యక్తం అవుతుంది.

# ఆరోగ్యం

# ఏది తింటే హాయిగా ఉంటాము?


డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

ప్రతి మనిషి 24 గంటలూ హాయిగా ఉండాలని కోరుకుంటాడు. కొందరు మాత్రమే ఎప్పుడూ ఆ హాయిని అనుభవిస్తూ జీవితాన్ని సార్థకం చేసుకుంటారు. ఎక్కువ మంది మాత్రం ఆ హాయి ఎక్కడో ఉంటుందన్నట్లు ప్రయత్నిస్తూ ఉంటారు. ఆ హాయి మనలోనే, ఉంటుదనే అనుభవాన్ని పొందలేక పోతున్నారు. ఆ హాయి మనం పొందాలంటే ఒక విషయం అర్థం కావాలి. మనం వేరు మన శరీరం వేరు. మనము ఈ శరీరమనే వాహనంలో కూర్చొని జీవితమనే ప్రయాణాన్ని సాగిస్తున్నాము. ఎన్నో సదుపాయాలున్న కారును ఎక్కువ డబ్బు పెట్టి మనం కొనుక్కున్నప్పటికీ ఆ కారులో కారుకు పాడు చేయదు. ఉదా॥కు పండ్లు, పచ్చికూరగాయలు ఇలాంటివి తింటే మనం తిన్న తరువాత కూడా హాయిగా ఉంటాము. శరీరము ప్రశాంతంగా తేలిగ్గా ఉంటుంది. అటువంటి ఆహారాన్ని జీర్ణం చేయడానికి మన పొట్ట తయారు చేయబడింది. కాబట్టి అది తినడం వల్ల పొట్ట హాయిని కోల్పోదు. పొట్ట హాయిగా ఉంటే, శరీరం హాయిగా ఉటంటుంది. శరీరం హాయిగా ఉంటే మనం హాయిగా ఉంటాము. శరీరంలో ఏ భాగానికి ఇబ్బంది వచ్చినా, అది మొత్తం శరీరాన్ని ఆటంక పరుస్తుంది. కుటుంబంలో ఏ ఒక్కరికి గాయమైనా, అది మొత్తం కుటుంబాన్నంతటినీ బాధిస్తుంది. కారులో ఏ చిన్న నట్టు ఊడిపోయినా ఆకలి ద్వారా శరీరం తెలియజేస్తుంది. అదే మనం పండ్లతో, పచ్చి కూరగాయలతో నింపినంత నిండుగా పొట్టను ఇడ్లీ, దోశెలు, పూరీలతో నింపితే పొట్ట వాటిని రుబ్బలేక మొర్రో అంటూ, ఏనాడు చేసిన ఖర్మమో అని బాధపడుతూ గతిలేక జీర్ణం చేస్తుంది. పొట్ట సౌకర్యం ఎప్పుడు పోతుందో అప్పుడే మన హాయి ఎగిరిపోతుంది. ఆ టిఫిన్ తినకముందు ఉన్నంత హాయిగా, బద్ధకంగా ఎందుకు తిన్నామో అన్నట్లుగా ఉంటుంది. అవి నాలుకను మెప్పించడానికి తప్ప ఇంకెందుకూ పనికిరావు. ఆ టిఫిన్ జీర్ణం కావడానికీ 4, 5 గంటలు పడుతుంది. కణాలు పూర్తిగా ఆ టిఫిన్ సారాన్ని మాత్రం సుఖాన్నివ్వలేదు కదా? ఆ సదుపాయాలు, సుఖాలన్నీ ఆ కారులో ఎక్కి ప్రయాణిచేవారికి మాత్రమే గదా! ఆ కారుకు రిపేర్లు వచ్చినా, కారుకేమి నొప్పిగానీ, ఇబ్బంది గానీ ఉండదు. ఆ ఇబ్బంది అంతా కారులో ఉన్నవారికే చెందుతుంది. అలాగే, ఈ శరీరమనే వాహనం సరిగా పనిచేసింనంత కాలం లోపలున్న మనకు ఎప్పుడూ హాయిగా ఉంటుంది. శరీరానికి ఏదైనా అసౌకర్యం కలిగినప్పుడు హాయిని లోపలున్న మనకు అందివ్వడానికి బదులుగా అసౌకర్యాన్ని అందిస్తుంది. శరీరానికి మనం అందించిన దాన్ని బట్టి. శరీరం మనకు ప్రతిఫలాన్నిస్తుంది. శరీరానికి కావలసినది మనం తింటే, అప్పుడు శరీరం మనకు మన హాయిని అది మొత్తం కారుని ఆటంకపరుస్తుంది. ఈ శరీరములోని ప్రతి అవయవము, ప్రతి కణము తయారైనది కేవలం ప్రకృతిసిద్ధమైన ఆహారాన్ని తినడానికి మాత్రమే. శరీరం కోరుకునే ఆ ఆహారాన్ని మనం తింటే 1,2 గంటల్లోనే అరిగించి, వెంటనే దాని సారాన్ని అన్ని కణాలకు పంపుకుంటుంది. కణాలు వాటికి కావలసింది వచ్చేసరికి, ఎగిరి గంలేసి మరీ ఆనందంతో ఆ సారాన్ని ఆస్వాదించి, మళ్ళీ కావాలని వెంటనే అడుగుతాయి. అందుచేతనే ప్రకృతి సిద్ధమైన ఆహారంతింటే 2 గంటల్లోనే మరలా ఆకలి విపరీతంగా వేస్తుంది. ఆ ఆకలే అసలైనహాయి. ఇంతకు ముందు నీవు తిన్నదాని పని అయిపోయింది, మరలా నాకు కావాలి అని, స్వీకరించడానికి ఇంకా ఎక్కువ టైము పడుతుంది. అందువల్లే అవి తిన్నాక ఆకలి చచ్చిపోతుంది. ఆకలవ్వాలంటే చాలా టైము పడుతుంది. ప్రకృతికి విరుద్ధంగా ఉడికిన ఆహారంతింటే మన హాయి పోతుందనే మన పెద్దలు, కొన్ని మంచి రోజులలో, శుభకార్యాలలో, పండుగలప్పుడు వండిన ఆహారం తినకూడదనే నియమాన్ని పెట్టారు. కనీసం ఆ రోజులలోనైనా హాయిగా ఉంటామని పొట్టకు సుఖాన్నిచ్చే కొబ్బరినీళ్ళు, పళ్లరసాలు, పళ్ళు మొ॥నవి ఆ సందర్భలలో వాడుకోమని సలహా ఇచ్చారు. అందుచేతనే, మనకు నచ్చిన జన్మ సార్థకం కావాలంటే, మనం ఎప్పుడూ హాయిగా ఉండాలంటే ఒకటే నియమం. మన శరీరం దేన్ని తినడానికి పుట్టిందో దాన్నే మనం తింటే, శరీరంలోని ప్రతి కణం, ప్రతి అవయవం వాటి డ్యూటీని అవి చేస్తాయి. ఎవరి డ్యూటీని వారు చేస్తే ఇబ్బందులనేవి ఎందుకొస్తాయి. అంతా హాయే. ఇక 24 గంటలూ ప్రశాంతతే.

# 'ఆన్‌లైన్'దోపిడీ!

- ఆన్‌లైన్ సిబ్బందికి కాసులు కురిపిస్తున్న భవన నిర్మాణ అనుమతులు
- నిబంధనలు అంగీకరించుకున్నా కుప్పలు తెప్పలుగా అనుమతులు మంజూరు
- గతంలో అధికారులు అనుమతులు నిరాకరించిన వాటికి కూడా గ్రీన్ సిగ్నల్
- ఆన్‌లైన్‌లో అనుమతులిచ్చిన భవనాలను నేటి నుంచి పరిశీలించనున్న రెన్యూ టీమ్

**రాజధాని ప్రతినిధి ,(గుంటూరు) :** మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో ఆన్‌లైన్ ద్వారా భవన నిర్మాణ అనుమతులు పొందే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. ఈ విధనం ప్రజలకు ఇబ్బందిగా మారింది. ఎప్పుడు సర్వర్ ఉంటుందో ఎప్పుడు ఉండదో తెలియని పరిస్థితి. దీనికితోడు ఆన్‌లైన్‌లో అనుమతులు పొందాలంటే ముడుపులు చెల్లించాల్సిందే. కొంతమంది లైసెన్స్‌డ్ ఇంజినీర్లు,ఆన్‌లైన్ విభాగంలో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్లు, ఏసీపీస్థాయి ఉన్నతాధికారి కుమ్మక్కై ఒక్కొక్కభవనం అనుమతికి వేలల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. గతంలో అనుమతులు నిరాకరించిన భవనాలకు సైతం ఆన్‌లైన్‌లో అనుమతులు మంజూరు చేసేస్తున్నారు. ఇలాంటివి డివిజన్‌కు పదికి తక్కువ కాకుండా ఉన్నాయన్న ఆరోపణలు వెల్లుత్తుతున్నాయి. ఇందులో భారీగా డబ్బు చేతులు మారిందన్న ఆరోపణలు గుప్పుమన్నాయి.

**క్షేత్రస్థాయి తనిఖీలు..**

భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలంటే క్షేత్రస్థాయి తనిఖీలు చేయాల్సి ఉంటుంది. అపార్టుమెంటు నిర్మించాలంటే 30 అడుగుల రోడ్డు ఉందా.. లేక ఇతర ఏమైనా సమస్యలు ఉన్నాయ అన్నది పరిశీలించాల్సి ఉంది. అయితే ఆన్‌లైన్‌లో కేవలం పేపరు మీద జీవో ప్రకారం ఇవన్ని ఉన్నట్లు చాపిస్తే సరిపోతుంది. దీంతో సిబ్బంది డబ్బు తీసుకొని ఆన్‌లైన్‌లోనే అనుమతుల ఇచ్చేస్తున్నారు.అలాగే ఏసీపీ స్థాయి ఉన్నతాధికారికి నోడల్ బాధ్యతలు అప్పగించారు. అంటే ఆన్‌లైన్ విధానం ఎలా ఉంది అన్నది మాత్రమే పర్యవేక్షించాల్సి ఉంటుంది.అయితే నగరంలోని ఏప్రాంతం నుంచిఆన్‌లైన్‌లో దరఖాస్తు వచ్చినా సదరు ప్రాంతానికి సంబంధించిన బిల్డింగ్ ఇన్‌స్పెక్టరుకు పంపకుండా అన్ని తానై అనుమతులు మంజూరు చేసేస్తున్నారు. ఇందులో కంప్యూటర్ ఆపరేటర్లు,లైసెన్స్‌డ్ ఇంజినీర్లు భవన నిర్మాణ దరఖాస్తుదారుల నుంచి వేలల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు.

**తన పరిధి కాకపోయినా..**

అనధికార నిర్మాణాలను అడ్డుకోవాల్సిన బిల్డింగ్ ఇన్‌స్పెక్టరు ఏటీ అగ్రహారంలో అనధికారికంగా భవనాన్ని నిర్మించారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం బీపీఎస్ ప్రవేశపెట్టడంతో ఆపథకం కింద ఆ నిర్మాణాన్ని సక్రమం చేసుకొనేందుకు దరఖాస్తు చేసుకున్నారు. ఇంత వరకు బాగానేఉన్నా ఏటీ అగ్రహారం తన పరిధిలోకి రాకపొయినా తనంతట తానే స్వయంగా బీపీఎస్ నిర్ధారించుకొని డబ్బుచెల్లించారు. వాస్తవంగా ఇక్కడ లక్షల్లో నగరపాలక సంస్థ ఖజానాకు గండికొట్టారు.ఇది నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగంలో సంచనలం రేపుతోంది.

**దరఖాస్తులను తనిఖీ చేయనున్న రెన్యూ టీమ్**

దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగిన చందంగా ఎప్పుడో ఆన్‌లైన్‌లో అనుమతులు ఇచ్చిన భవనాలను తనిఖీ చేసేందుకు ప్రత్యేక రెన్యూ టీం నుంచి నగరంలో పర్యటించనుంది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో పెద్దపెద్ద భవనాలు,అపార్టుమెంట్లు సైతం నిర్మించారు. ఇప్పుడు అధికారులు అనుమతులు సక్రమంగా లేకుంటే కూల్చివేస్తామని ప్రకటించగం విడ్డూరంగా ఉంది. అసలు నిబంధనలకు విరుద్దంగా ఉంటే అనుమతులు ఎందుకు ఇచ్చారో చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉంది. డైరెక్టర్ అఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రఘు నేతృత్వంలో రెస్కూ ్యటీమ్ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారని చెబుతున్నారు. అయితే అంతకంటే ముందు ఇంటి దొంగలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## తాడికొండలో వ్యవసాయ పనులు ముమ్మరం


తాడికొండలో సాగవుతున్న పత్తి పంట

**రాజధాని, ప్రతినిధి - తాడికొండ :** తాడికొండ మండలంలో వ్యవసాయ పనులు ముమ్మరమయ్యాయి.కొద్ది రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు కురవడంతో రైతులు పంటల సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టారు.మొక్కలు ఎదుగుతున్న దశలో ఉండడంతో పొలాల్లో కలుపు తీయించడం, పురుగుల ఉధృతి పెరగక ఉండేందుకు అవసరమైన క్రిమి సంహారక మందులను వినియోగిస్తున్నారు.మండలంలో 41,200 ఎకరాలలో వివిధ పంటలు సాగవుతున్నాయి.గత ఏడాది అత్యధికంగా 10 వేల ఎకరాలలో పత్తిపంట సాగు కాగా, ఈ ఏడాది సుమారు 7,000 ఎకరాలకు పరిమితమైంది. ఆశించిన మేర దిగుబడులు రాకపోవడం, ధరలు తగ్గుదల ఈ ఏడాది పత్తి పంట సాగుపై ప్రభావం చూపిందని రైతులు అభిప్రాయ పడుతున్నారు.మండల పరిధిలో నాలుగు వేల ఎకరాలలో మినుము సాగు అవుతుండగా కేవలం తాడికొండలోనే సుమారు 2,500 ఎకరాలలో మినుము పండిస్తున్నారు.గత ఏడాది మినుము పంట ప్రారంభ దశలోనే పల్లాకు తెగులు సోకడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది ఇప్పటివరకు పల్లాకు తెగులు ఊసు లేకపోవడంతో రైతులు పంట దిగుబడిపై ఆశలు పెట్టుకున్నారు.గత ఏడాది మాదిరిగానే ఈ పర్యాయం కూడా అధిక ధరలు లభ్యమవుతాయని భావిస్తున్నారు.పత్తి, మినుముతో పాటు మిర్చి, జూట్ పంట అత్యధికంగా సాగవుతాయని రైతులు చెబుతున్నారు.

## 20వేల అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు

**ఒక్కో భవనానికి రూ.7.50 లక్షల కేటాయింపు**

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** రాష్ట్రంలోని 20వేల అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. వీటికి సరిగా, ఆర్‌ఐడీఎఫ్ నుంచి నిధులను కేటాయించారు. ఒక్కో భవనానికి రూ.7.50 లక్షలు ఖర్చు చేయనున్నట్లు వెల్లండించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అసంపుర్తిగా వున్న 2717 అంగన్‌వాడీ భవనాల నిర్మాణాన్ని మరో రెండు మాసాల్లో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. వీటిని పూర్తిచేయాలంటే రూ.90 కోట్లు అవసరమవుతాయని అధిరాకులు వివరించగా వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి నిధుల సీఎం తక్షణమే కేటాయింపులు చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే అంగన్‌వాడీ సహాయకుల పోస్టులను కూడా భర్తీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏకోపాధ్యాయ పాఠశాలలను అంగన్‌వాడీ కేంద్రలుగా మార్చుతున్నందున వాటిని శాశ్వతంగా వాటికి కేటాయించాలన్నారు. జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాల జారీలో గ్రామ కార్యదర్శి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్లను జవాబుదారీగా చేయాలని ఆదేశించారు. టేక్‌హోమ్ రేషన్, అన్న అమృత హస్తం, మధ్యాహ్న భోజనం, గోరుముద్దలు, గిరి గోరుముద్దలు వంటి కార్యక్రమాల ద్వారా అమలు చేస్తున్న అనుబంధ పోషకాహార అందజేతకు సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో సమాచారం వుంచాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలలకు సరఫరా చేసే పాలను టెట్రా ప్యాక్ రూపంలో చౌకధరల దుకాణాల ద్వారా సంబంధిత డెయిరీ సంస్థలతో మాట్లాడాలని, కోడిగుడ్లపై ఎన్ఈసీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సూచించారు. అలాగే పౌష్టకాహార లోపం నివారణకు సంబంధించి లక్ష్యాలుగా పెట్టుకున్న 17 అంశాలపై త్వరలో ప్రచార ఉద్యమాన్ని చేపట్టాలని చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి పీతల సుజాత, ముఖ్యకార్యదర్శి డాక్టర్ పూనం మాలకొండయ్య, ఐటీ కార్యదర్శి ప్రద్యుమ్న, కమిషనర్ జయలక్ష్మీ, ప్రత్యేక కమిషనర్ చక్రవర్తి, డైరెక్టర్ శారదాదేవి పాల్గొన్నారు.

## పుష్కర యాత్రికుల కోసం యారో రూట్ మ్యాప్‌లు

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** పుష్కర యాత్రికులకు సులువుగా విజయవాడ పరిసర ప్రాంతాల్లో రూట్‌మ్యాప్‌లు ఏర్పాటు చేశారు. యాత్రికులకు అసౌకర్యం కలగకుండా ప్రధాన కూడళ్లలో విద్యుత్‌ద్దీపాల్ని చేపట్టారు. నగరంలో రహదారులకు మరమ్మతులు, కొన్ని రహదారుల్ని విస్తరించారు. విజయవాడ ప్రధాని జంక్షన్ల వద్ద ఏర్పాటు చేసిన రూట్ మ్యాప్‌లతో పుష్కరాలకు వచ్చేయాత్రికులు ఎటు వెళ్లాలో సూచిస్తుంది. నగరంలో వివిధ రహదారుల్ని కలిపే చోట మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన మ్యాప్‌లతో ఎటు వెళ్తారన్న దిశగా ఏర్పాటు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారి కోసం ఇవి ఎంతో ఉపయోగపడతాయి.

**ఏలూరు నుంచి వచ్చే యాత్రికులకు :** ఏలూరు నుంచి వచ్చే రామవరప్పాడు రింగ్ వద్ద రూట్ మ్యాప్‌తో బోర్డుల్ని ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి ఆ రూట్ మ్యాప్‌లో కలిపించే దిశగా 'యారో' మార్కు ద్వారా నగరంలోకి ఎటు కావాకంటే ఆటు యాత్రికులు చేరుయ్యేలా పొందుపరిచారు.త అదే రూటులో వచ్చే వారికి ప్రభుత్వాస్పత్రి జంక్షన్ వద్ద, రమేష్ ఆస్పత్రి జంక్షన్, అక్కడ నుంచి బెంజిసర్కిల్ వరకూ మ్యాప్‌ను ఉంచారు.

**మచిలీపట్నం నేషనల్ హైవే నుంచి..** మచిలీపట్నం నుంచి నేషనల్ హైవే 65 నుంచి వచ్చే యాత్రికుల కోసం తెలిపేలా సిటీ జంక్షన్లలో వాటిల్ని ఏర్పాటు చేశారు. గుంటూరు నుంచి వచ్చే యాత్రికులు వారధి దగ్గరకు రాగానే కనిపించేలా వాటిని నిర్మించారు. ప్రకాశం బ్యారేజ్ వద్ధకు రాగానూ, నగర ప్రవేశల పరిస్థితి అర్థమయ్యేలా మ్యాప్‌లో సంక్షిప్తంగా పొందుపర్చారు.

**హైదరాబాద్ నేషనల్ హైవే నుంచి..** హైదరాబాద్ నుంచి నేషనల్ హైవే 65 నుంచి వచ్చే వారికి ఇబ్రహీంపట్నం జంక్షన్ వద్ద రూట్ మ్యాప్ ఏర్పాటు చేశారు. జంక్షన్లలోనూ ఎటువెళ్లాలనే దిశగా వాటిని పొందుపర్చారు. వాటి ఆధారంగా ఘాట్లకు ఎలా వెళ్లాలి.., నగరంలో చూడదగిన ప్రదేశాలకు ఎలా వెళ్లాలో పొందపర్చారు. ఈ రూట్ మ్యాప్‌లతో పుష్కర యాత్రికులకు మార్గం సుగమం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

## పటిష్ట బందోబస్తు మధ్య ప్రారంభోత్సవాలు

**రాజధాని ప్రతినిధి ; (తుళ్ళూరు) :** తాత్కాలిక సచివాలయంలో మూడు శాఖలకు చెందిన మంత్రులు తన కార్యాలయాల ప్రారంభోత్స వాలకు రావడంతో పోలీసులు పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాట్లు చేవారు. ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తన ఛాంబరును ప్రారంభించబోయే ముందుగా డాగ్‌స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. డీజీపీ సాంబశివరావు, ఐజీ సంజయ్, ఇతర ఉన్నతా అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# వ్యర్థాలతో విద్యుత్

- రుద్రవరంలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్‌కు ఆమోదం
- 196 టన్నుల చెత్తతో నాలుగు మోగావాట్ల విద్యుత్‌ఉత్పత్తి
- యూనిట్ ధర రూ.7.50
- 25 ఏళ్ల పాటు ప్లాంటు కొనసాగింపునకు చర్యలు
- 'ఎస్సెల్' గ్రూపుతో ప్రభుత్వ ఒప్పందం

**రాజధిని ప్రతినిధి-విజయవాడ:**

జిల్లా కేంద్రమైన మచిలీపట్నం రుద్రవరంలో చెత్త నుంచి విద్యుదుత్పత్తిని నెలకొల్పే (వేస్ట్ టు ఎనర్జీ) ప్లాంట్ ఏర్పాటుకు అంగీకార ఒప్పందాలు (ఎంఓయూలు) జరిగాయి. మచిలీపట్నం ప్లాంట్ ఏర్పాటు కోసం 'ఎస్సెల్' గ్రూపుతో మునిసిపల్‌శాఖ మంత్రి నారాయణ సమక్షంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి నేతృత్వంలో ఈ కీలక ఎంఓయూ జరిగింది. ఇప్పటివరకూ విజయనగరం, గుంటూరు, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, కడప జిల్లా వేదికగా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణానికి ప్రతిపాదించారు. తాజాగా ఒప్పందంతో మచిలీపట్నం కేంద్రంగా రుద్రవరంలో ఏర్పాటు చేయబోయే ప్లాంటుకు ఆమోదముద్ర పడింది. దీని ద్వారా ప్రతిరోజూ 196 టన్నుల చెత్తను మండించి నాలుగు మెగా వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ విద్యుత్‌ను యూనిట్ ధర రూ.7.50గా ఖరారు చేశారు. పీపీపీ మోడల్‌లో నిర్మించి, మంచి కండిషన్‌లో అప్పగించిన ప్లాంటును ప్రభుత్వం 25 ఏళ్ళ పాటు కొనసాగించేలా పరస్పర అంగీకారానికి వచ్చారు.

ఒప్పదం జరిగిన 18 నెలలో ప్లాంటు నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభానికి సదరు కంపెనీ చర్యలు తీసుకోవాల్సి ఉంది. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేయడం ద్వారా డంపింగ్ యార్డుల సమస్య తీరుతుందని, స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు బాటలు ఏర్పడతాయిని, భూగర్భ జలాలు కలుషితమవ్వకుండా నివారించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. చెత్త నుంచి వెలువడే మిథేన్ వాయువుతో ఓజోన్, పొర దెబ్బతినే ప్రమాదముందని, ఈ ప్లాంట్లతో ఆ ప్రమాదాన్ని నివారించవచ్చని, వాయు కాలుష్యాన్ని అరికట్టి, విద్యుత్తు, సమసన్యా తీర్చవచర్చన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్లాంట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇంతవరకూ రాష్ట్రంలో 8 ప్లాంట్లకు ఒప్పందాలు జరగ్గా, అందులో మచిలీపట్నం, విజయనగరం, గుంటూరు, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, కడప, తాడేపల్లిగూడెం ఉన్నాయి. ఈ ప్లాంట్లను జిందాల్, ఎస్సెల్, ఎన్వీకేర్, సెక్సస్ నోవాల్ సంస్థలు నిర్వహిస్తాయి. త్వరలో కర్నూలు జిల్లా ప్లాంటుతో ఎంఓయూ కోసం అధికారులు చర్యలు ప్రారంభించారు. రుద్రవరంలో నెలకొల్పబోయే ప్లాంటుతో మచిలీపట్నం ప్రాంతంలో పారిశుధ్యం మెరుగుదలతోపాటు విద్యుత్ సమస్యకూ పరిష్కారం లభించనుంది. ఈ ప్లాంటును నిర్దేశించిన కాలంలో దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## మసీదు, కబరస్థాన్ తొలగింపుపై ముస్లింల నిరసన

**రాజీనామా చేస్తానన్న జలీల్‌ఖాన్**



**రాజధాని ప్రతినిధి , (విజయవాడ (వన్‌టౌన్) :** నెహూరోడ్డులోని తారాపేట మసీదు, కబరస్థాన్ వివాదం ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌ను ఇరకాటంలో పెట్టింది. తారాపేట మసీదు, కబరస్థాన్ తొలగింసే యత్నానికి నిరసనగా ముస్లింలు చేపట్టిన మౌనదీక్ష కార్యక్రమం వద్దకు వచ్చిన జలీల్‌ఖాన్ ముస్లింలను బుజ్జగించే చర్యగా మసీదు, కబరస్థాన్ కాపాడటం కోసం అవసరమైతే తాను ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని ప్రకటించారు. ఆయన నోట మాట వచ్చిందే తడువుగా వెంటనే స్పందించిన ముస్లిం పెద్దలు, నాయకులు తక్షణమే రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. దీంతో కంగుతిన్న జలీల్‌ఖాన్ అయోమయానికి గురయ్యారు. ఈలోగా పక్కనే ఉన్న తన అనుచరుడు ఆందోళనకారులకు సర్ధిచెప్పారు. ఈ సంఘటనకు ముందు పెద్ద ఎత్తున ముస్లింలు మసీదు ప్రాంగణంలో మౌనధీక్షతో తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రత్యేక ప్రార్ధనలు అనంతరం మసీదు ప్రాంగణంలో ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో మౌనదీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ ప్రెసిడెంట్ హాబీబుర్ రెహమాన్ అధ్యక్షత వహించారు. మసీదులు, కబరస్థాన్‌లను తొలగించడం దారుణమన్నారు. హైకోర్టు స్టే ఉన్న దాన్ని ప్రభుత్వం గౌరవించాలని కోరారు. మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి షేక్ ఆసిఫ్ హాజరై ముస్లింకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జలీల్‌ఖాన్ ప్రసంగంలో మసీదు, కబరస్థాన్ తొలగించకుండా కలెక్టర్, రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి సమస్యను విన్నవిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముస్లిం సంక్షేమ సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ అల్తాఫ్ రాజా, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షుకూర్ ఎం.ఎ ఖాదర్ పాల్గొన్నారు.

## వీక్లీ రౌండప్

**అంతర్జాతీయం**

-ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం బాస్టిల్‌డే సందర్భంగా నీస్ నగరంలో జులై14న జరుపుకుంటున్న సంబరాల్లో విషాదం చోటుచేసుకుంది. గ్రనేడ్లు, పేలుడుసామాగ్రి ఉంచిన ట్రక్కు అర్ధరాత్రి వినోదకార్యక్రమాల్లో మునిగిఉన్న సామాన్యప్రజలపైకి దూసుకురావడంతో అక్కడికక్కడ 80 మంది మృతిచెందగా, 70 మందికి గాయపడ్డారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు హల్లాండే ఉగ్రవాదుల చర్యల పట్ల తీవ్ర వ్యతిరేకతను వ్యక్తంచేస్తూ మూడు నెలలపాటు దేశంలో అత్యవసర పరిస్థితిని కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు.

-దక్షిణ సూడాన్‌లో చిక్కుపోయిన భారతీయులను క్షేమంగా మన దేశానికి తీసుకురావడానికి చేపట్టిన ఆపరేషన్ సంకట్‌మోచన్' పై ప్రధాని నరేంద్రమోడీ హర్షం వ్యక్తం చేసారు.

-ప్రపంచంలో ఇప్పటికే 18దేశాలను మహిళలే పాలిస్తున్నారు. వీటిలో జర్మనీ,బ్రిటన్,బ్రెజిల్ వంటి అగ్రరాజ్యాలు ఉండటం విశేషం.

-ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన 13సంవత్సరాల టర్కీ అధ్యక్షుడు ఎర్దగోన్ పాలనను సవాలు చేస్తూ అధికారాన్ని కైవసం చేసుకునేందుకు సైన్యంలోని ఒక వర్గం చేసిన యత్నం విఫలమైంది. అధికార జస్టిస్,డెవలప్‌మెంట్ పార్టీ మద్దతుదారులు తిరుగుబాటుదారుల నిషేధాంక్షల్ని తిప్పికొట్టారు.

-నేపాల్ ప్రధాన కేపీ ఒలి(64) జులై 24న పదవికి రాజీనామా చేశారు. తనపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై టోటింగ్ జరగడానికి కొద్దిసేపు ముందే, ఆయన వైతొగారు. దేశాన్ని ఒక ప్రయోగశాలగా మార్చుకునేందుకు, కొత్త రాజ్యాంగం అమలను అడ్డుకునేందుకు విదేశీ శక్తుల చేసిన కుట్రగా భారత్‌ను ఉద్దేశించి ఆయన పరోక్షవ్యాఖ్యలు చేసారు. గత అక్టోబరులో పదవి చేపట్టిన ఒలి రాజీనామాతో నేపాల్‌లో మరోసారి సంక్షోభం ఏర్పడింది. గడచినపదేళ్లలో ఎనిమిది ప్రభుత్వాలు మారిపోయాయి.

-ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చెఫ్ బెజోస్ ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్నుడిగా నిలిచారని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ తెలిపింది. బెజోస్ సంపద విలువ 65.0బిలియన్ డాలర్లు బిల్‌గేట్స్ 89బిలియన్ డాలర్లతో తొలిస్థానంలో ఉండగా,స్పెయిన్‌కు చెందిన ఎమనిసియో బర్టెగా 73బిలియన్ డాలర్ల సంపదతో రెండో స్థానంలో నిలిచాడు. బఫెట్ నాలుగో స్థానానికి పడిపోయాడు.

- వివాదాస్పద వ్యాఖ్యలతో ప్రసిద్ధి చెందిన డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ అభ్యర్థిత్వాన్ని సాధించాడు. అధ్యక్షపీఠంకోసం నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో డెమోక్రాట్ నేత హిల్లరీ క్లింటన్‌తో తలపడనున్నారు.

-స్పెయిన్ నుంచి దిగుమతి చేసుకున్న తేలికపాటి టార్గో రైలును పూర్తి సామర్థ్యంతో పరీక్షించగా గంటకు 130కిమీ వేగాన్ని సాధించింది.

-బంగీగడ్ రాజధాని ప్రాంగణానికి యునెస్కో ప్రపంచవారసత్వ సంపదగా గుర్తింపుదక్కింది.

**జాతీయం**

-ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ అవార్డు-2016 మన దేశానికి చెందిన ఫ్రీలాన్స్ పాత్రికేయురాలు మాలిని సుబ్రమణ్యం దక్కించుఉన్నారు. అంతర్జాతీయ పాత్రికేయుల సంరక్షణ కమిటీ 2016 జులై18న ఈ అవార్డులను ప్రకటించింది.

-గుజరాత్‌లోని గిర్‌సోమనాథ్ జిల్లాలో ఉన్న ఉనాలో జులై 11న కొందరు దళితులు చనిపోయిన ఒక ఆవు చర్మాన్ని వలుస్తుండగా.... గమనించిన గో పరిరక్షణ సమితి సభ్యులు వారిపై దాడికి పాల్పడ్డారు.

-24 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అత్యాచార బాధితురాలికి సుప్రీంకోర్టు అనుమతించింది.

-గుర్తింపుపొందిన విద్యా సంస్థలో మాస్టర్స్ డిగ్రీ చదివిన ఎస్సీ,ఎస్టీ,ఓబీసీలకు 50శాతం మార్కులువచ్చినా వారు 'జాతీయ అర్హత పరీక్ష' (నెట్)కు అర్హులని ప్రబుత్వ ప్రకటించింది.

-ప్రపంచ సుందరుడు టైటిల్ తొలిసారిగా భారత్‌ను వరించింది. హైదరాబాద్‌కు చెందిన మోడల్,నడుటుడ రోహిత్ ఖండే లాల్ దీన్ని సాధించాడు. లండన్‌లో జరిగిన పోటీలో రోహిత్ ఈ టైటిల్‌ను దక్కించుకుని రూ.33.62 లక్షల నగదు బహుమతిని అందుకున్నాడు

-ఐక్యరాజ్యసమితి తోడ్పాటుతో ఏర్పాటైన సస్టెయినబుల్ డెవలెప్‌మెంట్ సొల్యూషన్స్‌నెట్‌వర్క్, జర్మనీకి చెందిన స్వచ్ఛం సంస్థ బెర్టెల్స్ మ్యానస్టిఫ్ టంగ్ సంయుక్తంగా రూపొందించిన సూచీలో భారత్ 110వస్థానంలో నిలిచింది. గతేదాది న్యూయార్క్‌లో జరిగిన ఐరాస సదస్సులో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకోసం సభ్యదేశాలు నడుంకట్టాయి.

-ఈశాన్యరాష్ట్రమైన మణిపూర్‌లో విధించిన 'ఆర్మ్‌డ్‌ఫోర్సెస్ స్పెషల్ పవర్స్ యాక్ట్ 1958కి వ్యతిరేకంగా పదహారు సంవత్సరాలుగా చేస్తున్న నిరాహారదీక్షను విరమిస్తున్నట్లు ఇరోమ్ చాను షర్మిల ప్రకటించారు. ఇకపై రాజకీయంగా పోరాడనున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకోసం ఏ రాజకీయ పార్టీలోనూ చేరకుండా భావసారూప్యం ఉన్న వ్యక్తులతో కలిసి పోరాటంచేయబోతున్నారు. ఆమె ఆగస్టు 9న దీక్షవిరమించబోతున్నారు.

-ప్రఖ్యాత చిత్రకారుడు సయిద్ హైదర్ రాజా(94) అనారోగ్యంతో న్యూఢిల్లీలోని జులై 23మరణించారు. ఆయనకు బిందు, పురుస-ప్రకృతి, నారి వంటి వర్ణ చిత్రాలు ఎంతోపేరు తెచ్చిపెట్టాయి. 1981లో పద్మశ్రీ,2007లో పద్మభూషణ్,2013లో పద్మవిభూషన్ పురస్కారాలు వచ్చాయి.

-ప్రముఖ రచయిత్రి సామాజిక కార్యకర్త మహాశ్వేతాదేవి(90) అనారోగ్యంతో కోల్‌కతాలోని ప్రైవేటు ఆసుపత్రిలో మరణించారు. తన రచనలకుగాను మహాశ్వేతాదేవికి మెగసెసే,జ్ఞానపీఠ్,పద్మ విభూషన్‌లతో పాటు అనేక అవార్డులు దక్కాయి. రచయిత్రిగానే కాకుండా దేశవ్యాప్తంగా ఆదివాసీల సంక్షేమంకోసం పోరాడిన వ్యక్తిగా ఆమె నిలిచారు.

**అవార్డులు**

-ప్రతిష్టాత్మక రామన్ మెగసెసే అవార్డును 2016కు గాను ఇద్దరు భారతీయులు ఎంపికయ్యారు. అయితే, ఇద్దరికీ తెలుగుమూలాలు ఉండటం ఆసక్తికరం. వీరిలో ఒకరు కర్నాటక సంగీత విద్వాంసుడు టీఎం కృష్ణ కాగా,మరొకరు హక్కులనేత, పాకీ పని వ్యవస్థ నిర్మూలనా ఉద్యమ రూపశిల్పి బెజవాడ విల్సన్. నిస్వార్థసేవకులను ప్రోత్సహించడంకోసం ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రామన్ మెగసెసే పేరిట ఆ దేశం ఏర్పాటు చేసిన అవార్డును ఏటా ప్రదానం చేస్తుంది. కర్నాటక సంగీతం ద్వారా సామాజిక స్ఫూర్తిని పెంపొందిస్తున్నారంటూ టీఎం కృష్ణ సేవలను రామన్ మెగసెసే అవార్డు కమిటీ శ్లాఘించింది.

-ప్రముఖ కవి జె.బాపురెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం దాశరథి కృష్ణమాచార్య పురస్కారానికి ఎంపికచేసింది. సాహిత్యరంగంలో విశిష్ట సేవలందించిన వారికోసం ప్రభుత్వం ఈ పురస్కారాన్ని ఏర్పాటుచేసింది. దాశరథి జయంతృత్సవాన్ని పురస్కరించుకుని జులై 22న బాపురెడ్డికి అందజేశారు. ఈ పురస్కారం కింద రూ.1,01,116 నగదుతోపాటు జ్ఞాపికను బహుకరించారు.

-నల్గొండజిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక చేనేత కళాకారులు పిల్లలమర్రి రాధా కృష్ణమూర్తి,కొలను బుచ్చిరాములు ఈ ఏడాది చేనేత జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. నిల్వచేసిన సహజరంగులతో ఏడాదిపాటు శ్రమించి 108 రకాల డిజైన్లతో రూపమిచ్చిన డబుల్ ఇక్కత్ చీర వీరికి జాతీయ పురస్కారాన్ని తెచ్చిపెట్టింది. ప్రపంచ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 7న వారణాసిలోని బెనారస్ హిందూ యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోడీ వీరికి పురస్కారం అందజేస్తారు.

- చెన్నయ్‌కు చెందిన విద్యార్థి అద్వైరమేశ్‌కు ప్రతిష్టాత్మక గూగుల్ కమ్యూనిటీ ఇంపాక్ట్ అవార్డు లభించింది. దీనికింద 50వలే డాలర్ల నగదు బహుమతిని అందిస్తారు. భావితరాలను శాస్త్రవేత్తలు, ఇంజినీర్లుగా ప్రోత్సహించేదిశగా గూగుల్....ఈ ఏడాది సైన్స్ పోటీలను నిర్వహించింది. ఇందులోభాగంగా ప్రపంచవ్యాప్తంగా ప్రాజెక్టులను ఆహ్వానించగా భారత్ నుంచి 100ఆలోచనలు, 14పథకాలు ఎంపికయ్యాయి.

**క్రీడలు**

-భారతక్రికెట్ నియంత్రణ మండలి ప్రక్షాళనకోసం జస్టిస్ లోధా కమిటీ చేసిన సిఫారసులు బోర్డులో పరదర్శకత తీసుకొచ్చేందుకు ఉపయోగపగాయని సుప్రీంకోర్టు పేర్కొంది.

-భారత హాకీ చరిత్రలో తనదైన ముద్రవేసిన మహ్మద్ షాహిద్ కాలేయ సమస్యతో తుదిశ్వాస విడిచారు.

- ఇప్పటికే ఆరు ప్రో బౌట్లు ఆడి అన్నిట్లో ప్రత్యర్థులను నాకౌట్‌చేసిన విజేందర్ డబ్ల్యూబీఓ ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్‌లో విజయం సాధించారు.

-రియో ఒలింపిక్స్‌కు ముందు భారత్‌ను డోపింగ్ కుదిపేసింది. రెజ్లర్ నర్సింగ్ యాదవ్ డోప్ టెస్టులో దొరికిపోయాడు. దీంతో అతడు ఒలింపిక్స్‌లో పాల్గొనడంపై నీలినీడలు కమ్ముకున్నాయి. 74కిలోల విభాగంలో నర్సింగ్‌ను రియోకుఎంపికచేశారు. అయితే తాను ఎటువంటి తప్పుచేయలేదని, తనకు వ్యతిరేకంగా కుట జరిగిందని యాదవ్ ఆరోపిస్తున్నాడు. నర్సింగ్ నిషేధిత ఉత్ప్రేరకాన్ని వాడినట్టు నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ(నాడా)డైరెక్టర్ జరల్ నవీన్ అగర్వాల్ తెలిపాడు.

-కరేబియన్ దీవుల్లో భారత్ ఘనమైన బోణీ కొట్టింది. ఆతిథ్య వెస్టిండీస్‌తో నాలుగు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఆంటిగ్వాలో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా ఇన్నింగ్స్ 92పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

-రియో ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యంపై రష్యా ఆశలు సజీవంగా ఉన్నాయి. రియో నుంచి మూకుమ్మడి బహిష్కరణ వేటును రష్యా తప్పించుకుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే డోపింగ్ జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో రష్యాను ఒలింపిక్స్ నుంచి పూర్తిగా బహిష్కరించాలన్న డిమాండ్‌ను అంతర్జాతీయ ఒలింపిక్స్ నుంచి పూర్తిగా బహిష్కరించాలన్న డిమాండ్‌ను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ తోసిపుచ్చింది. దోపింగ్‌లో ప్రభుత్వ పాత్ర ఉందన్న ఆరోపణలను కొట్టిపారేసింది.

-206దేశాలు, 10,500మంది క్రీడాకారులు ఒకే వేదికలో పోటీపడే మహా క్రీడల కుంభమేళా విశ్వక్రీడా సంబరం బ్రెజిల్‌నగరం రియో డి జెనీరోలో శుక్రవారం ప్రారంభమైంది. ప్రఖ్యాత మారకానా స్టేడియంలో ఆరంభోత్సవం జరుగుతుంది.

**సైన్స్**

-హ్యూమన్ హెర్పివైరస్ కుటుంబానికి చెందిన వైరస్ వల్ల గర్భధారణ విఫలమయ్యే అవకాశాలు ఉన్నాయని ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ పెర్రారా పరిశోధకులు వెల్లడించారు.

-భారత నావికాదళం విశాఖపట్నంలో మరో అణు జలాంతర్గామిని రూపొందిస్తోంది. దానిపేరు'ఐఎన్ఎస్ అవిదమన్'. ఇది విశాఖపట్నంలో తయారవుతున్న రెండో న్యూక్లియర్ సబ్‌మెరైన్. మొదటిది ఐఎన్ఎస్ అరిహంత్.

-జునో...గురుగ్రహ అన్వేషణలో నాసా పంపిన బుల్లి వ్యోమనౌక ఐదేళ్ల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఇటీవలే గురుడి కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. సుమారు 43లక్షల కిలోమీటర్ల దూరం నుంచి జూనో తీసిన ఈ ఫొటోలో గురుగ్రహంతోపాటు లో యూరోపా, గనీమెడ ఉపగ్రహాలను కూడా చూడవచ్చు. ఈ వ్యోమనౌక సౌరశక్తితోనే పనిచేస్తుంది. నాసా 2011 ఆగస్టు 5 దీన్ని ప్రయోగించింది.

**ఆరోగ్యం**

- మన పేగుల్లోని బాక్టీరియాకూ మధుమేహానికి సంబంధం ఉన్నట్లు కోపెన్‌హాగెన్, డెన్మార్క్ సాంకేతిక విశ్వవిద్యాలయాల అధ్యయనంలో వెల్లడైంది.

-బాల్యంలోనే అల్జీమర్స్ మూలాల ఎప్సిలాన్(ఇ)4 అనే జన్యువు మెదడులోని మూలాలను కుంచింప చేస్తున్నట్లు వెల్లడైంది.

-కంప్యూటర్ ఉపకరణాలతో కూడిన వచకైన విధానం మధుమేహ నియంత్రణకు గననీయంగా తోడ్పడుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది.

-కర్తనాళాల తయారీని నియంత్రించే ఒక కొత్త జన్యువునుపరిశోధకులు గుర్తించారు.

-వ్యాధి నిరోధక చికిత్సను అందించడంద్వారా తీవ్రస్థాయి కీళ్లవాతం రోగుల్లో హృద్రోగముప్పును గననీయంగా తగ్గించవచ్చని తాజా అధ్యయనంలో తేలింది.

-తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ.సిపిలిస్ వ్యాప్తిని నిర్మూలించిన తొలి ఆసియా,పసిఫిక్ రీజియన్ దేశంగా థాయ్‌లాండ్ ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందింది.

**ఆర్థిక రంగం**

-51కంపెనీల్లో ప్రభుత్వ వాటాలను విక్రయించేందుకు రంగం సిద్ధమైంది. వీటిలోని పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా 56,500కోట్ల రూపాయలని సమీకరించాలనేది ప్రభుత్వ లక్ష్యం.

-ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) మొత్తం పన్ను వసూళ్లు 3.24లక్షల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. పరోక్ష పన్ను వసూళ్లు 30.8శాతం వృద్ధితో 2లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది. ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.1.24 లక్షల కోట్లు.

-జూన్‌లో వరుసగా మూడోనెలకూడా డబ్యుపిఐ ద్రవ్యోల్బణం ఎగువకే పయనించి 1.62 శాతానికి చేరింది. గత ఏడాది జూన్‌లో మైనస్ 2.13శాతం ఉంది. రిటైల్ ద్రవ్యోల్బణం 22 నెలల గరిష్టంలో 5.77శాతానికి చేరింది.

**బ్యాంకుల విలీనం**

కేంద్ర కేబినెట్ 2016 జూన్ 15న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ(ఎస్‌బీఐ) లో దాని అనుబంధ బ్యాంక్‌లు, భారతీయ మహిళా బ్యాంక్‌ను విలీనం చేసేందుకు ఆమోదం తెలిపింది.

**సాంకేతికత**

-రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థకు చెందిన హైదరాబాద్‌లోని డిఆర్‌డిఎల్ సంచాలకులుగా శాస్త్రవేత్త ఎంఎస్‌ఆర్ ప్రసాద్ నియమితులయ్యారు. ప్రస్తుతం రక్షణమంత్రి శాస్త్రీయ సలహాదారుగాఉన్నారు.

-డిజిటలైజేషన్ రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి జాతీయస్థాయిలో ప్రథమస్థానం లభించింది.

-దొనకొండలో హెలికాప్టర్ల తయారీ ప్రాజెక్టు టైటాన్ ఏవియేషన్ సంస్థ ముందుకొచ్చింది.

- ప్రపంచంలోనే అతిపెద్దదైన ఉభయచర విమానాన్ని చైనా ఆవిష్కరించింది. ఏజీ 600 అనే ఈ విమానాన్ని ఘుహయ్ నగరంలోని కర్మాగారంలో ఆవిష్కరించారు. 53.5టన్నుల బరువు గల ఈ విమానాలు 4500కిమీ దూరం ప్రయాణించగలవు. ఇది దాదాపుగా బోయింగ్ 737విమానం పరిమాణంలో ఉంటుంది. కార్చిచ్చును ఆర్పడానికి, సముద్రంలో కార్యకలాపాలకు ఇది ఉపయోగపడుతుంది.

-భూమినిపోలిన ఆవాసయోగ్య పరిస్థితులున్న 20 గ్రహాలను శాస్త్రవేత్తల గుర్తించారు. సౌర కుటుంబానికి వెలుపల అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా)కు చెందిన కెప్లర్ వ్యోమనౌక కనుగొన్న దాదాపు 4వేల గ్రహాల్లో ఇవి ఉన్నాయి.

-తొలిసారిగా చంద్రుడిపైకి ప్రైవేటు వ్యోమనౌకను పంపుతు్న సంస్థ మూన్ ఎక్స్‌ప్రెస్ వెనుక ఓ భారతీయ అమెరికన్‌కృషి దాగుంది. 2017లో ఈ చరిత్రాత్మక ప్రయోగం చేపట్టేందుకు అమెరికా ప్రభుత్వం పచ్చజెండా ఊపిన సంగతి తెలిసిందే.

## విద్యారంగంలో అభివృద్ధి సాధిస్తేనే ప్రగతి

**విశాలాంధ్ర - విజయవాడ** : విద్యారంగంలో అభివృద్ధి లేకపోతే, మరే రంగంలో కూడా పురోగతిని సాధించలేమని కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ అన్నారు. విద్యార్థులకు ప్రాథమిక విద్య అనేది పునాది లాంటిదని, కాని నాణ్యమైన విద్యను అందించడంలో వెనుకబడ్డామని పేర్కొన్నారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలల బలోపేతం అంశంపై పట మట లంకలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం ఒక రోజు కార్యశాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యలో 31వ స్థానంలో ఉందన్నారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలను తీసుకొచ్చిందని చెప్పారు. వీటిని విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులే ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. గతంలో వలే ఉపాధ్యాయుల పాత్ర తేలికైంది కాదని, నేటి తరం పిల్లలను సంతృప్తి పరచడం చాలా కష్టమని, వారిని సంతృప్తిపరిచేందుకు అధునాతన బోధనా పద్ధతులను అవలంభించాలని రామకృష్ణ తెలిపారు. ఆదర్శ పాఠశాలల్లో సమ్మిళిత, స్నేహపూరిత వాతావరణంతో కూడిన తరగతులు ఉండాలన్నారు. ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉండాలని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎ.సుబ్బారెడ్డి మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో మొత్తం 182 పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా గుర్తించామన్నారు. విజయవాడ, నూజివీడు, నందిగామ, మచిలీపట్నం ఉపవిద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్యలను పరిష్కరిస్తా!

- ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు వెల్లడి

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** నియోజకవర్గంలోని 74గ్రామాలకుగాను 20గ్రామాల్లో నీటి సమస్యలున్నట్లు గుర్తించామని, వాటిని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సర్వే చేయించి అవసరమైన నిధులను తెచ్చి సమస్యలను పరిష్కరిస్తానని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు స్పష్టం చేస్తారు.ఆరేడు గ్రామంలోని నీటి సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి చెరువును, సంపును,ఫిల్టరు బెడ్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈగ్రామంలో మూతపడిన ఎన్టీఆర్ సుజల ప్రవంతి పథకాన్ని త్వరలోనే తిరిగి ప్రారంభించేందుకు చర్యలను తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శివ విలేకరులతో మాట్లాడుతూ వెంకయ్య-వయ్యేరు మంచి నీటి పథకంలో అవసరమైన ప్రత్యేకమైన



ఆరేడు గ్రామంలో మంచి చెరువ వద్ద అధికారులతో నీటి సమస్యలను చర్చిస్తున్న ఉండి ఎమ్మెల్యే శివరామరాజు

ఫైప్‌లైన్ నిర్మించేందుకు రూ50లక్షల నిధులు మంజూరైనట్లు చెప్పారు. ఈపనులను చేయించడం ద్వారా ఆరేడు, కలిగొట్ల, కోలమూరు గ్రామాలకు స్వచ్ఛమైన నీరందించడం జరుగుతుందన్నారు. జువ్వలపాలెం వరకు ఈపథకాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు నీటి సరఫరాపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను పూర్తి స్థాయి సర్వే నిర్వహించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అంచనాల అనంతరం అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానన్నారు. అలాగే యండగండి వద్ద పైప్‌హౌస్ నిర్మించి అక్కడ నుంచి పాలకోడేరు మండలంలోని కొన్ని గ్రామాలకు నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈసర్వే అనంతరం నేరుగా పంట కాలువల నుంచి ఆయా గ్రామాలకు నీటిని తీసుకెళ్లేలా ప్రణాళికను రూపొందించి అమలు చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఆరేడు సర్పంచ్ పిప్పిరిశెట్టి పోలేశ్వరరావు, ఆర్డబ్ల్యుఎస్ ఈఈ శ్రీనివాసప్రసాదు, డీఈఈ బివి గిరి, జేఈ తానింకి శ్రీనివాసరావు, ఎంపిపి దలియ లక్ష్మి, జడ్‌పిటిసి కరిమెరక తెంకట సత్య తులసి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, ఎంపిడివో వీరమల్లు రెడ్డియ్య పాల్గొన్నారు.

## సమాజ సేవలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అసామాన్యం!

- లయన్ కూనపరాజు సత్యనారాయణరాజు

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** సమాజానికి పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని లయన్ కూనపరాజు సత్యనారాయణరాజు అన్నారు. ఉండిలో కూనపరాజు సీతమ్మఅప్పలరాజు ఆడిటోరియమ్‌లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బద్దరాజు సుబ్బరాజు అధ్యక్షతన జరిగన సభలో ఉండి గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అందజేసారు. దీనికి దాత కూనపరాజు సత్యనారాయణరాజు ఆర్థిక సహకారం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లలో రజకుల అందిస్తున్న సేవలు, ఊరికి పారిశుద్ధ్య కార్మికులు సేవలను అందిస్తున్నందునే ఊరు పరిశుభ్రంగా ఉంటుదన్నారు. ప్రధాని మోడీ పిలుపు జాతికి ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. అందుకే కార్మికులకు చేతనైన సాయం అందించానన్నారు. గ్రామ సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు మాట్లాడుతూ సమాజానికి విలువైన సేవలను అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఆదరించవలసిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమం అందిరికి ఆదర్శమన్నారు. లయన్స్ క్లబ్‌ను అభినందిస్తున్నానన్నారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో కార్మి



ఉండిలో పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలను అందజేస్తున్న దృశ్యం

కులందరికీ నూతన దుస్తులను బహూకరించారు. ఈకార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు రుద్రరాజు నరసరాజు, టి నరసింహరావు, బొండాడ కేశవరావు, నంబూరి కాశీ విశ్వేశ్వరరావు, పెనుమత్స పద్మావతి, వేగేశ్న అనంతలక్ష్మి, గాదిరాజు వెంకటేశ్వరరావు, రంగరాజు, బ్రహ్మ నందం, ద్వారంపూడి నారాయణరెడ్డి, గ్రామ కార్యదర్శి పార్వతి పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటికి ముగ్గురు ఉండి విద్యార్థుల ఎంపిక



చింతపల్లి ఉదయ్‌కిరణ్, జక్కాపు వెంకట కిరణ్, ప్రేమ్ సతీష్‌కుమార్

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** ఉండిలోని పురాతన హైస్కూలుకు చెందిన ముగ్గురు విద్యార్థులు శ్రీకాకుళంలోని ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు. 2016 సం॥లో వీరు 10వ తరగతిలో అత్యధిక మార్కులను సాధించిన విషయం విధితమే! ఎంపికైన విద్యార్థులను హైస్కూలు ప్రధానోపాధ్యాయులు ముదునూరి శివరామరాజు, గోపాలరాజు, సాయిరామ్, పాఠశాల యాజమాన్యపు కమిటీ చైర్మన్ జి ఉమాదేవి, వైస్ చైర్మన్ ప్రతాప్ తదితరులు అభినందించారు. ఇంతకు ముందు ఇదే హైస్కూలుకు చెందిన ముగ్గురు విద్యార్థినిలు నూజివీడు ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు. దీంతో ఈసంఖ్య ఆరుకు చేరింది.

## వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం!

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** స్వామి వివేకానందుని జీవితాన్ని యువత,విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని పోటీ పరీక్షల్లో అత్యంత ప్రతిభాపాటవాలను ప్రదర్శించి భారతీయుని గొప్పదనాన్ని దేశానికి చాటి చెప్పాలని ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టరు రెడ్డిపల్లి సత్యనారాయణ అన్నారు. వాంద్రం గ్రామంలో స్వామి వివేకానంద విద్యార్థి పరిషత్తు వేడుకలు ఆదివారం జరిగాయి. సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రెడ్డిపల్లి మాట్లాడుతూ ఏదేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీతల్లి భూమి భారతిని అంటూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను దేశ, విదేశాల్లో చాటి చెప్పిన వివేకానందుని అందరూ స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు.పరిషత్తు గౌరవాధ్యక్షులు పివిఆర్‌కె ఆంజనేయరాజు సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించి భవిషత్తులో వీటిని మరింతగా విస్తరింపజేస్తామన్నారు. సర్పంచ్ గడి గోవిందరావు మాట్లాడుతూ యువకులు గ్రామాభివృద్ధిపై దృష్టి సరించాలన్నారు. సంస్థ చేబడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త, లయన్స్ ప్రతినిధి ద్వారంపూడి నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. అందరూ ఉన్నత చదువులు చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకుని రావాలన్నారు. సమావేశంలో గ్రామ ప్రముఖులు పెన్మెత్స కృష్ణంరాజు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో 10మంది పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను,90మందికి నోట్ బుక్స్‌ను, డిక్షనరీలను అందజేసారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు వడ్డి వేణుగోపాలకృష్ణ, అధ్యక్షులు నల్లం వెంకటేష్, ఉపాధ్యక్షులు సారిక రాము, కార్యదర్శి సందక అఖిల్ కుమార్, గ్రామ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, అమ్మవారి గుడి ట్రస్ట్ గొట్టుముక్కల సుబ్బరాజు పాల్గొన్నారు.

## ప్రతిభకు పేదరికం అడ్డుకారాదు!

- లయన్స్ క్లబ్ తరపున పేద మెరిట్ విద్యార్థికి రూ. 22వేలు అందజేత

**తాళం హనుమంతరావు, ఉండి,(రా.వా) :** విద్యా రంగంలో మంచి ప్రతిభా పాఠవాలతో వికసిస్తున్న విద్యా కుసుమం పేదరికంతో వాడిపోకూడదని ఉండి తహసిల్దారు వై దుర్గా కిశోర్ అన్నారు. ఉండి రెవెన్యూ కార్యాలయం వద్ద ఉండి సమీప గ్రామానికి చెందిన మెరిట్ విద్యార్థికి ఉండి లయన్స్ క్లబ్ తరపున తహసిల్దారు చేతుల మీదుగా రూ22వేల చెక్కును అందజేసారు. ఈ విద్యార్థి విజయవాడలోని సిద్ధార్ధ ఇంజనీరింగ్ కాలేజీలు 2వ సంవత్సరం బిటెక్ చదువుతున్నాడు. అయితే పేదరికం వల్ల ఫీజు కట్టలేని స్థితిలో చదువుకు ఆటంకం ఏర్పడింది. ఈనేపథ్యంలో విషయం తెలుసుకున్న ఉండి లయన్స్ క్లబ్ ప్రతిభను కాపాడేందుకు ఈకార్యక్రమం చేబట్టింది. ఈవిద్యార్థి భీమవరంలోని బీవీరాజు పాలిటెక్నిక్ కాలేజీల్లో మంచి మార్కులు సాధించి అనంతరం బిటెక్ విద్యాభ్యాసం చేస్తున్నాడు. బుక్స్ నిమిత్తం రూ2000లను ఉండి గ్రామ సర్పంచ్ ముదునూరి విజయ కృష్ణంరాజు సహాయం అందించి ఆదుకున్నారు. అలాగే



మరో రూ20,000లను ఉండి తహసిల్దారు దుర్గాకిశోర్, రుద్రరాజు సరసరాజు, బివిఆర్‌కె సుబ్బరాజు, భూపతిరాజు హరినాథ్‌రాజు తదితరులు అందజేసారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబర్లు రూత్‌కళ, సుబ్రమణ్యరాజు, గాదిరాజు వెంకటేశ్వరరాజు, రంగరాజు, కార్యదర్శి పి.నరసింహారావు, కేశవరావు, నాగబాబు, సివిల్ సప్లైస్ ఆర్ఐ మోహనరావు, ఆర్, డిప్యూటీ తహసిల్దారు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా మనందరి ఆకాంక్ష!

- మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు

**తాళం హనుమంతరావు, ఉండి(రా.వా) :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడంతో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్‌ఆర్‌సిపి నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు అన్నారు. ఉండిలో మండల వైఎస్‌ఆర్‌సిపి నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సర్రాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో కలిసి అధికారం అనుభవిస్తున్న తెలుగుదేశం పార్టీ ప్రజల ప్రయోజనాలను, రాష్ట్ర ప్రజయోజనాలను తాకట్టు పెట్టిందన్నారు. పార్లమెంటు చర్చల్లో రాష్ట్ర విభజనపై మొసలి కన్నీరు కార్చిన బిజెపి ఆసభ సాక్షిగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి కనపర్చడం లేదన్నారు. బూటకపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన టిడిపి-బిజెపిలు కపట నాటకాలాడుతున్నాయని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం జరిగిన బంద్‌ను విచ్ఛినం చేయడానికి, ఆందోళనకారులపై లాఠీచార్జీలు చేయించి, అక్రమ కేసులను బనాయించిన తెలుగుదేశం ప్రభుత్వం అభాసుపాలైందని విమర్శించారు. రుణాలపైనా, నిరుద్యోగంపైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను టిడిపి ప్రభుత్వం బుట్టదాఖలు చేసిందన్నారు. పార్టీ చేబట్టిన గడప, గడపకు వైసీపీ కార్యక్రమంలో తెలుగుదేశం అమలు చేస్తున్న అప్రజాస్వామిక విధానాలపై జనం గగ్గోలు పెడుతున్నారన్నారు.సమస్యలతో జనం అల్లాడిపోతున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజకీయిలకు అతీతంగా అర్హులైన వారందరికీ కార్డులు, ఫించన్లు, రుణాలను అందించి జనం మదిలో దేవునిగా కొలువై ఉన్నారన్నారు. జన్మభూమి కమిటీల ద్వారా ఆపార్టీ కార్యకర్తలు, అనుయాయులకే అన్ని రాయితీలను కట్టపెడుతున్నారని వివరించారు. ఈరాక్షస పాలనలో జనంతో బాటు అధికారులు బాధలు అనుభవిస్తున్నారని, వీటికి టిడిపి మూల్యం చెల్లించక తప్పదన్నారు. చెల్లించుకోవడం కచ్చితమన్నారు. సభలో మండల పార్టీ అధ్యక్షులు గురుబిల్లి అచ్చా రావు, నాయకులు గడి జయలక్ష్మి, అల్లూరి వెంకట్రాజు, దకి నరసింహమూర్తి, కరిమెరక రామచంద్రరావు, కరిమెరక శివరాగరాజు, మునుకోలు సంహాచలం, ప్రమీల, కొరపాటి కుమారి, బదుగు బాలాజీ, ఏడిద వెంకటేశ్వరరావు, అంగర రాంబాబు, సర్య నారాయణరాజు, వేగేశ్న రాంబాబు, రంగరాజు, ముదునూరి సుబ్బరాజు, సుందరకుమార్, సుందర్రావు, బొత్సా అచ్చారావు తదితరులు మాట్లాడారు.

## అభివృద్ధికి ఆమడదూరంలో నూజివీడు

**రాజధాని ప్రతనిధి-నూజివీడు :** వేలాది ఎకరాల అటవీ, ప్రభుత్వ బంజరు భూములు, దానికితోడు సీఆర్‌డీఏ పరిధి, 40 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయం, గ్రేడ్-2 మున్సిపాల్టీ, అన్నింటికి మించి జిల్లాలోనే అతి పెద్ద డివిజన్. ఇవన్నీ చెప్పుకోవడానికే. పేరు గొప్ప... ఊరు దిబ్బ అన్న చందంగా తయారైంది నూజివీడు పరిస్థితి. అభివృద్ధి పరంగా చూస్తే నూజివీడు మాత్రం 1950 నాటి పరిస్థితులే కనిపిస్తాయి. ఇరుకైన రోడ్లు, ఎదురుబొదుగు లేని పట్టణంగా నూజివీడు తయారైంది. రాజకీయ నాయకులు అమలుకు చేసుకోని హామీలను ఇస్తున్నారే తప్పా ఆచరణలో మాత్రం చిత్తశుద్ధి చూపించడం లేదు. నూజివీడు చుట్టు పక్కల ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. నూజివీడు ప్రాంతం ఏం పాపం చేసుకుందో.... పారిశ్రామిక వాడగా వ్యవసాయ అనుబంధ పారిశ్రామికవాడలుగా, ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందడానికి కావాల్సిన అన్ని సదుపాయలు, పరిస్థితులు నూజివీడు ప్రాంతంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం నూజివీడుపై ఎందుకో శీతకన్ను వేసింది. రాజకీయ నాయకులను కదిలిస్తే నూజివీడుకు ట్రిపుల్ ఐటీ మా వల్ల వచ్చిందంటే.... మా వల్ల అభివృద్ధి చెందిందంటూ ఒకరికి ఒకరు జబ్బలు చరిచేసుకుంటారు. మరి చూస్తూనే ఉన్నాం. ట్రిపుల్ ఐటీలో ఏ కొద్ది మందికైనా ఉపాధి దొరికిందంటే అది రాజకీయ బలమైన ఉండాలి. లేకుంటే సామాన్యుడికి అక్కడ ఉపాధి దొరికిన దాఖాలాలు లేవు. ఇది ఇలా ఉంటే నూజివీడు అభివృద్ధి చెందకపోవడానికి కారణం రాజకీయ నేతలే కారణమనేది ప్రజల భావన. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ ప్రాంతం నుంచి ఎన్నికైన వారు అధిష్టానం దగ్గర 'చిత్తం దొర' అన్న చందంగా వ్యవహరిస్తారే తప్ప, తమ ప్రాంతానికి ఇది కావాలి అని నిలదీసి అడిగిన పాపాన పోలేదు అనేది ప్రజల వేదన. ప్రజా ప్రతినిధులు తన్నుకు పోతున్నారనేది జగమెరిగిన సత్యం ఇటు నియోజకవర్గ టీడీపీలో సైతం మూడు వర్గాలు.. ఇతర ప్రాంతాల ఎకరాల వచ్చిన వారు ఆక్రమించుకుంటుంటే స్థానికి నేతలు, ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారే తప్ప భూములను సద్వినియోగం చేసుకుని వాటిలో పరిశ్రమల ఏర్పాటుకు మాత్రం కృషి చేయడంలేదు.

# మీరు ఆడితే... లోకమే చూడదా..!



## 3 బిలియన్ల వీక్షకులు..!

సూర్యుడే భువికి దిగివచ్చాడా అన్న రీతిలో జరిగిన రియో ఒలింపిక్స్ ఆరంభం వేడుకలు ఆహూతులను అబ్బురపరిచాయి. భారత కాలమానం ప్రకారం శనివారం తెల్లవారుజామున మారకానా స్టేడియంలో 31వ విశ్వక్రీడా సంబరాలు ఆరంభమయ్యాయి. దాదాపు 35,000 మంది నిపుణలు ఈ వేడుకుల కోసం రేయింబవళ్లు శ్రమించారు. ప్రపంచ వ్యాప్తంగా ఆరంభ విన్యాసాలను 3 బిలియన్ల మంది వీక్షించినట్లు సమాచారం. ఆరంభ వేడుకల్లో బ్రెజిల్ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడ్డాయి. దాదాపు 12 సాంబా స్కూల్స్ ఇందులో పాల్గొన్నాయి. లేజర్ షోలు, త్రీడీ ప్రొజెక్టర్లు, నీటిని తలపించే నీడలతో వేదిక కాంతులీనింది. సూపర్ మోడల్ గిసెల్ బూండ్‌చిన్ చేసిన క్యాట్ వాక్ ప్రేక్షకులను ఉత్సాహ పర్చింది. అనంతరం హిప్‌హాప్ కళాకారుడు కారొల్ కాన్క, 12ఏళ్ల మెక్‌సొఫియాలు స్థానిక సంగీతాన్ని ప్రపంచానికి వినిపించారు. ఈ వేడుకల్లో ప్రధాన కార్యక్రమాలను ది గార్డెన్, భిన్నత్వం, సంతోషం అనే అంశాలను దృష్టిలో పెట్టుకొని నిర్వహించారు.

**రియో డి జనీరో:** వేడుకల అంశాలపై ఇన్‌ఛార్జి అబెల్ గోమస్ మాట్లాడుతూ... 'మనం ప్రపంచంలో ప్రకృతి సంపదను కోల్పోతున్నాం. ఈ వేడుకల ద్వారా వాటి విలువను తెలియజెప్పాలని భావిస్తున్నాం. అది మా కోరిక .. అదే మా లక్ష్యం' అని వివరించారు.

'బ్రెజిల్‌లో వివిధ జాతుల వైవిధ్యానికి పెట్టింది పేరు.. ఆయా జాతులన్ని ప్రస్తుతం ఈ క్రీడల్లో పాల్గొన టానికి వచ్చిన వారందరిని సాదరంగా ఆహ్వానిస్తున్నాయి'

'ఇక మూడో అంశం ఉత్సాహవంతమై స్ఫూర్తి.. ఇది మా నవ్వులోను.. మా ఆహ్వానంలోను.. మా ఆలిం గనంలోను ఉంటుంది' అని తెలుపు తాయన్నారు.

**శరణార్థుల జట్టుకు ప్రత్యేక గౌరవం**

రియో ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న శరణార్థుల జట్టుకు ప్రత్యేక గౌరవం లభించింది. ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు థామస్ బేచ్ తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. కష్టకాలంలో ఒలింపిక్ సంఘాలు ఐక్యంగా ఉండాలని కోరారు.





## మన బాణం దూసుకెళ్తోంది

- అతాను అదరహో
- ర్యాంకింగ్ రౌండ్లో ఐదో స్థానం
- దీపిక కుమారికి 20వ స్థానం

రియోలో భారత్‌కు పతక ఆశలు కలిగిస్తున్న ఆటల్లో ముఖ్యమైంది ఆర్చరీ. అంచనాలకు తగ్గట్లే పురుషుల రికర్వ్ ర్యాంకింగ్ రౌండ్లో అతాను దాస్ సత్తా చాటాడు. మహిళల విభాగంలో మాత్రం దీపిక కుమారి ఆశించి స్థాయిలో రాణించలేకపోయింది. అతాను ఐదో స్థానం సాధించగా... దీపిక 20వ స్థానంతో సంతృప్తి చెందింది. దీపిక ప్రదర్శన అతాను ప్రదర్శనకు పూర్తిగా వ్యతిరేకం. అతాను పేలవంగా ఆరంభించి గొప్పగా ముగిస్తే.. దీపిక గొప్పగా ఆరంభించి పేలవంగా ముగించింది. పురుషుల రికర్వ్ ర్యాంకింగ్ రౌండ్లో అతాను దాస్ అదిరే ప్రదర్శన చేశాడు. 720 పాయింట్లకు గాను 683 సాధించి ఐదో స్థానంలో నిలిచాడు. స్థానం ఐదే అయినా అతాను ఆట చాలా గొప్పగా ఉంది. ఎందుకంటే పేలవంగా ఆరంభించినా అతడు అద్భుతంగా పుంజుకున్నాడు. రెండో అర్ధభాగంలో గొప్ప పట్టుదల, ఏకాగ్రతను ప్రదర్శించాడు. 36 బాణాల వరకు పదో స్థానంలో నిలిచిన 24 ఏళ్ల అతాను తర్వాతి 36 బాణాల్లో అదరగొట్టాడు. 23 సార్లు పది పాయింట్ల ఘనత సాధించాడు. ఇందులో పది సెంటర్‌కు అతి దగ్గరగా ఉన్నాయి. అతాను.. ఈ ఒలింపిక్స్‌లో పోటీపడుతున్న భారత ఏకైక పురుష ఆర్చర్. ఈ ర్యాంకింగ్ రౌండే ఒలింపిక్ ప్రధాన డ్రాను నిర్ణయిస్తుంది. ఓ ఆటగాడు ఎంత మంచి స్థానంతో ర్యాంకింగ్ రౌండ్‌ను ముగిస్తే ప్రధాన ఈవెంట్లో అంత తేలికైన ప్రత్యర్థిని ఢీకొంటాడు. 60వ ర్యాంకు ఆటగాడు జిత్‌హదూర్ ముక్తాన్ (నేపాల్)తో పోరు (రౌండ్-32)తో ఎలిమినేషన్ రౌండ్లో అతాను తన పోరాటాన్ని ఆరంభిస్తాడు. ఫైనల్ వరకు అతడికి టాప్ సీడ్ వూ జిన్ ఎదురుకాడు. తాజా ప్రదర్శనతో క్వార్టర్‌ఫైనల్ వరకు దాస్‌కు తేలికైన డ్రానే ఉంటుంది.

## ఇంకా చెక్కుచెదరట్లేదు

రికార్డులెప్పటికీ శాశ్వతం కాదన్నది క్రీడారంగంలో ఉన్న సామెత. ఐతే అథ్లెటిక్స్‌లో కొన్ని రికార్డులకు ఈ మాట వర్తించదేమో! ఏళ్లు గడుస్తున్నా.. వాటి అంతు చూసే క్రీడాకారులు లేక చెక్కుచెదరకుండా ఉండిపోయాయి. 1983లో మహిళల 800మీ.ల పరుగులో చెక్ స్ప్రింటర్ జర్మిలా క్రటోచ్విలా సృష్టించిన రికార్డు.. ఇలా ఉండిపోయిన వ్యక్తిగత రికార్డుల్లోకెల్లా పురాతనమైంది. అప్పుడామె ఒక నిమిషం 53 సెకన్ల టైమింగ్‌తో రేసును పూర్తి చేసింది. ఇప్పుడు ఒలింపిక్స్‌లో పోటీపడుతున్న అథ్లెట్లు.. జర్మిలాకు చాలా దూరంలోనే ఆగిపోతున్నారు. ఇక 1985లో మహిళల 400మీ. పరుగులో జర్మనీ అథ్లెట్ మరిటా కోచ్ (47.6 సెకన్లు)ది కూడా ఇలాంటి రికార్డే. 1988 ఒలింపిక్స్‌లో మహిళల 100మీ.లో 10.54 సెకన్లు, 200మీ. పరుగులో 21.34 సెకన్ల టైమింగ్‌తో అదరగొట్టిన అమెరికా స్ప్రింటర్ ఫ్లోరెన్స్ గ్రిఫిత్ ఇప్పటికీ అత్యంత వేగవంతమైన మహిళగా కొనసాగుతోంది. 1986లో డిస్కస్‌త్రోలో జర్మనీ అథ్లెట్ జర్గెన్ స్కల్ట్ (74.08 మీ.).. 1991లో అమెరికా లాంగ్‌జంపర్ మైక్ పావెల్ (8.95 మీ.) సృష్టించిన రికార్డులు కూడా రజతోత్సవాన్ని పూర్తి చేసేసుకున్నాయి. ఈసారి రియోలో వీటిలో దేనికైనా మోక్షం లభిస్తుందేమో చూడాలి!
















## భారత బాక్సర్లకు కఠిన డ్రా



వరుసగా రెండు ఒలింపిక్స్‌లో పతకం అందించిన బాక్సింగ్‌లో భారత్‌కు ఈసారి కష్టమే. గత ఒలింపిక్స్‌లో 8 మంది బాక్సర్లు పోటీ పడగా.. ఈసారి ముగ్గురే బరిలో ఉన్నారు. ఆ ముగ్గురికి కఠిన డ్రా ఎదురైంది. పతకావకాశాలు ఎక్కువగా ఉన్న శివ థాపా (56 కిలోలు) తొలి రౌండ్లో లండన్ ఒలింపిక్స్ పసిడి పతక విజేత ఆరో సీడ్ రోబిసి రమిరెజ్ (క్యూబా)ను ఢీకొననున్నాడు. ప్రపంచ ఛాంపియన్ షిప్‌ల్లో కాంస్య పతక విజేతలైన వీరిద్దరు 2010 యూత్ ఒలింపిక్స్‌లో పోటీపడ్డారు. అప్పుడు రమిరెజ్ గెలిచాడు. భారత బాక్సర్లలో వికాస్ యాదవ్‌కు మాత్రమే సీడింగ్ లభించింది. 75 కిలోల విభాగంలో ఏడో సీడ్‌గా బరిలో దిగనున్న వికాస్.. తొలి రౌండ్లో 18 ఏళ్ల చార్లెస్ కాన్వెల్‌తో తలపడతాడు. మనోజ్ కుమార్ (64 కిలోలు) తొలి రౌండ్లో గత ఒలింపిక్స్‌లో కాంస్య పతక విజేత ఎవాల్డస్ పెట్రాకస్‌ను ఢీకొంటాడు. 2008లో విజేందర్ (75 కిలోలు), 2012లో మేరీకోమ్ (51 కిలోలు) కాంస్య పతకాలు గెలిచిన సంగతి తెలిసిందే.

## గన్ ఘన మోగేనా...

- షూటింగ్‌లో నేడు రెండు పతకాంశాలు
- బరిలో జీతు, అపూర్వి, అయోనికా

ఒలింపిక్స్‌లో భారత్ ఎన్ని పతకాలు గెలుస్తుంది..? లండన్ ఒలింపిక్స్‌లో సాధించిన ఆరు పతకాల రికార్డును అధిగమిస్తుందా..? పది పతకాల లక్ష్యాన్ని చేరుకుంటుందా..? ఒలింపిక్స్ ఆరంభానికి ముందు ఇలాంటి ఎన్నో ప్రశ్నలు..? ఆశలు బోలెడు కానీ.. కచ్చితంగా ఇన్ని గెలవగలమని చెప్పలేని పరిస్థితి. ఐతే ఒక్కరిపై మాత్రం ఎనలేని విశ్వాసం. కచ్చితంగా పతకం తేగలడన్న నమ్మకం. ఆ ఒక్కడి పోరాటం పోటీల తొలిరోజే ఆరంభం కానుంది. షూటింగ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో జీతు రాయ్ పోటీ శనివారమే. మరి అతడు భారత పతక ఖాతాను ఘనంగా ఆరంభిస్తాడా..!

షూటింగ్‌లో రెండు పతకాశాంల్లో శనివారం భారత్ పోరు జరగనుంది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో జీతు బరిలో దిగనుండగా..




10మీ ఎయిర్ రైఫిల్‌లో అపూర్వి చెండేలా, అయోనికా పాల్ అదృష్టం పరీక్షించుకోనున్నారు. ముగ్గురిలో ప్రధానంగా అందరి దృష్టి జీతుపైనే. 10మీ ఎయిర్ పిస్టల్‌లో ప్రస్తుతం ప్రపంచ టాప్-3 షూటర్ జీతు. ఈ విభాగంలో నిలకడగా విజయాలు సాధిస్తున్నాడు. గత రెండేళ్లలో జరిగిన ప్రపంచకప్‌ల్లో ఒక్కో స్వర్ణం, రజతం, కాంస్యం గెలిచాడు.

ఆశలు జీతుపైనే ఉన్నాయిగానీ.. తొలి పతకం గెలిచే అవకాశం మహిళలకే ఉంది. జీతు పోరాటం కంటే ముందే 10 మీ ఎయిర్‌రైఫిల్‌లో అపూర్వి, అయోనికా బరిలో దిగనున్నారు. 2008లో అభినవ్ బింద్రా స్వర్ణం సాధించిన స్ఫూర్తితో షూటింగ్‌ను కెరీర్‌గా ఎంచుకున్న అపూర్వి పతకం గెలిచినా ఆశ్చర్యం లేదు. ప్రస్తుతం ఈ విభాగంలో ప్రపంచ రికార్డు ఆమెదే. నిరుడు జరిగిన ప్రపంచకప్‌ల్లో ఒకసారి రజతం, మరోసారి కాంస్యం గెలిచిన ఆమె మంచి ఫామ్‌లో ఉంది. అయోనికా పాల్ కూడా సత్తాగల షూటరే. షూటింగ్‌లో తొలి రోజు జరిగే రెండు విభాగాల్లో క్వాలిఫయింగ్, ఫైనల్ పోటీలు ఒకే రోజు ముగుస్తాయి. మరి ముగ్గురిలో పతక గురి ఎవరిదవుతుందో..! మరోవైపు మహిళల 48 కిలోల వెయిట్ లిఫ్టింగ్‌లో మీరాబాయి బరిలో దిగనుంది. ఆమె సంచలనం సృష్టిస్తుందేమో చూడాలి.

**హాకీ పోరు నేటి నుంచే:** ఒలింపిక్స్‌లో హాకీలో భారత పోరాటం శనివారం ఆరంభం కానుంది. గ్రూప్-బి తొలి పోటీలో భారత బృందం.. ఐర్లాండ్‌ను ఢీకొననుంది. మెరుగైన సన్నాహకం కోసం భారత హాకీ జట్టు ఒలింపిక్స్ ఆరంభోత్సవానికి కూడా దూరమైంది. నాలుగేళ్ల క్రితం ఆఖరి స్థానంతో నిరుత్సాహపరిచిన జట్టుపై ఈసారి ఆశలు చాలానే ఉన్నాయి. తొలి పోరులో విజయంతో భారత జట్టు విశ్వాసంగా కీలక సమరాలకు సిద్ధంగా కావాలని ఆశిస్తోంది.

శ్రద్ధాంజలి



మాకు మార్గదర్శకులు,
మా జీవితాలకు మంచి బాటలు వేసిన
మీరు ఆకస్మికంగా మా నుండి దూరం
కావడం విచారకరం. అనునిత్యం
చిరునవ్వుతో పలకరిస్తూ
భువి నుండి దివికేగిన
శ్రీ కొత్త నరసింహారావు గారి
పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,
భగవంతుని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో

శ్రీ కొత్త నరసింహారావు గారు
జననం : 14-1-1936, మరణం : 5-8-2016
ఆత్కూరు, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా

కూతుళ్ళు - అల్లుళ్ళు
అప్పల ధనలక్ష్మి – బాలకృష్ణ
మానేపల్లి వెంకట సరస్వతి – సుధీర్

కుమారులు - కోడళ్ళు
శ్రీనివాసరావు – చంద్రికారాణి
కృష్ణసాగర్ – కృష్ణవేణి

మనవళ్ళు, మనవరాళ్ళు
సోమశేఖర్, నాగవెంకటరామ్‌ప్రసాద్, అనిల్‌కుమార్, నాగసాయి మౌనిక,
చైతన్యలక్ష్మి, సాయిశ్రీ ప్రియాంక, టి. నాగరాజు
సోదరి : చీదెళ్ళ వజ్రాణి, బావమరిది : చీదెళ్ళ వెంకటరామచంద్రరావు

## పుష్కర నగరాల్లో యువ సేవ

**రాజధాని డెస్క్ :** పుష్కర యాత్రీకులకు సేవలం దించడానికి దాదాపు 800 మంది యువతీయువకులు సన్నద్ధమయ్యారు. 12 రోజుల పుష్కరాల సమయంలో వీరు భక్తులకు మంచినీటి ప్యాకెట్లు పంచటం, రహదారి ట్రాఫిక్ జాం నిరోధించడానికి జిల్లా యాంత్రాంగంతో కలిసి పని చేయమన్నారు. వీరిలో ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి, కె.ఎస్.ఎన్.సి కళాశాలల నుండి ఇంటర్, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్థులు పాల్గొంటారు. నగరంలోని మరిన్ని కళాశాలల విద్యార్థులు అక్షయ పాత్ర నిర్వాహకులుతో కలిసి భోజన సదుపాయాలను కల్పించనున్నారు. 500 మంది ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి వాలెంటీర్లు సహాయాన్ని అందించడానికి ముందుకు వచ్చారని కె.బి.ఎన్ కళాశాల ప్రిన్సిపల్ కె.కృష్ణమూర్తి తెలిపారు. నగర విద్యార్థులంతా ప్రభుత్వ ప్రైవేట్ గోడలకు చిత్రాలతో అలంకరించనున్నారు. 'యువత సంక్షేమం' అనే సంస్థ నుంచి 14 మంది ముస్లిం యువత పుష్క రాల సమయంలో సహాయమందించటానికి సన్నద్ధమైనట్లు సంస్థ అధ్యక్షుడు ఫారబ్‌శుబ్లీ తెలిపారు.

## పుష్కర యాత్రికులకు మెరుగైన సేవలు

**విజయవాడ కార్పొరేషన్ :** పుష్కరాల సందర్భంగా విధులు నిర్వహించే అధికారులు మరింత జాగ్రత్తతో ముందుకు సాగాలని, ఎటువంటి అవాంతరాలు, ఘటనలు జరగకుండా బాధ్యత వహించాలని డీఎంఏ కన్నబాబు, పుష్కరాల ప్రత్యేక అధికారి రాజశేఖర్ పేర్కొన్నారు. పుష్కరాల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందితో నగరంలోని ఐవి ప్యాలెస్‌లో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజమండ్రి గోదావరి పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని కృష్ణా పుష్కరాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేసేందుకు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. భక్తులకు అన్నిరకాల సేవలు అందించాలన్నారు. మెరుగైన పారిశుద్ధ్య పనులు నిర్వహించి ఎటువంటి అపరిశుభ్రమైన వాతావరణం నెలకొనకుండా చూడాలని చెప్పారు.




## పుష్కరాల్లో చేయాల్సినవి

1. అన్నదానం చేస్తే... దరిద్రం పోతుంది. రుణబాధ తగ్గుతుంది.
2. వస్త్రదానం చేస్తే... ఆయుషు పెరుగుతుంది.
3. భూమి దానం చేస్తే... బ్రహ్మలోక ప్రాప్తి. ఈశ్వరుడిని దర్శన ప్రాప్తి.
4. పాలు దానం చేస్తే... అతినిద్ర అరికట్టబడుతుంది.
5. పెరుగు దానం చేస్తే... ఇంద్రియనిగ్రహం కలుగుతుంది.
6. కొబ్బరికాయను దానం చేస్తే అనుకున్న కార్యం నెరవేరుతుంది.
7. తేనే దానం చేస్తే... పుత్రసంతానం కలుగుతుంది.
8. ఉసిరికాయను దానం చేస్తే... ధనప్రాప్తి.అష్టైశ్వర్యాలు కలుగుతాయి.
9. బియ్యం దానం చేస్తే... సకల పాపాలు తొలగిపోతాయి.
10. నెయ్యి, నూనె దానం చేస్తే... ఆరోగ్యదాయకం. రోగాలు తగ్గుతాయి.
11. బంగారం దానం చేస్తే... కుటుంబానికి ఉన్న దోషాలు తొలగుతాయి.
12. వెండిని దానం చేస్తే... మానసిక ప్రశాంతత కలుగుతుంది.
13. పండ్లను దానం చేస్తే...

బుద్ధి, సిద్ధి కలుగుతాయి. ఇలా ప్రతి దానానికి ఒక ఫలితం ఉందని మన పురాణాలు చెపుతున్నాయి. అలా అని అతి దానాలు కూడా మంచిది కాదు. దానం అనేది మనకు ఇవ్వడం నేర్పుతుంది.

# చిన్న సమస్య కూడా రాకూడదు

## – పుష్కరాల ఏర్పాట్లపై టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు



**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** పుష్కరాలలో ఎక్కడా చిన్న సమస్య కూడా పుష్కరాలలో కాకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. యాత్రికులు, ప్రజాసేవకు పుష్కరాలు ఒక అవకాశమని, సమర్థతను నిరూపించుకోవడానికి ఇదే మంచి తరుణమన్నారు. పుష్కరాలను పురస్కరించుకుని కృష్ణా, గుంటూరు, కర్నూలు జిల్లాల కలెక్టర్లు మంత్రులు, ఇతర అధికారులతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పుష్కరాల నిర్వహణ పనుల్లో ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఏర్పాట్లు, సదుపాయాల పట్ల ప్రజల్లో సంతృప్తి నెలకొనాలని, ప్రభుత్వం సకల సౌకర్యాలను చాలా బాగా కల్పించారనే భావనను కలుగచేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా విధులను నిర్వ హించా లన్నారు. అలమట్టి, జూరాల నుండి పెద్ద ఎత్తున ఇన్‌ఫ్లో వస్తోందని, అన్ని రిజర్వాయర్లను వరద నీటితో నింపుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పుష్కరాలకు నీటి విడుదలపై జలవనరులశౄల సిద్ధం చేసుకున్న పుష్కర ప్రణాళికను అమలు చేయాలని ఆయన ఆదేశించారు. వరద నీరు సముద్రంలోకి వృధాగా పోరాదన్నారు. పుష్కర స్నానాలకు దారితీసే ఘాట్ల వద్ద బారికేడింగ్ పగడ్బందీగా ఉండాలన్నారు. ఘాట్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సుందరీకరణ పనులు పూర్తి చేయాలన్నారు. యాత్రికులు అధికంగా ఉండే ఘాట్ల వద్ద 'చంద్రన్న సంచార వైద్యశాలలు' (మెడికల్ యూనిట్లు) ఏర్పాటు చేయా లన్నారు. అత్యవసర మందులు, వైద్యం అందుబాటులో ఉంచాలన్నారు. వసతులు, సదుపాయాలపై ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచిరం ఇవ్వాలని ఆయన ఆదేశించారు. సౌకర్యాలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించాలన్నారు. మైక్రోసాఫ్ట్ మాడ్యూల్ టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి లోపం జరగకూడదని, ఏశాఖపై కూడా ఒక్క విమర్శ రాకుండా చూడాలన్నారు. ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తూ అందర్నీ అప్రమత్తంగా ఉంచాలన్నారు. ప్రతీ రోజూ తాను టెలికాన్ఫరెన్స్‌ను నిర్వహించడమే కాకుండా ప్రతి అధికారి, ఉద్యోగి పనితీరుకు రేటింగ్ ఇస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

# తుది దశలో రాజధాని ఘాట్లు



**రాజధాని ప్రతినిధి – తుళ్ళూరు :** నవ్యాంధ్రప్రదేశ్ నూతనరా జధానిలో నిర్మిస్తున్న పుష్కరఘాట్లను గుంటూరుజిల్లా పరిషత్తు ఛైరపర్సన్ షేక్ జానీమూన్, వైస్ ఛైర్మన్ వడ్లమూడి పూర్ణచంద్రరావులు పరిశీలించారు. వెంకటపాలెం మంతెన సత్యనారాయణ ప్రకృతి ఆశ్రమం వద్ద నిర్మిస్తున్న రెండు పెద్ద ఘాట్లను పరిశీలించి కొన్ని మార్పులు సూచించారు. తాళ్ళాయపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న రెండు ఘాట్లల మధ్య పిండప్రదానం చేసేందుకు వేదికను నిర్మిస్తున్నారు. భక్తు లకు సౌకర్యవంతంగా కిందకు దిగేందుకు మెట్లను నిర్మించాలని వైస్ ఛైర్మన్ పూర్ణచంద్రరావు గుత్తేదారు లకు సూచించారు. మరో నాలుగైదు రోజుల్లో పూర్తి స్థాయిలో ఘాట్ల నిర్మాణం పూర్తికానుందని చెప్పారు. అనం తరం తాళ్ళాయ పాలెంలోని శ్రీశైవక్షేత్రంలో కొలువుదీరిన కోటిలింగేశ్వరస్వామిని దర్శించారు. క్షేత్ర వ్యవస్థాపకుడు శివస్వామిని జానీమూన్, పూర్ణచంద్రరావులు కలుసుకొన్నారు. కరకట్టనుంచి క్షేత్రం వరకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలని శివస్వామి ఛైర్‌పర్సన్‌ను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వడ్లమూడ పద్మలత, జడ్పీటీసీ సభ్యుడు బెజవాడ నరేంద్రబాబు, తెదేపా నాయకులు బెల్లంకొండ నరసిహారావు, జొన్నలగడ్డ కిరణ్, ఉప్పలపాటి సాంబశివరావు, జొన్నలగడ్డ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు ప్రైవేటు స్థలాల్లో వాహనాల పార్కింగ్

**రాజధాని ప్రతినిధి – గుంటూరు :** కృష్ణా పుష్కరాల సందర్భంగా జిల్లాలోని 70 పుష్కర ఘాట్లకు సమీపంలోని ప్రైవేటు వ్యక్తులకు చెందిన స్థలాల్లో వాహనల పార్కింగ్ ఏర్పాటుత చేసేందుకు స్థలాలు గుర్తించినట్లు ఇన్‌చార్జ్ జేసీ ఎం. వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. దీనిపై ఆయా గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీల ద్వారా టెండర్లను ఈ నెల 4వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకూ స్వీకరిస్తామని తెలిపారు. తిరిగి అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు టెండర్లు తెరిచి హెచ్చు వేలం పాటదారుడికి అప్పగిస్తామని పేర్కొన్నారు. బస్సుకు రూ.75, కారుకు రూ.50చొప్పున, ద్విచక్ర వాహనాలకు ఉచితంగా పార్కింగ్ చేసుకునే పద్ధతిపై టెండర్లు నిర్ణయించినట్లు తెలిపారు. దీనిపై ఇతర సమాచారం కోసం పుష్కన ఘాట్లకు సంబంధించిన నాగార్జున సాగర్, రెంట చింతల, గురజాల, దాచేపల్లి, అచ్చంపేట, మాచవరం, అమరావతి, తుళ్ళూరు, దుగ్గిరాల, కొల్లిపర, కొల్లూరు,. భట్టిప్రోలు, రేపల్లె పోలీస్ స్టేషన్లలో సంప్రదించాలని సూచించారు.

## దుర్గా ఘాట్‌లో భద్రత చర్యలేవీ ?

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** పుష్కర పనులతో హడావుడిగా ఉన్న దుర్గాఘాట్‌కు రోజురోజుకూ సందర్శకుల తాకిడి పెరుగుతోంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో నని ఇరిగేషన్ అధికారులు ఆందోళన చెందు తున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు తలనీలాలు సమర్పించేందుకు దుర్గాఘాట్‌కు ఎదురుగా ఉన్న అరండల్ సత్రానికి చేరుగుతున్న పనులు, నదీ అందాలను తిలకించేందుకు వస్తున్నారు. నేరుగా నదిలో దిగుతున్నారు. భక్తులు నదిలోకి దిగకుండా పోలీసులు, దేవస్థాన సెక్యూరిటీ సిబ్బంది. చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు కోరుతున్నారు.

## దుర్గగుడి టోల్ ఫ్రీ నంబరు

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** కృష్ణా పుష్కరాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం దుర్గగుడి అధికారులు టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటుచేశారు. 1800 4259 099 నంబరు 24 గంటలూ అందుబాటులో ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు.

## భక్తులకు ఉచిత భోజనం

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** పుష్కరాల్లో భక్తులకు ఉచితంగా భోజన వసతి అందించేందుకు దాతలు విరివిగా ముందుకొస్తున్నారని జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు ఒక ప్రకటనలో తెలిపారు. పాటు టీటీడీ ఆధ్వర్యంలోనూ భక్తులకు ఉచితంగా భోజనం సరఫరా చేస్తారని ఆయన పేర్కొన్నారు.

## పాలు, మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లు

**రాజధాని – తాడేపల్లి :** జిల్లాలో పుష్కరాల సందర్భంగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయశాఖ సహాయ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. సీతానగరం ఘాట్ల సమీపంలో ఏర్పాటు చేస్తున్న పిండప్రధాన షెడ్లను డిప్యూటీ కమిషనర్ సురేష్‌బాబుతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏప్లస్ ఘాట్లలలో పిండప్రధాన షెడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒకే సారి 140 మంది పిండిప్రధానం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అమరావతిలో ఆరుషెడ్లలో ఒకేసారి 300 మంది పిండప్రధానం చేసుకునే విధంగా ఏర్పాటు చేశామన్నారు. పురోహితులకు గుర్తింపు కార్డులు ఇచ్చామని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ సురేష్‌బాబు, రాజ రాజేశ్వరి దేవస్థానం కార్యనిర్యాహణాధికారి సత్యన్నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# బీజేపీ మత రాజకీయాలు

## – కాషాయదళం ఉచ్చులో పడొద్దని ముస్లింలకు మమత విజ్ఞప్తి



**రాజధాని – కోల్‌కతా :** ఎన్‌డీఏ ప్రభుత్వం విచ్ఛిన్నకర రాజకీయాలకు పాల్పడుతోందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విమర్శించారు. బీజేపీ వలలో పడవద్దని ముస్లిం మైనారిటీలకు ఆమె విజ్ఞప్తి చేశారు. భారత దేశం ఉమ్మడి కుటుంబం వంటిదని, దశాబ్దాలుగా అనేక మతాల వారు ఇక్కడ సోదరులుగా జీవిస్తున్నారని మమత అన్నారు. బీజేపీ ప్రభుత్వం అనేక మార్గాల ద్వారా దేశంలో మతసామరస్యతకు విఘాతం కలిగిస్తున్నదని మమత విమర్శించారు.

ప్రజలను విభజించడమే పనిగా పెట్టుకున్నదని మండి పడ్డారు. దేశంలో ఆవుల గణన చేపట్టిందని, ఛాందసవాదాన్ని వ్యాప్తి చేస్తోందని ఆరోపించారు. ఇది కేవలం ముస్లిం మైనార్టీలపై దాడి మాత్రమే కాదని, క్రైస్తవులు, దళితులపైనా దాడి చేస్తోందని వ్యాఖ్యానించారు. అనేక రకాల మతాల ప్రజల అభివృద్ధిపై ఆసక్తి చూపని బీజేపీ... వారిలో చీలికను కోరుకుంటున్నదని, అందుకోసం అనేక రకాల కుతంత్రాలకు పాల్పడుతోందని ఆరోపించారు. మమతా బెనర్జీ ఇక్కడ మైనారిటీల కార్యక్రమంలో ప్రసం గించారు. బీజేపీ మతోన్మాద, విచ్ఛిన్నకర రాజకీయ వలలో చిక్కుకోవద్దని ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నానని మమత అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి బీజేపీ ఫేస్‌బుక్, ట్విటర్ వంటి సామాజిక మీడియాను ఉప యోగించుకుంటున్నదని చెప్పారు. కాషాయ దళాలు ఏమి చెప్పినా వినొద్దని, మన సోదరుల్లో ఒకరు అనారోగ్యానికి గురైతే ఇతర సోదరులు ఎవరూ ఆదుకోబోరని హెచ్చరించారు. ముస్లిం మైనారిటీ ప్రకటించారు. అలియా వర్సిటీలో అమ్మాయిల కోసం కొత్తగా హాస్టల్‌ను, హజ్ సతి మొబైల్ ఆప్‌ను మమతకొని వరాలు ప్రకటించారు. అలియా వర్సిటీలో అమ్మాయిల కోసం కొత్తగా హాస్టల్‌ను, హజ్ సతి మొబైల్ ఆప్‌ను మమత ప్రారంభించారు. కొన్ని కుంటి సాకులతోమ మైనారిటీల అభివృద్ధికి సంబంధించిన నిధులను కేంద్రం నిలిపివేసిందని విమర్శించారు. గతవారం తాను న్యూఢిల్లీ వెళ్లానని, మైనారిటీల నిధులు ఎందుకు ఆపారని ఆరా తీశానని. ఇందుకు అనేక కుంటిసాకులు చెప్పారని మమత తిట్టిపోశారు. నిధుల కేటాయింపు కోసం ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్ పనిచేయడం లేదని సమాధానం చెబుతున్నారని అన్నారు. అసలు వెబ్ పోర్టల్‌లో సమస్యలేమిటని ప్రశ్నించారు. కేంద్రం తనను తాను ప్రచారం చేసుకోవడానికి ప్రతిరోజూ వార్తాపత్రికలకు ప్రకటనలు ఇస్తున్నదని గుర్తుచేశారు.

# యూపీలో ఆవు రాజకీయాలు

## –గోవధ పేరుతో ముస్లిం ఇల్లు ధ్వంసం

**(ముజఫర్‌నగర్) :** ఉత్తరప్రదేశ్‌లో ఆవు రాజకీయాలు వేడెక్కాయి. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకు హిందూ మతోన్మాదులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. గోవధ అంటూరోజుకో దాడికి పాల్పడుతున్నారు. ముస్లింలు, దళి తులను లక్ష్యంగా చేసుకున్నారు. హింసకు దిగుతున్నారు. ముస్లింల ఇళ్లను ధ్వంసం చేస్తున్నారు. తాజాగా సాయంత్రం యూపీలోని ముజఫర్‌నగర్ జిల్లా కద్లీ గ్రామంలో ఆవును చంపారన్న ఆరోపణపై ఓ ముస్లిం ఇంటిపై అల్లరి మూకలు దాడిచేశారు. ఆ ఇంటి యజమానిని పోలీసులు అరెస్టు చేశారు. దీనితోపాటు దాడికి పాల్పడిన నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇంతవరకూ ఎవరినీ అరెస్టు చేయలేదు. దీంతో కద్లీ గ్రామంలో ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. తాను, తన కుబుంబ సభ్యులు గోవధకు పాల్పడ్డారన్న ఆరోపణతో జిషన్ ఖురేషీ ఇంటిబయట స్థానికులు ఆందోళనకు దిగడంతో గొడవ ప్రారంభమైందని పోలీసులు చెప్పారు. ఖురేషీ ఇంటిని అల్లరిమూకలు ధ్వంసం చేశాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చినట్లు వివరించారు. ఖురేషీ ఇంటిని దహనం చేసినట్టు ముందుగా వార్తలు వచ్చాయి. ఈ వార్తలను ఎస్ఎస్‌పీ దీపక్ కుమార్ ఖండించారు. అలాంటి ప్రయత్నమేదీ అక్కడ జరగలేదని ఆయన చెప్పారు. గోవధ ఆరోపణలపై ఖురేషీ కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు వెల్లడించారు. ఖురేషీని అరెస్టు చేసినట్టు ఎస్ఎస్‌పీ తెలిపారు. సెక్షన్ 147, సెక్షన్ 427, సెక్షన్ 452 కింద అల్లరిమూకలపైనా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు ఆయన వివరించారు. కద్లీ గ్రామంలో భారీగా పోలీసు బలగాలను మోహరించినట్టు పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు

## – విశాఖలో అంతర్జాతీయ తెలుగు ఉత్సవాలకు సిద్ధం : మంత్రి గంటా

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** రాజమహేంద్రవరంలో త్వరలోనే తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు.పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లనుబంధ మండలి వెంకటకృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మలేషియా తెలుగు సంఘం అధ్యక్షుడు దాతుక్ అచ్చయ్య కుమార్‌రావుకు 'సంస్క ృతి పురస్కారాన్ని' అందించారు. కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ విశాఖపట్నంలో త్వరలో అంతర్జాతీయ స్థాయి తెలుగు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ 200 ఏళ్ల కిందట తెలుగు నేల విడిచిపెట్టినా.. ఇప్పటికీ తెలుగు భాషలోనే వ్యవహారాలు సాగిస్తున్న మలేషియా ప్రజల స్ఫూర్తిని ఇక్కడి ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు.

ఫ్రాన్స్‌కు చెందిన డాక్టర్ డానియేల్ నాజర్స్ ( దక్షిణాసియా, హిమాలయా స్టడీస్, ఓరియంటల్ లాంగ్వేజెస్ విభాగం సహాయ ఆచార్యులు) తెలుగులో ప్రసంగించి ఆశ్చర్యపరిచారు. చెరుకూరి సత్యనారాయణ రూపొందించిన 'కృష్ణాతీరం' దృశ్య శ్రవణ ముద్రిక, ఘుంటా విజయ్‌కుమార్ రచించిన 'కృష్ణాపుష్కర మహత్యం' పుస్తకాలను మంత్రి గంటా ఆవిష్కరించారు.

## పటిష్ట బందోబస్తు మధ్య ప్రారంభోత్సవాలు

**రాజధాని ప్రతినిధి ; (తుళ్ళూరు) :** తాత్కాలిక సచివాలయంలో మూడు శాఖలకు చెందిన మంత్రులు తన కార్యాలయాల ప్రారంభోత్స వాలకు రావడంతో పోలీసులు పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాట్లు చేవారు. ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తన ఛాంబరును ప్రారంభించబోయే ముందుగా డాగ్‌స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. డీజీపీ సాంబశివరావు, ఐజీ సంజయ్, ఇతర ఉన్నతా అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఆలయాల వద్ద పటిష్ట చర్యలు

**రాజధాని ప్రతినిధి,(గుంటూరు) :** పుష్యరాల సందర్భంగా ఆలయాలను దర్శించే భక్తులకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు ఏఎస్పీ వైటీనాయుడు అన్నారు. జిల్లా పోలిసు కార్యాలయలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాలులో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కేవీ శ్రీనివాస్, ఆలయాల ఈఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ పోలిసు, దేవాదాయశాఖ,రెవెన్యూ సమన్వయంతో పనిచేసి పుష్యరాలను విజయవంతం చేయవచ్చన్నారు. ఈక్రమంలో ఆలయాల వద్ద క్యూలైన్లు, ప్రవేశ, తిరిగి వెళ్లేమార్గల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకూండా చర్యలు తీసుకోవాలన్నారు. దేవాలయాల వద్ద పొలిసు సిబ్బందితో పాటు ఎన్‌సీసీ, స్కౌడ్స్, రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఏసీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బంది కలగకుండా

## ఐదేళ్లలో రెట్టింపు నిరుద్యోగులు

**ఏఎన్‌యూ :** వచ్చే ఐదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా యువత భారీగా ఉద్యోగాలు కోల్పేయే ప్రమాదం ఉందని గ్లోబల్ బిజినెస్ విశ్లేషకుల పాపారావు అభిప్రాయపడ్డారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కామర్స్ మేనేజ్‌మెంట్ కళాశాలలో భారత ఆర్థిక వ్యవస్థలో ఎత్తుపల్లాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అనేక దేశాలు వస్తు సేవల రంగంలో అధికంగా యాంత్రాలు వినియోగించడం వల్ల పెద్దసంఖ్యలో ఉద్యోగాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. సింగపూర్, చైనా , తైవాన్ దేశాలు తయారీ పరిశ్రమల ఆధారంగా వస్తుసేవల పరిశ్రమలను నెలకొల్పడం వల్ల అభివృద్ధిని సాధించాయన్నారు. మనదేశంలోనూ సేవల విభాగంలో యాంత్రీకరణ ప్రవేశపెట్టడం వల్ల ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కామర్స్ విభాగాధిపతి ఆచార్య శివరామప్రసాద్, ప్రిన్సిపల్ రాజు, ఆచార్య నూర్‌బాషా, ఆచ్యార జీవీ చలం పాల్గొన్నారు.

## నేషనల్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా బాజీ షరీఫ్

**రాజధాని ప్రతినిధి–గుంటూరు:** నేషనల్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల అధ్యక్షులుగా క్రోసూరు మండలానికి చెందిన బాజీ షరీఫ్ నియమింతులయ్యారు. ఈ మేరకు కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు భరత్‌భూషణ్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ప్రజలను చైతన్యపరిచేందుకు కృషి చేస్తారని చెప్పారు. నేటీ సమాజంలో అవినీతి పెరిగిపోవడం వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరమని, బాజీ షరీఫ్ నియామకం పట్ల కౌన్సిల్ సభ్యులు అభినందించారు.

# అమరావతిలో సిద్ధార్థ విద్యాసంస్థలు

## – స్థలం కేటాయించాలని కోరిన యాజమాన్యం

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** అమరావతిలో అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో విద్యాసంస్థలు ఏర్పాటు చేసేందుకు సహకరించాలని విజయవాడ సిద్ధార్థ విద్యాసంస్థల అకాడమీ బృందం సీఎం చంద్రబాబు కల్సివిజ్ఞప్తి చేశారు. సిద్ధార్థ అకాడమి అధ్యక్ష, కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, పి.లక్ష్మణరావు, సి. నాగేశ్వరరావు తదితరుల బృందం ముఖ్యమంత్రిని కల్సితమకు రాజధానిలో భూమి కేటాయిస్తే ఇంటర్నేషనల్ స్కూల్, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఒకటి ప్రారంభిస్తామని తెలిపారు. సిద్ధార్థ అకాడమీకి విజయవాడ సమీప ప్రాంతాల్లో 18 విద్యాసంస్థలున్నాయని, నైపుణ్యంతో కూడిన విద్యను బోధిస్తామన్న పేరు తమ విద్యాసంస్థలకు వుందని తెలిపారు. పరిశీలిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కృష్ణా పుష్కరాలను విజయవంతం చేయటానికి తోడ్పాటునందించాలని, విద్యార్థులను భాగస్వాములను చేయాలని కోరారు.

సిద్ధార్థ కళాపీఠం తరపున సాంస్కృతిక ప్రదర్శనలకు సహకరిస్తామని, అలాగే ప్రభుత్వం పుష్కరాల సందర్భంగా నిర్వహించే సృజనాత్మక పోటీలకు తమ సహకారం వుంటుందని వారు సీఎంకు వివరించారు. బౌద్ధ, తెలుగు సంస్కృతి సమపాళ్ళగా నిర్మించే అమరావతి విద్యాకేంద్రంగా విరాజిల్లుతుందని ఈసందర్భంగా ఆకాంక్షించారు.

# గుజరాత్ సీఎం రాజీనామా



**రాజధాని – గాంధీనగర్ :** రిజర్వేషన్ల ఉద్యమం, దళితులు, మైనారిటీలపై దాడులు ముచ్చెమటలు పోయించడంతో గుజరాత్ ముఖ్యమంత్రి ఆనందిబెన్ పటేల్ తన పదవికి రాజీనామా చేశారు. వయసు రీత్యా తనను సీఎం పదవి నుంచి తప్పించాలనీ బీజేపీ నాయకత్వాన్ని ఆమె కోరారు. మోడీ తర్వాత సీఎం పగ్గాలు చేపట్టిన ఆనందిబెన్ రాష్ట్రంలో బీజేపీని పటిష్టమంతం చేయడంలో విఫలమైనట్టు అధిష్టానం భావించింది. ఒకవైపున రిజర్వేషన్ల కోసం పటేళ్ల ఆందోళన, మరోవైపు సంఘ్‌పరివార్ శక్తుల ఆగడాలు ముఖ్యమంత్రికి నిద్రలేకుండా చేశాయి. తాజాగా గోసంరక్షణ సమితి పేరుతో దళితులపై దాడులు గుజరాత్ ప్రతిష్టను మసకబారేలా చేశాయి. రాష్ట్రంలోనూ, దేశవ్యాప్తంగా ఆందోళనలు, విమర్శలు వెల్లువెత్తాయి. బీజేపీయే తర పార్టీలన్నీ ఆనందిబెన్‌ను, ప్రధాని మోడీని తిట్టిపోశాయి. సొంతపార్టీ నాయకులను సైతం ఆమె మెప్పించి లేకపోయారు. దీంతో సీఎం పదవి నుంచి ఆనందిబెన్‌ను తప్పిస్తున్నట్లు ఇటీవల కాలంలో వార్తలు వెలువడ్డాయి. తాజాగా గుజరాత్ అనేక సమస్యలు చుట్టుముట్టడం, వచ్చేఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కొత్త ముఖానికి సీఎం బాధ్యతలు కట్టబెట్టాలని బీజేపీ పెద్దలు భావించారు. ఆ క్రమంలోనే సీఎం పదవికి ఆనందిబెన్ రాజీనామా చేశారు. ఆనందిబెన్ రాజీనామా తమకు అందిందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ప్రకటించారు. సీఎం బాధ్యతల నుంచి తనను తప్పించాలని అధిష్టానానికి ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియాలో పెట్టి సంచలనం సృష్టించారు. యువతకు అవకాశం ఇవ్వాలని తాను తప్పుకుంటున్నట్టు పేర్కొన్నారు. నవంబరు నాటికి ఆనందిబెన్ పటేల్ రాజీనామాపై బీజేపీ పార్లమెంటరీ పార్టీల్లో నిర్ణయం తీసుకుంటామని అమిత్‌షా చెప్పారు. సీఎం రేసులో నితిన్ పటేల్, విజయ్ రూపాణి ఉన్నట్టు వార్తలు వచ్చాయి.

# నూతన సీఎంగా 'రూపానీ' బాధ్యతలు



**అహ్మదాబాద్ :** గుజరాత్ ముఖ్య మంత్రిగా... బీజేపీ పార్టీ అధ్యక్షుడు విజయ్ రూపానీ ఎంపికయ్యారు. బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి గడ్కారీ సమక్షంలో జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు ఆనందీబెన్ వారసుడిగా... రూపానీని ఎన్నుకున్నారు. చివరి నిమిషందాకా సీనియర్ నేత నితిన్ పటేల్ పేరు ప్రముఖంగా వినిపించింది. అటు అమిత్ కూడా పార్టీ ముఖ్యనేతలతో తీవ్ర చర్చలు జరిపారు. రూపానీని ప్రకటించేంతవరకు రెండు పేర్లపై (నితిన్ , రూపానీ) తర్జనభర్జనలు జరిగాయి. అయితే భేటీ ప్రారంభమైన వెంటనే... రూపానీ పేరును గడ్కారీ ప్రకటించారు. దీనికి ఎమ్మెల్యేలందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. నితిన్‌ను డిప్యూటీ సీఎంగా ఎంపిక చేశారు. ఆనందీబెన్ పటేల్ రాజీనామా ప్రకటించిన తర్వాత సీఎం ఎంపికపై బీజేపీ అధిష్టానం తీవ్ర కసరత్తు చేశాక రూపానీ పేరును ప్రకటించింది.

# ప్రత్యేకహోదా ఇవ్వాల్సిందే

## లోక్‌సభలో వైసీపీ ఎంపీల ఆందోళన

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకహోదాపై వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు లోక్‌సభలో ఆందోళన చేపట్టారు. తక్షణమే ఏపీకి ప్రత్యేక హోదాపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లోక్‌సభలో వెల్‌లోకి దూసుకెళ్లి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రత్యేకహోదాపై వైసీపీ ఎంపీలు దిగువసభలో ఆందోళన కొనసాగిస్తున్నారు. తమ డిమాండుకు స్పందిచాలని, సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏపీకి ప్రత్యేకహోదా ఎప్పటిలోగా ఇస్తారో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని వైసీపీ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి జీవో అవర్‌లో లేవనెత్తారు. ఒకవైపు సభ కార్యక్రలాపాలు కొనసాగుతున్నా వైసీపీ సభ్యులు మాత్రం వెల్‌లో నిలబడి ప్రత్యేకహోదా కోసం నినాదాలు చేశారు. వైవీ సుబ్బారెడ్డి సహా ఆ పార్టీ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి, బుట్టా రేణుక ఆందోళన చేసిన వారిలో ఉన్నారు. వైసీపీ సభ్యుల డిమాండ్‌కు ప్రభుత్వం స్పందించకపోవడంతో వారు సభ నుంచి వాకౌట్ చేశారు. అంతకుముందు వారు పార్లమెంటు ఆవరణలో ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని, త్ర్యేకహోదా ఏపీ హక్కుంటూ నినాదాలు చేశారు. ఉమ్మడి పౌరస్మృతి యోచన వద్దు:కాంగ్రెస్ ఉమ్మడి పౌరస్మృతి వ్యవహారాన్ని న్యాయ కమిషనర్‌కు పంపాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాన్ని కాంగ్రెస్ సభ్యుడు లోక్‌సభలో తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది ముస్లింలకు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టంచేశారు. ఈ ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సభ్యుడు ఎంఐ షానావాజ్ ఈ అంశాన్ని జీవోఅవర్‌లో ప్రస్తావించారు.

అన్ని అంశాల్లో నేరపూరిత చట్టాలను ముస్లింలు అంగీకరించారని, దేశం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటుంటే పౌరచట్టాలను ఎందుకు బలవంతంగా రుద్దుతుందో అర్థంకావడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ముస్లింల మనోభావాలను ఎందుకు దెబ్బతీస్తారు? అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ముస్లింలు షరియా, ఇస్లామిక్ చట్టాలను విశ్వసిస్తారని గుర్తు చేశారు.

**సామాజిక అత్యాచారంపై సీబీఐ విచారణ:**

బీజేపీ బీజేపీ సభ్యుడు యోగి ఆదిత్యనాథ్ బులందషహర్ సామూహిక అత్యాచారం అంశాన్ని లేవనెత్తారు. గ్రేటర్ నోయిడాలోనూ ఇదే తరహా ఆ ఘటన చోటుచేసుకున్నదని అన్నారు. రాజకీయాలు నేరపూరితం కావడంతో ఉత్తరప్రదేశ్‌లో మహిళలపై నేరాలు ఆందోళనకరస్థాయిలో పెరిగిపోయాయని విమర్శించారు. బీజేపీ సభ్యుని ఆరోపణలపై సమాజ్‌వాదీపీర్టీ ఎంపీలు తీవ్రంగా మండిపడ్డారు. వారి నిరసనల మధ్యే విచారణ జరిపించాలని ఆదిత్యనాథ్ డిమాండ్ చేశారు.

మరోవైపు, ఎల్‌జేపీ సభ్యుడు చిరాగ్ పాశ్వాన్, ఆర్‌జేడీ బహిస్కృత నేత పప్పుయాదవ్ బీహార్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పించారు. దళిత విద్యార్థులపై ఇటీవల జరిగిన దాడులను వారు ప్రస్తావించారు. మద్యపానంపై నిషేధం విధించడాన్ని ప్రస్తావిస్తూ బీహారు ప్రభుత్వం నల్లచట్టాలను అమలు చేస్తోందని పప్పుయాదవ్ ఆరోపించారు. హిట్లర్, ఛెంగిజ్‌ఖాన్ పాలనను నితీష్ మరపిస్తున్నారని మండిపడ్డారు.

# ద్రవ్యోల్బణంపై జీఎస్‌టీ ప్రభావం ఉండదు

## –కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడి

**న్యూఢిల్లీ:** ఏకీకృత పన్ను విధానంగా పేర్కొంటున్న సరుకు, సేవల పన్ను (జీఎస్‌టీ)ను2017 ఏప్రిల్ ఒకటో తేది నుంచి అమలు చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిత్వ శాఖ తెలిపింది. అయితే జీఎస్‌టీ రేటు 18 నుంచి 20 శాతం మేర ఉన్నా ద్రవ్యోల్బణం పై ప్రభావం చూపవచ్చని మిత్రపక్షాలు అందోళన చెందుతుండగా అటువంటి ప్రభాంమేదీ ఉండదని అన్నారు. ఆర్థిక మంత్రిత్వంవ శాఖ కార్యదర్శి అశోక లావాస్ విలేకరుతో మాట్లాడుతూ ధరల పెంపు ముప్పు ఉందని, జీఎస్‌టీ అమలుకు అందరూ సహకరించాలని కోరారు. ద్రవ్యోల్బణానికి సంబంధించిన ఆందోళనలతో సహా అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక రేటును ఖరారు చేయనున్నాయని తెలిపారు. ప్రపంచంలో అతి పెద్ద మార్కెట్‌లో దేశం నిలి చేందుకు విలువ ఆధారిత పన్ను వ్యవస్థను ఏకీకృతం చేయడంతో పాటు రాష్ట్రాలు, స్థానికంగా వేర్వేరు రూపాల్లో విధించి పన్నుల స్థానంలో జీఎస్‌టీని తెచ్చేందుకు గత రాతి రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించారు. కాగా, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి జీఎస్‌టీ అతిపెద్ద ఆర్థిక శాఖ ప్రధాన సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ మాట్లాడుతూ తమ అంచనాల ప్రకారం జీఎస్‌టీ రేటు 18 నుంచి 20 శాతంగా ఉన్నట్లయితే, ద్రవ్యోల్బణం పై ఎటువంటి సగటు ప్రభావాన్ని చూపదని అన్నారు. అయితే కొన్ని వస్తువులు ఇక్కడ,మరికొన్ని వస్తువులు అక్కడా ఉంటాయి. కొంతమేర పెరుగుతాయి. ద్రవ్యోల్బణం పై ఎటువంటి ప్రభావమైన ఉన్నట్లయితే అందరిలాగే తాను ఆశ్చర్యపోతానని ఆయన పేర్కొన్నారు. జీఎస్‌టీ రేటు ఈ రాజ్యాంగ సవరణ బిల్లులో పేర్కొనలేదని,దానిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తాయని, ఈ మేరకు కార్యచరణ రూపొందిస్తున్నట్లు వివరించారు. సరుకులు, సేవలకు మొత్తంగా 17 నుంచి 18 శాతంగా సాధారణ రేటును ప్యానెల్‌కు నేతకృత్వం వహిస్తున్న సుబ్రమణియన్ గత ఎడాది సూచించారు. అయితే తక్కువ ధర కలిగిన వస్తువుల పై 12 శాతం, విలాసవంతమైన కార్లు, విదేశీ మద్యం, పాన్ మసాలా టుబాకో వంటి సరుకుల పై 40 శాతంగా పన్ను రేటు ఉండాలని సిఫార్స్ చేశారు. ఆర్థిక శాఖ కార్యదర్శి లావాస్ మాట్లాడుతూ పన్ను పరిధిలోకి మరిన్ని లావాదేవిలను తెచ్చేందుకు,సమర్థవంతమైన, ఆశావాహక వృద్ధిని జీఎస్‌టీ తీసుకువస్తుందని వివరించారు. మధ్యంతరంగా ఎనిమిది శాతానికి పైగా స్థూల జాతీయో ఆదాయం (జీడీపీ) ను తీసుకు వెళ్లేందుకు భారత ఆర్థిక వ్యవస్థల్లో జీఎస్‌టీ శక్తి వంతమైన సాధనంగా నిలవనున్నదని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి శక్తికాంత్ దాస్ ట్వీట్‌లో పేర్కొన్నారు.



# మాటమర్చాకండి

## – ఉప ముఖ్యమంత్రిని నిలదీసిన టీడీపీ కార్యకర్తలు

**రాజధాని ప్రతినిధి– అమరావతి :** 'భూముల కోసం రాత్రి పగలనకుండా మా ఇంటి వద్దకొచ్చి రకరకాల తీసుకున్నారు. ఆ తరువాత ఇచ్చిన హామీలను మరచారు. మా గురించి పట్టించుకునే వారు కరువయ్యారు. ఇప్పుడే మేమంటే మీకు లెక్కలేకుండా పోయింది' అంటూ టీడీపీ కార్యకర్తలు ఉపముఖ్యమంత్రి ముఖ్యమంత్రి నిమ్మకయల చినరాజప్ప విరుచుకుపడ్డారు. తుళ్ళూరు పార్టీ కార్యాలయంలో టీడీపీ తాడికొండ నియోజకవర్గం సమన్వయ సమావేశం జరిగింది. టీడీపీ గుంటూరు జిల్లా ఇన్‌చార్జి, ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. పార్టీ కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని చినరాజప్ప అన్నారు. ఉప ముఖ్యమంత్రి ఆ మాట అనటంతో కొందరు టీడీపీ కార్యకర్తలు లేచి చిన కష్టపడుతుంటే.. సంబంధం లేని వ్యక్తులకు కాంట్రాక్ట్ పనులు ఇచ్చి కోటీశ్వరుల్ని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కష్టపడిన కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు ఇచ్చిన రైతులను ప్లాట్లు అభివృద్ధి చేయకుండా ఎలా ఇస్తారని నిలదీశారు. పల్లెల్లో గ్రామ కంఠాల సమస్యలను పరిష్కరించకుండా ప్లాట్ల పంపిణీ చేయటానికి వీల్లేదని తేల్చిచెప్పారు. కార్యకర్తలు పలు సమస్యలపై ఉప ముఖ్యమంత్రిని నిలదీయటంతో సమావేశంలో కొంత సమయం గందరగోళం నెలకొంది. నాయకులు, కార్యకర్తల మధ్య వాగ్వివాదం నడిచింది. కార్యక్రమంలో జెడ్పీటీసీ నరేంద్ర బాబు, ఎంపీపీ పద్మలత, జెడ్పీవైస్ చైర్మన్ పాల్గొన్నారు.

# ఆటా...పాటల 'కిడోస్'



వృద్ధులకు పండ్లు పంపిణీ



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో....




నూతన సంవత్సర వేడుకలు

**గుంటూరు :** బుడిబుడి అడుగుల చిన్నారులంతా కలసి రంగులు, కూరగాయలు, పండ్లు, పండుగలు గురించి వచ్చీరాని మాటలతో చెబుతుంటే ఎంత ముద్దు ముద్దుగా ఉంటుందో కదా... బాల్యం నుంచి అన్ని విషయాలను తెలుసుకోవడం, వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కాని వారికి నేర్పించడం అంత తేలికైన పనేం కాదు... వాళ్లల్లో తెలుసుకోవాలనే జిజ్ఞాస పెంచి పండ్లను, కూరగాయలను లేదంటే రంగులను చూపించి వివరించేందుకు ఎంతో ఓపిక కావాలంటారు కిడోస్ అధినేత్రి మాధవి. అయితే ఈ తరం పిల్లలు చాలా స్పీడ్‌గా అన్నింటినీ అందిపుచ్చుకుంటున్నారంటున్నారు. అంతే కాదండోయ్...వాళ్లు మన జాతీయ, మత పండగల గురించి కూడా అనర్గళంగా మాట్లాడుతారు. అలాగే ప్రతి పండుగను కిడోస్‌లో అత్యంత వైభవంగా జరుపుతారు. జంతువులు, పక్షులు, గురించి తెలుసుకునేందుకు ఆయ పండుగల నిర్వహిస్తామన్నారు. కాస్త ఖాళీగా ఉంటే ఇల్లుపీకి పందిరి చేసే పిల్లలు ఆట పాటలతో అన్నీ నేర్చుకోవడం... మనకు వివరించడం చూస్తే ...ఎవ్వరైనా సరే ...మంత్రముగ్ధులు కావాల్సిందే....

# పుష్కరాలకు పటిష్ట బందోబస్తు

- బెజవాడ వాసుల సహకారమే ముఖ్యం
- బందోబస్తుకు సాంకేతిక సహకారం!
- నగర పోలీసు కమిషనర్ గౌతంసవాంగ్



**అమరావతి :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి కృష్ణా పుష్కరాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు విజయవాడ నగర పోలీసు కమీషనర్ గౌతంసవాంగ్ వెల్లడించారు. పుష్కరాల రద్దీని పురస్కరించుకొని నగరంలో ట్రాఫిక్ నియంత్రణ విధించామని చెప్పారు. పుష్కరాల ఏర్పాట్లపై శుక్రవారంనాడు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ నగరం పరిధిలో పుష్కరాల నిర్వహణకు పోలీసు యంత్రాంగం సన్నద్ధమైంది. ఈపుష్కరాలకు 19మంది ఐపీఎస్ అధికారులు పాల్గొంటున్నారు. 7,500 మంది పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారు. ఈనెల 8నాటికి అధికారులు, పోలీసులు విజయవాడకు వస్తారు. ఐపీఎస్ అధికారులు ఇంతకు ముందే క్షేత్రస్థాయి పరిశీలన చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోలీసింగుపై ఒక అవగాహన ఏర్పాటు చేసుకున్నారు. దానికి అనుగుణంగా బలాలు మోహరిస్తాయి. గోదావరి పుష్కరాలకు తొలిరోజు 13నుంచి 14లక్షల మంది యాత్రీకులు పుణ్యస్నానాలు ఆచరించారు. విజయవాడకు అదేస్థాయిలో రానున్నారని అంచనా. పుష్కరాల మొత్తం మీద 3నుంచి4కోట్ల మంది యాత్రీకులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. నగరం పరిధిలో 29 ఘాట్లు ఉన్నాయి. వాటిలో ఏ ప్లస్ ఘాట్లు ఏడు ఉన్నాయి. ఇక్కడ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. పున్నమి ఘాట్‌లో కొంత భాగం వీఐపీల కోసం కేటాయించారు. పుష్కరాలలో మొత్తం 1400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. నగరంలోనే దాదాపు 1300 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ, మళ్లింపు, రద్దీనియంత్రణ, ఘాట్ల వద్ద మళ్లింపు, పాత నేరస్థుల గుర్తింపు చేస్తాం. నగరంలో ఇబ్రహీంపట్నం నుంచి పీఎన్‌బీ బస్టాండు వరకు వాహనరహిత మార్గం (నొవెహికిల్ జోన్)గా ప్రకటించాం. పోలీసు, అంబులెన్సు, ఆహారపదార్థాల వాహనాలు తప్ప ఇతర వాహనాలను అనుమతించం. కొన్ని బస్సులను పీఎన్‌బీ వరకు అనుమతిస్తాం. కానీ ప్రైవేటు భారీ వాహనాలు నగరంలోకి అనుమతించం. స్వాతి జంక్షన్, కుమ్మరిపాలెం కూడా నొవెహికల్ జోన్‌పరిధిలో ఉంటుంది. అర్జున్ వీధి, బ్రాహ్మణ వీధి ప్రాంతాల్లోనూ వాహనాలు అనుమతించం. నగరశివారులలోనే భారీ వాహనాలను మళ్లిస్తున్నాం. నగరంలోకి మల్టీ యాక్సిల్ వాహనాలను అనుమతించేది లేదు. బస్సులను అక్కడే నిలుపుదల చేస్తాం. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలను జాకీర్‌హుస్సేన్ కళాశాల వద్ద, వీటీపీఎస్ కాలనీ వద్ద, మచిలీపట్నం వైపు నుంచి వచ్చే వాహనాలను సిద్దార్థ ఇంజనీరింగు కళాశాల వద్ద, ఉభయగోదావరి జిల్లాల వైపు నుంచి వచ్చే వాహనాలను వైవిరావు కళాశాల, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వద్ద నిలుపుదల చేస్తాం. దక్షిణవైపు చెన్నై నుంచి వచ్చే వాహనాలను పెదకాకాని, బైబిల్‌హౌస్ వద్ద నిలుపుదల చేస్తాం. అక్కడే పార్కింగు సౌకర్యం ఉంటుంది.

శాటిలైట్ రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు అనుసంధానం చేస్తాం. అక్కడ దిగిన యాత్రీకులు పక్కనే ఉన్న పుష్కర నగర్లలో బస చేసి ఉచిత బస్సుల్లో ఘాట్లకు చేరుకోవచ్చు. భక్తులు ఏఘాట్‌కు వెళ్లాలనేది వారి ఇష్టం. అయితే రద్దీని బట్టి యాత్రీకులను ఇతర ఘాట్లకు మళ్లిస్తాం. నగరంలో మొత్తం 1020 ప్రాంతాల్లో పార్కింగు ప్రాంతాలను గుర్తించాం. వాహనాలను అక్కడే నిలుపుదల చేయాలి.

నగరంలో ఉచిత బస్సులు తిరుగుతాయి. వాహనరహిత జోన్ తప్ప ఇతర ప్రాంతాల్లో ఆటోలకు, ఇతర వాహనాలను యధావిధిగా తిరుగుతాయి. ఒకవేళ రద్దీ తక్కువగా ఉంటే వాహనరహిత జోన్ ప్రాంతాన్ని కుదిస్తాం. భారీ వాహనాలు మాత్రం నగరంలోకి అనుమతించరు. ట్రాఫిక్ మళ్లింపుపై ఒకటి రెండు రోజుల్లో పూర్తి చిత్రం ఆవిష్కృతమవుతుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తాం. పోలీసులతోపాటు కళాశాల విద్యార్థులు సేవా కార్యకర్తలుగా వ్యవహరిస్తారు. పుష్కర్ సేవక్‌గా వీరిని వ్యవహరిస్తాం. ఇప్పటికే 7వేల మంది సేవలు అందించేందుకు ముందుకు వచ్చారు.

# ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి...

అమోఘమైన 'అతిథి' రుచులు





**రాజధాని, ప్రతినిధి - తుళ్ళూరు :** అద్భుతమైన సాంప్రదాయ రుచులతో ... నోరూరించే వంటకాలతో రాజధాని ప్రజలకు అతిథి రెస్టారెంట్ మధు రమైన అనుభూతులు అందిస్తోంది. సరికొత్త వంటకాలతో ఘుమ ఘుమలాడే సంతోషాలు, అచ్చమైన కమ్మదనంతో అలరారుతున్న అభిరుచులు, రుచికరమైన వంటకాలకు అతిథి రెస్టారెంట్ చిరునామాగా మారింది. జూలై 2 వ తేది నుండి రాజధాని ప్రాంతం మల్కాపురం-వెలగపూడి మధ్య ఆర్అండ్‌బి రహదారి ప్రక్కన ప్రారంభమైన అతిథి రెస్టారెంట్ హైదరాబాద్ బిర్యానీ, నార్త్ ఇండియా వంటకాలు, వెజ్ స్టార్టర్, సీ ఫుడ్ స్టార్టర్, నాన్-వెజ్ స్టార్టర్, వెజ్ కర్రీస్, ఎగ్,నాన్- వెజ్ స్టార్టర్, అంతేకాకుండా ఎగ్ ఫ్రైడ్ రైస్, వెజ్ ఫ్రైడ్ రైస్, చికెన్,ఘీ, జీరా, ప్లేన్, కర్డ్ రైస్‌లు దొరుకుతాయి. ఇంకా వెజ్ స్టార్టర్ (తందూరి), ఇండియన్ బ్రెడ్స్, బిర్యానీ, నాన్-వెజ్ స్టార్టర్ (తందూరి), నాన్- వెజ్ కర్రీస్, మీల్స్, బెవరీజెస్‌లు కూడా లభించును. అతిథి రెస్టారెంట్‌కు తాత్కాలిక సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికులు, కూలీలు వస్తున్నారని, వారికి అన్నీ వేళల్లో అవ సరమైన భోజనం సౌకర్యంతో పాటు, క్యాటరింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు అతిథి రెస్టారెంట్ నిర్వాహకులు జి. సందీప్ తెలిపారు.పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో నగరాల్లోని హోటళ్లను తలపించేలా అన్నీ హంగులతో అతిథి రెస్టారెంటును తీర్చిదిద్దామని ఆయన చెప్పారు.




ఫోన్ : 9247171083
8790917675

శ్రీ సాయి జ్యూయలరీ వర్క్స్

మా వద్ద వెండి, బంగారు ఆభరణములు మా సొంత పనివారిచే మీకు నచ్చిన విధంగా తయారు చేసి ఇవ్వబడును.

కాలేజి రోడ్,తుళ్ళూరు

విలేకర్లు , అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు

కావలెను

నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలోని రాయపూడి నుంచి వెలువడుతున్న 'రాజధాని వార్తలు' తొలి తెలుగు మల్టీకలర్ వారపత్రికకు విలేకర్లు, అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. వివరములకు సంప్రదించగలరు.

రాజధాని వార్తలు

E- mail : info@rajadhanivartalu.com
www.rajadhanivartalu.com
FB: facebook.com/rajadhaniv

cell
94406 62699,
96768 44442

కృష్ణా పుష్కరాలు

కృష్ణా పుష్కరాలకు విచ్చేయుచున్న అశేష జన వాహినికి సుస్వాగతం....

Chaitanya Godavari Grameena Bank

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు

(ప్రభుత్వ రంగ సంస్థ)

ప్రధానకార్యాలయము, రఘుమేన్షన్,4/1బ్రాడీపేట,గుంటూరు

డిపాజిట్లు పై ఆకర్షణీయమైన మా వడ్డీ రేట్లు

| టైమ్ | పబ్లిక్ | వయోవృద్ధులు |
|---|---|---|
| 15 రోజుల నుండి 45 రోజుల వరకు | 6.50% | 7.00% |
| 46రోజుల నుండి 90రోజుల వరకు | 6.75% | 7.25% |
| 91 రోజుల నుండి 179 రోజుల వరకు | 7.00% | 7.50% |
| 180 రోజుల నుండి 12 నెలల వరకు | 7.50% | 8.00% |
| 1 సంవత్సరము నుండి 2 సం॥లోపు | 8.25% | 8.75% |
| 2. సంవత్సరములు ఆపైన | 8.00% | 8.50% |

- నెలనెల స్థిర మొత్తాలు జమచేసుకునే రికరింగ్ డిపాజిట్, ఆర్.డి.ప్లస్ డిపాజిట్ పథకములు కలవు
- ఐ.ఎఫ్.ఎల్.ఐ వారి జీవిత మరియు ప్రమాద భీమపాలసీ కలవు.
- 18 సం॥ నుండి 40 సం॥ వయస్సు గల వారికి అటల్ పెన్షన్ మరియు భీమాఖాతాలు కలవు.
- నగదు బదిలీ, డీ.డీ. మరియు లాకర్ల సౌకర్యములు కలవు. రూపే కార్డ్ ద్వారా ఆన్‌లైన్ ఖరీదులు, బిల్లుచెల్లింపుల సౌకర్యం కలదు
- ప్రతీరోజు బంగారు నగలపై ఋణములు ఇవ్వబడును,ఇన్‌కమ్ టాక్స్ రిటన్స్ కలవారికి మార్టి గేజ్‌లోను ఇవ్వబడును.
- ఇంటి నిర్మాణమునకు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు, వ్యాపార, చిన్న సూక్ష్మ పరిశ్రమలకు, ఋణాలు మరియు విద్యార్థుల ఋణములు ఇవ్వబడును.

శాఖ మేనేజర్స్ :
(రాయపూడి) 08645-244266
(ఉండవల్లి) 08645-273477
(పెనుమాక) 08645-259170

ఫోన్ నెంబర్లు :
(తుళ్ళూరు) 08645-244969
(అనంతవరం) 08645-281101


Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.